


సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
Telangana

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | బుధవారం 17 సెప్టెంబర్ 2025

సంపుటి: 16 | సంచిక: 261
పేజీలు: 08 | వెల: రూ.2:00

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## 2లక్షల టన్నుల యూరియా ఇవ్వండి

**కేంద్రమంత్రి అనుప్రియా పటేల్‌కు తుమ్మల వినతి**

న్యూఢిల్లీ,సెప్టెంబర్16(సాక్ష్యం): ఈ ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణకు ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వాలని కేంద్రమంత్రి అనుప్రియ పటేల్‌ను

2 లో

## బయ్యారం ఉక్కుపై నిర్ణయం తీసుకోండి

**కేంద్రమంత్రులను కోరిన మంత్రి తుమ్మల**

న్యూఢిల్లీ,సెప్టెంబర్16(సాక్ష్యం): బయ్యారం ఉక్కును వినియోగించి తెలంగాణకు న్యాయం చేయాలని కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామిని మంత్రి

2 లో

## తెలంగాణ బతుకమ్మపై షార్ట్ ఫిల్మ్ పోటీలు

**పోస్టర్‌ను విడుదల చేసిన దిల్‌రాజు**

హైదరాబాద్,సెప్టెంబర్16(సాక్ష్యం): తెలంగాణలో బతుకమ్మ పండుగ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం

2 లో

## విమోచన కాదు.. విలీనమే

**సెప్టెంబర్ 17పై నారాయణ వివరణ**

హైదరాబాద్,సెప్టెంబర్16(సాక్ష్యం): సెప్టెంబరు 17 తెలంగాణ విలీన దినమేనని.. విముక్తి దినం కాదని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ స్పష్టం చేశారు. కానీ భాజపా వారు దీన్ని ముస్లింలపై సాధించిన విజయంగా చూపడానికి విముక్తి దినంగా

2 లో

### ఉత్తరాఖండ్‌లో మరోసారి

## క్లౌడ్ బరస్ట్

**మెరుపు వరదలతో ఇళ్లు, రోడ్లు ధ్వంసం**



డెహ్రాడూన్,సెప్టెంబర్16(సాక్ష్యం): ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్ సంభవించింది. డెహ్రాడూన్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. సహస్త్రధారలో వరద ధాటికి పలువురు గల్లంతయ్యారు. వరదతో పాటు వచ్చిన బురద,ఇతర శిథిలాల తాకిడికి అనేక ఇళ్లు,దుకాణాలు, హోటళ్లు దెబ్బతిన్నాయి. రహదారుల పైకి భారీగా వరద చేరడంతో వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. రిషికేశ్‌లో చంద్రభాగానది ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తోంది. నదీ ప్రవాహంలో

మిగతా 2 లో..

## అంధ విద్యార్థులకు చేయూత

హైదరాబాద్,సెప్టెంబర్16(సాక్ష్యం): అంధ విద్యార్థులకు సంగీత వాయిద్య పరికరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌లు పంపిణీ చేసారు. కరీంనగర్ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంధ విద్యార్థులకు సంగీతంలో జిల్లా యంత్రాంగం శిక్షణ అందించింది. ఈ క్రమంలో వీరంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట పాట పాడి వినిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాడిన పాటల సీడీని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, తదితరులు పాల్గొన్నారు.



### విద్యుత్ అధికారి అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

హైదరాబాద్,సెప్టెంబర్16(సాక్ష్యం): ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణల నేపథ్యంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ అంబేద్కర్ ఇల్లు,

మిగతా 2 లో..

## జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

**ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి**

**ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన**

హైదరాబాద్,సెప్టెంబర్16(సాక్ష్యం): జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో

మిగతా 2 లో..





# సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

### మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి

### సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష

### రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి

హైదరాబాద్,సెప్టెంబర్16(సాక్ష్యం): పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖతో కలిసి మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని

మిగతా 2 లో..

## నేడు ప్రజాపాలన దినోత్సవం

**పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఎగురేయనున్న సీఎం**

హైదరాబాద్,సెప్టెంబర్16(సాక్ష్యం): తెలంగాణ విమోజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 17వ తేదీ బుధవారం నాడు ప్రజా పాలన దినోత్సవం నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో

మిగతా 2 లో..

## పలువురు ఐఏఎస్‌ల బదిలీలు

### ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియామకం

హైదరాబాద్,సెప్టెంబర్16(సాక్ష్యం): తెలంగాణలో నలుగురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియమితులయ్యారు. ప్రభుత్వ పట్టణ రవాణా సలహాదారుగా ఆయన రెండేళ్ల పాటు– పదవిలో కొనసాగనున్నారు. ఎన్వీఎస్ రెడ్డిని హెచ్ఎంఆర్ఎండీ బాధ్యతల నుంచి రిలీవ్ చేసిన ప్రభుత్వం.. మెట్రో రైలు ఎండీగా



సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. మహిళా, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్‌గా శృతి ఓజా, ఎస్సీ గురుకులాల కార్యదర్శిగా కృష్ణ ఆదిత్య, హెచ్ఎండీఏ కార్యదర్శిగా కోట శ్రీవాత్సవకు అదనపు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారిగా ఎం.రాజారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా రాజేశ్వర్ నియమితులయ్యారు.

# అమ్మకమే శరణ్యమా!?

### భూముల అమ్మకం.. ఆదాయ మార్గాలపై దృష్టి

### రోజురోజుకు పెరుగుతున్న ఖర్చులతో పరేషాన్

### ఆదాయం సమకూర్చే రంగాలపై ప్రత్యేక ఫోకస్



**రాయదుర్గంలో భూమి అమ్మకానికి ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఎక్కడెక్కడ ఆస్తులు ఉన్నాయో గుర్తించి అమ్ముకోవడం పరిపాటిగా మారింది. గతంలో కెసిఆర్ ఇలాగే చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే చేస్తున్నారు. సంక్షేమం పేరిట దుబారాను ఆపితే కొంతయినా భారం తగ్గుతుంది. కానీ అలా చేయకుండా ఉన్న భూములను తెగనమ్ముతున్నారు. కంచగచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడంతో అవి ఆగిపోయాయి. లేకుంటే ఈపాటికే ఫలహారంగా మారేవి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి, అమ్మకాలపైనే దృష్టి సారించారు. ఖర్చులు విపరీతంగా పెరగడం చూస్తున్నాం. ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో కాలేజీలు మూతపడ్డాయి. ఆరోగ్యశ్రీ చెల్లింపులపైనా విమర్శలు వస్తున్నాయి. అయితే భారంగా మారిన పథకాలపై సమీక్షలు చేయడం లేదు. కేవలం ఆదాయాలను ఎలా పెంచుకోవాలన్న దానిపైపే దృష్టి సారించారు.**

హైదరాబాద్,సెప్టెంబర్16(సాక్ష్యం): కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే నిధులు అవసరం. దీంతో ఆదాయ వనరులను పెంచుకుని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా ప్రధానంగా కమర్షియ ల్ ట్యాక్స్, ఎక్సైజ్, గనులు, రిజిస్ట్రేషన్ల శాఖలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు.. ఆదాయ వనరుల సమీకరణ, లక్ష్యాలపై ఇటీవల కేబినెట్ సబ్ కమిటీ– సమావేశమైంది. లక్ష్య సాధనకు అన్ని శాఖలు పక్కా ప్రణాళికల తో ముందుకు సాగాలని సబ్ కమిటీ– అధికారులకు సూచించింది. ఔటర్ రింగురోడ్డు లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమల తరలింపునకు ప్రభుత్వం విధివిధానాలు రూపొందించే పనిలో నిమగ్నమైంది. కెసిఆర్ హయాంలో ఆజామాబాద్, నాచారం, ఉప్పల్ పారిశ్రామిక వాడలను తరలించి అక్కడ ఉన్న భూములను టెండర్ పెట్టాలని చూశారు. హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్న జిల్లాల్లో నూతనంగా పారిశ్రామికవాడల ఏర్పాటుకు సర్కారు యోచిస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లా హైదరాబాద్‌కు సమీపంలో ఉండటంతో, పలు ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పే అవకాశం ఉంది. జిల్లా పరిధిలో హైదరాబాద్– విజయవా(65), హైదరాబాద్– భూపాలపల్లి(163) జాతీయ రహదారులు ఉండటంతో పాటు– సమీపంలోనే రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కూడా అందుబాటులో ఉంది. ఈ నేపథ్యంలో రీజనల్ రింగ్‌రోడ్డు వెంట ఇండస్ట్రియల్ జోన్‌లను ఏర్పాటు చేయనున్నట్టు– ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు ఇప్పటికే జిల్లాలో భువనగిరి, చౌటు–ప్పల్, బీబీనగర్, భూదాన్‌పోచంపల్లి మండలాల్లో పలు పరిశ్రమలు ఉన్నాయి. జిల్లాలో టీఎస్ ఐ–పాస్ కింద మొత్తం 1,090 పరిశ్రమలు ఉండగా, వీటి ద్వారా 41,270 మంది ఉపాధి పొందుతున్నారు. టీ–ఐడియా, టీ–ప్రైడ్ పథకాల కింద 796యూనిట్లు– మంజూరయ్యాయి. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలో ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఎంఎ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని రాష్ట్ర ఆదాయాన్ని మెరుగు పరిచేందుకు ప్రభు త్వం సిద్ధమవుతోంది.

# సంపాదకీయం

## విమోచనంటేనే పాలకుల్లో వణుకు !

తెలంగాణ విమోచనోత్సవాల నిర్వహణలో ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఎవరికివారు ఇష్టం వచ్చినట్లుగా జరుపుకుంటున్నారు. విమోచనోత్సవంతో లబ్ది పొందాలన్న భావనలో అన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఒక్క కమ్యూనిస్టులు మాత్రమే దీనిపై బలంగా నిలబడ్డారు. అధికారికంగా విమోచనోత్సవం జరపాలని కోరుతున్నారు. అయినా అధికార పార్టీ కాంగ్రెస్ ఇందుకు సుముఖంగా లేదు. కేవలం ప్రజాపాలనతో విమోచన దినోత్సవాన్ని గట్టెక్కించాలని చూస్తోంది. కెసిఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు కేవలం సమైక్యతా దినోత్సవం పేరిట ముగించారు. ఇప్పుడు ప్రజాపాలనతో సాగిస్తున్నారు. నిజానికి కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, బిజెపిలు రకరకాలుగా దీనిని నిర్వహిస్తున్నారు. కేవలం ముస్లిం ఓటు బ్యాంక్ కోసం బిజెపి, కమ్యూనిస్టులు మినహా మిగతా పార్టీలు నానా గడ్డీ కరుస్తున్నాయనడానికి విమోచన దినోత్సవాన్ని ఉదాహరణగా తీసుకోవాలి. ఇకపోతే ఏదో రకంగా అటు కేంద్రం ఇటు రాష్ట్రం వేర్వేరుగా... వేర్వేరు పేర్లతో ఉత్సవాలను నిర్వహించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. నిజానికి ఇందులో సిగ్గు పడాల్సిన, భయపడాల్సిన పనిలేదు. నిజాం రాజరికం కనుమరుగు చేస్తూ భారత్‌లో విలీనమైన సెప్టెంబర్ 17న ఉత్సవాలు జరుపుకోవడం నేటివరకు అధికారికం గా జరగలేదు. కేవలం మహారాష్ట్ర, కర్నాటకలో మాత్రమే ఈ ఉత్సవాలు జరిపేవారు. అనూహ్యంగా కేంద్రం విమోచనోత్సవాలు జరపాలని మూడేళ్ల క్రితం నిర్ణయిం తీసుకోవడంతో నాటి తెలంగాణలోని కెసిఆర్ ప్రభుత్వం కూడా దిగిరాక తప్పలేదు. ఈ యేడు యధావిధిగానే బిజెపి తనవంతుగా కార్యక్రమం చేపట్టింది. రాజ్‌నాథ్ సింగ్ ఈయేడు అతిథిగా వస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనా దినోత్సవం పేరిట జండావందనం నిర్వహిస్తోంది. కానీ విమోచనోత్సవాలు అని నిర్వహించడం లేదు. కేంద్రం మాత్రం సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో విమోచనోత్సవాలకు శ్రీకారం చుట్టింది. దీంతో హైదరాబాద్ లో జరిగే ఉత్సవాల్లో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జెండా ఎగురేస్తారని అన్నారు. రాంజీ గోండు త్యాగానికి ప్రతిఫలం, తెలంగాణ విమోచన దినోత్సవంగా బిజెపి గుర్తు చేస్తోంది. ఒకే చెట్టుకు అత్యంత కిరాతకంగా వెయ్యి మంది తెలంగాణ ప్రజలను ఒకేసారి ఉరితీసిన నిర్మల్ వెయ్యి ఉరుల మర్రి ఘాతుకంలో అమరవీరులైన మన పూర్వీకులకు నివాళులు అర్పించనుంది. ఆదివాసుల ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్న నిజాం – రజాకార్లపై, బ్రిటిష్ సైన్యం పై గెరిల్లా యుద్ధం చేసిన మన రాంజీగోండు పోరాట స్ఫూర్తిని స్మరించుకుందాం అంటూ పిలుపునిస్తోంది. తెలంగాణ విమోచన దినోత్సవ ఉత్సవాల్లో పాల్గొందాం, తెలంగాణ చరిత్రను తరువాతి తరానికి అందిద్దాం. అన్న నినాదంతో బిజెపి ఏటా ఉత్సవాలను నిర్వహిస్తోంది. ఈయేడు కూడా పరేడ్ గ్రౌండ్‌లో విమోచనో త్సవాలను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభిస్తారు. నిజానికి తెలంగాణ విముక్తి కోసం ఎందరో పోరాడారు. ఎందరో మహిళలు తమ మాన,ప్రాణాలను పోగట్టుకున్నారు. రజాకార్ల దాష్టీకానికి ఎందరో బలయ్యారు. సర్వస్వాన్ని త్యాగం చేసిన కొమురం భీం, రాంజీ గోండు, తుర్రేబాజ్ ఖాన్, షోయబుల్లాఖాన్, వందేమాతరం రామచంద్రరావు, నారాయ ణరావ్ పవార్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, దాశరథి సోదరులు, కాళోజీ నారాయణరావు, పీవీ నరసింహారావు వంటి ఎందరో మహానుభావులను స్మరించుకునేందుకు ఇదొక సరైన సమయం. అలాగే ఎందరో పోరాట యోధులను గురించి గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. త్యాగాలను తర్వాతి తరాలకు అందజేసేలా చరిత్రను అందుబాటులోకి తీసుకుని రావాలి. పాఠ్యాంశాలుగా ముద్రించాలి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని జరుపుకోలేక పోవడానికి పూర్తిగా రాజకీయ దివాళాకోరుతనం తప్ప మరోటి కాదు. ఘనమైన తెలంగాణ చరిత్రను మరుగున పడేసే ప్రయత్నాలు సరికాదు. ఏటా విమోచనోత్సవంపై జోరుగా వాదప్రతివాదనలు, విమర్శలు సాగుతుండేవి. అయినా తెలంగాణలో కూడా విమోచనో త్సవాలకు మోక్షం దక్కలేదు. ఈ ఉత్సవాలు జరపాలంటేనే ఎందుకనో తెలంగాణ పాలకులు విముఖత చూపుతూ వచ్చారు. తెలంగాణకు ముందు విమోచనోత్సవాలకు కూడా అవకాశం లేకుండా పోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రదేశ్ అవతరణ తప్పమరోటి జరిగేది కాదు. భారతదేశం ఆంగ్లేయుల పాలన నుంచి ఆగస్టు 15, 1947న స్వతంత్రమైనప్పటికీ నాటి హైదరాబాద్ సంస్థానం మాత్రం ఇంకా విముక్తి పొందలేదు. స్వేచ్ఛావాయువులు పీల్చేందుకు దాదాపు 13 నెలలు పట్టింది. ఉక్కు మనిషి, నాటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రత్యేకమైన చొరవతీసుకుని హైదరాబాద్‌పై పోలీసు చర్యకు ఉపక్రమించడం ద్వారా హైదరాబాద్ సంస్థా నాన్ని భారత్‌లో విలీనం చేశారు. ఈ కారణంగా నిజాం అరాచక పాలననుంచి ప్రజలకు విమోచన లభించిం ది. నిజానికి రాజకార్ల దాష్టీకం అంతాఇంతా కాదు. దీనిని చరిత్రగతం చేయాల్సి ఉంది. దీనిని మరుగున పడేలా చేశారే తప్ప చరిత్రగా లిఖించలేదు. హైదరాబాద్ సంస్థానంలో అరాచకాన్ని సృష్టించిన ఖాసీం రజ్వీ, లక్షా 50వేల మంది రజాకార్ సైన్యాన్ని ఏర్పాటుచేసి గ్రామాల్లో విధ్వంసం, అరాచకం, దోపిడీ, హత్యాకాండ చేయడం, మహిళలపై అత్యాచారాలు, పురుషులను చంపడం వంటివన్నీ జరిగాయి. దీనిని తెలియచేయడం ఏదో మతానికి వ్యతిరేకం ఎలా అవుతుందో పాలకులు చెప్పాలి. బ్రిటిషర్లు, అంతుకు ముందున్న పాలకులు, దేశ విభజన సమయంలోనూ జరిగాయి. ఇవన్నీ తెలుసుకుంటేనే మన చరిత్ర సంపూర్ణం కాగలదు. చరిత్రను విస్మరించిన జాతి లేదా దేశం ముందడుగేయడం కష్టం. బైరాన్‌పల్లి, పరకాల ఘటనలను ఎలా మరచి పోగలం. బైరాన్‌పల్లి ఘటనకు ఇప్పటికీ అక్కడి బురుజులు సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి. వందల మందిని నిలబెట్టి రజాకార్లు పిట్టలను కాల్చినట్లు కాల్చారు. ఆ గ్రామాన్ని లూటీ చేసి తమ వికృతరూపాన్ని ప్రదర్శించారు. వరంగల్ జిల్లాలోని పరకాల ప్రజలు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని త్రివర్ణ పతాకాన్ని ఎగరేస్తే నిజాం, రజాకార్లు జీర్ణించుకోలేక హత్యాకాండకు పాల్పడిన చరిత్ర నేటి యువతకు తెలవాల్సిన అవసరం ఉంది. ప్రతి ఒక్కరికీ నిజాం పాలనలోని వాస్తవాలను తెలియజేస్తూ, వారి అరాచక పాలన నుంచి విమోచనం కోసం మన పెద్దలు చేసిన పోరాటాన్ని వివరించాలి. ఆనాటి పోరాటాలను స్మరిస్తూ ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపాల్సి ఉంది. తెలంగాణ విమోచన దినోత్సవం జరపాల్సిన అవసరం గురించి ప్రజలకు తెలియపరచాలి. తెలంగాణచరిత్ర దేశానికి మొత్తంగా తెలియాలి. ఇక్కడ జరిగిన పోరాటల గురించి తెలియాలి. ఏటా ఉత్సవాలు నిర్వహిస్తూ ఈ పోరాటలను ప్రజల్లోకి తీసుకుని పోవాలి. అప్పుడే పోరాటవీరుల త్యాగాలకు గుర్తింపు దక్కుతుంది.

## 2లక్షల టన్నుల యూరియా ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

కోరామని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేంద్రమంత్రులతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎరువుల విషయంలో రైతులకు వచ్చిన ఇబ్బందులను కూడా ప్రస్తావించాం. అధికంగా దిగుమతులపై ఆధారపడినందున ఇబ్బందులు వస్తున్నాయి. రైతులను కాపాడే విషయంలో కొన్ని చర్చలు జరిగాయి.

1968లో చేసిన విత్తన చట్టానికి మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో నూతన చట్టాన్ని ఆమోదించాలని కోరాం. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని రైతు సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయి. దేశంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు దిగుమతి సుంకాలు పెంచాలని కోరాం.కొత్తగూడెం విమానాశ్రయం గురించి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో చర్చించాం. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి సంబంధంచి భూ సేకరణ పూర్తయిందని తెలిపాం. కేంద్ర ఉక్కుశాఖమంత్రి కుమారస్వామిని కలిసి బయ్యారం స్టీల్ విషయంలో రాష్ట్రానికి న్యాయం చేయాలని కోరామని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

మొదటిపేజీ తరువాయి..

అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు- గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్

మొదటిపేజీ తరువాయి..

చిక్కుకున్న ముగ్గురిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించారు. తమ్సా, టన్స్, సాంగ్ నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. డెహ్రాడూన్‌లో సహస్త్రధార ప్రాంతంలో వరదలు సంభవించి రోడ్లు కొట్టుకుపోయాయని రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం మంగళవారం వెల్లడించింది. ఈ వరదల్లో చిక్కుకుపోయిన వారికి ఎస్‌డిఆర్ఎఫ్ బృందం సహాయక చర్యలు చేపట్టింది. ఇక ఉత్తరాఖండ్ జిల్లాలో వరదలు రావడంతో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారని సమాచారం. దేవభూమి ఇనిస్టిట్యూట్ విద్యార్థులతో సహా వంద మందికిపైగా ప్రజలను రెస్క్యూ దళం కాపాడింది. వర్షాల వల్ల సహస్త్రధార, మాల్ దేవతా, ముస్సోరీ ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లినట్లు- విపత్తు నిర్వహణ కార్యదర్శి వినోద్ కుమార్ సుమన్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ సిబ్బంది బృందాలుగా ఏర్పడి 300 – 400 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.కాగా, ఈ వరదల వల్ల సహస్త్రధార, డెహ్రాడూన్‌లో కొత్త దకాణలు దెబ్బతిన్నాయి. ఈ వార్తవిని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి విచారం వ్యక్తం చేశారు. మంగళవారం డెహ్రాడూన్‌లో, సహస్త్రధార ప్రాంతాల్లో పర్యటించారు.

## జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

మొదటిపేజీ తరువాయి..

జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విధానపరమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా.. వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందాలని ఆయన అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రజలకు



ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకున్నామని తెలిపారు. మధ్యతరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. షోరూమ్‌ల ముందు కచ్చితంగా రేట్ల ధర పట్టికలు పెట్టాలని.. అప్పుడే, ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై అవగాహన వస్తుందని ఆయన కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి జీఎస్టీ సవరణ ప్రయోజనాలను ప్రజలకు చేర్చాలని ఆయన కోరారు.

## నేడు ప్రజాపాలన దినోత్సవం

మొదటిపేజీ తరువాయి..

ఆయా జిల్లా ఇంచార్జ్ మంత్రి జాతీయ జెండా ఎగురవేయాలని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. సిఎం రేవంత్ రెడ్డి సైతం 17వ తేదీన రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జాతీయ జెండా ఎగురవేయనున్నారు. పబ్లిక్ గార్డెన్ జరిగే కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి సందేశం ఇస్తారు. డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క ఆయన సొంత జిల్లా ఖమ్మంలో జెండా ఆవిష్కరించనుండగా మంత్రులు వివేక్ మెదక్ జిల్లాలో, కొండా సురేఖ, వరంగల్‌లో, అడ్లూరి లక్ష్మణ్, కరీంనగర్‌లో, భద్రాద్రి కొత్తగూడెం తుమ్మల నాగేశ్వరరావు, మహబూబ్‌నగర్ జూపల్లి కృష్ణారావు, ములుగు సీతక్క, రంగారెడ్డిలో శ్రీధర్‌బాబు, సంగారెడ్డిలో దామోదర రాజనర్సింహ తదితరులు జెండా ఎగురేయనున్నారు. సెప్టెంబర్ 17వ తేదీని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తుండగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తోంది.

## విద్యుత్ అధికారి అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

మొదటిపేజీ తరువాయి..

ఆయన బంధువులు, బినామీల ఇళ్లపై అవినీతి నిరోధక శాఖ (ఆఈఇ) అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ ఆస్తులు భారీగా బయటపడ్డాయి. ఏసీబీ బృందాలు ఒకేసారి 18 చోట్ల సోదాలు నిర్వహించాయి. ఇందుకు సంబంధించి ఇంకా అంబేద్కర్, ఆయన బినామీలు, బంధువులకు సంబంధించిన ఇళ్లలో సోదాలు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు దాదాపు రూ. 200 కోట్లకు పైగా విలువైన ఆస్తులు ఉన్నట్లు- ఏసీబీ గుర్తించింది. ప్రతి పనికి లంచం తీసుకునే అలవాటు అంబేద్కర్‌కు ఉన్నట్లు- ఆరోపణలున్నాయి. గచ్చిబౌలిలో ఉన్న అంబేద్కర్ బినామీ సతీష్ ఇంట్లో ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో రూ. 2 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, గచ్చిబౌలిలో ఒక ఖరీదైన భవనాన్ని కూడా గుర్తించారు. అంతేకాకుండా, సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో అంబేద్కర్‌కు 10 ఎకరాల వ్యవసాయ భూమి, వెయ్యి గజాల్లో ఫామ్‌హౌస్ ఉన్నట్లు-గా అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు 15 బృందాలుగా విడిపోయి సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ దాడుల్లో లభించిన వ్యవసాయ భూముల పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోదాలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరు భాగం పంచుకున్నారనే దానిపై విచారణ కొనసాగుతోంది.

## తెలంగాణ బతుకమ్మపై షార్ట్ ఫిల్మ్ పోటీలు

మొదటిపేజీ తరువాయి..

మరో కీలక నిర్ణయం తీసుకుంది.తెలంగాణలోని యువ సృజనశీలురకు పట్టం కట్టేందుకు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ పేరిట షార్ట్ ఫిలిమ్స్ పోటీలు నిర్వహిస్తోంది. మూడు నిమిషాలు, ఐదు నిమిషాల్లోపు నిడివి కలిగిన రెండు కేటగిరీల్లో షార్ట్ ఫిలిమ్స్‌కు పంపించాలని ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుసూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమం మహిళలకు ఉచిత బస్సు, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ తదితరాలు తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిలిమ్స్, పాటల పోటీలను పంపించాలని దిల్ రాజు సూచించారు. సెప్టెంబరు 30వ తేదీలోపు ఎంట్రీలను పంపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నిర్దేశిత గడువులోగా అందిన ఎంట్రీలను నిపుణులతో కూడిన జ్యూరీ సభ్యులు వీక్షించి ఎంపిక చేస్తారని దిల్ రాజు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారికి భవిష్యత్తులోనూ అనేక రకాలుగా ప్రోత్సహం ఇస్తామని చెప్పుకొచ్చారు. ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను దిల్‌రాజు మంగళవారం విడుదల చేశారు. పోటీ-లో ఎంపికై-న షార్ట్ ఫిలిమ్స్‌కు ప్రథమ బహుమతి రూ. 3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ. 2 లక్షలు, తృతీయ బహుమతి రూ. 1 లక్ష చొప్పున అందిస్తారని వివరించారు. మరో ఐదుగురికి రూ. 20 వేల చొప్పున కన్సోలేషన్ బహుమతులు అందజేస్తారని ప్రకటించారు. వీటితో పాటు- బహుమతి గ్రహీతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను ప్రదానం చేస్తారని ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు పేర్కొన్నారు.

## విమోచన కాదు.. విలీనమే

మొదటిపేజీ తరువాయి..

ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నారాయణ విలేకర్లతో మాట్లాడారు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించిన తెలంగాణ సాయుధపోరాటంలో నాలుగున్నర వేల మంది చనిపోయారని చెప్పారు. కమ్యూనిస్టుల త్యాగాలను తక్కువచేసి చూపే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పటేల్‌ను ఉపయోగించుకొని కమ్యూనిస్టుల ఉద్యమాన్ని తక్కువగా చూపించే కుట్రను అమలుచేస్తున్నారని ధ్వజమెత్తారు. మగ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో సెప్టెంబరు 11న తెలంగాణ సాయుధపోరాటం ప్రారంభమైన తరుణంలో నిజాం నవాబు సెప్టెంబరు 17న విధిలేక కేంద్రానికి లొంగిపోయారని పేర్కొన్నారు. రాజీమార్గం ద్వారా ఆనాడు విలీనం జరిగిందన్నారు. అందుకే దాన్ని తాము విలీనదినంగానే ప్రకటిస్తున్నామని నారాయణ చెప్పారు. దీనిని చిలువలు పలువలుగా చేసి బిజెపి రాజకీయ లబ్ధి కోసం పాకులాడుతోందన్నారు. కమ్యూనిస్టులు ఆనాడు చూపిన తెగువ మరువలేనిదన్నారు. భారత్‌లో నిజాం యూనియన్ విలీనం అయ్యిందన్నది వాస్తవమని నారాయణ అన్నారు.

## బయ్యారం ఉక్కుపై నిర్ణయం తీసుకోండి

మొదటిపేజీ తరువాయి..

తుమ్మల నాగేశ్వర రావు కోరారు. ఢిల్లీలో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామితో తుమ్మల మంగళవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా బయ్యారం స్టీల్ ప్లాంట్ గురించి ఈ సమావేశంలో మాట్లాడారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్య అని పేర్కొన్నారు. అక్కడ ఉన్న మినరల్‌ను ఏ విధంగా ఉపయోగించుకుంటారో కేందప్రభుత్వం పరిశీలించి తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అలాగే, కేంద్రపౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును కూడా మంత్రి తుమ్మల కలిశారు . కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు- చేయాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటు- చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారని అన్నారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలకు భూ సేకరణ పూర్తయిందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ. **పోతన బోయిన నాగరాజు** క్రింద పేర్కొన్న ఆస్తి షెడ్యూల్‌కు సంబంధించి శ్రీ. పెరబోయిన వీరస్వామి తండ్రి నర్సయ్య మరియు ఇతరుల ద్వారా **శ్రీ. బుగ్గారపు పాపారావు, తండ్రి. దశరథ రామయ్య & శ్రీ. పిట్టల ముత్తయ్య, తండ్రి. గోపయ్యకు** అనుకూలంగా అమలు చేసిన ఒరిజినల్ రిజిస్టర్డ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (లింక్ డాక్యుమెంట్) నం.**160/BkIV/2005**, తేదీ:**18-11-2005** ను పోగొట్టుకోవడం జరిగింది. ఎవరైనా పైన పేర్కొన్న ఆస్తి షెడ్యూల్‌ను కనుగొంటే, దానిని క్రింద పేర్కొన్న కార్యాలయానికి తెలియజేయవచ్చు / అప్పగించవచ్చు. ఇంకా నా క్లయింట్ షెడ్యూల్ పేర్కొన్న ఆస్తిని తనఖా పెట్టడం ద్వారా రుణం పొందాలనుకుంటున్నారు. ఈ లావాదేవీపై ఎవరికైనా ఏదైనా క్లెయిమ్ / ఆసక్తి / వివాదం ఉంటే, ఈ ప్రచురణ తేదీ నుండి **7 (ఏడు) రోజులలోపు** కింద సంతకం చేసిన వ్యక్తికి తెలియజేయవచ్చు, అలా చేయకపోతే, తదుపరి క్లెయిమ్‌లు / అభ్యంతరాలు స్వీకరించబడవు మరియు మరియు నా క్లయింట్ ముందుకు సాగుతారు.

**ఆస్తి షెడ్యూల్**

ఖమ్మం జిల్లా ఖమ్మం గ్రామీణ మండలం, ఇవన్నీ ఖానాపురం హవేలి గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం.337లోని ఓపెన్ ప్లేస్, **393.66 చదరపు గజాలు** లేదా 329.13 చదరపు మీటర్లు, మరియు సరిహద్దులు: **తూర్పు**: ఇతరుల ఓపెన్ ప్లాట్, **పశ్చిమం**: ఇతరులు ఓపెన్ ప్లాట్, **ఉత్తరం**: 60'-0'' వైడ్ రోడ్, **దక్షిణం**: ఇతరులు ఓపెన్ ప్లాట్.

**సం/- పి. సంతోష్ కుమార్, అడ్వకేట్**
**#1-8-506/2/A/1, అద్నాన్ చాంబర్స్,**
**ప్రకాష్‌నగర్, బేగంపేట్,**
**సికింద్రాబాద్-500016.**
**ఫోన్: 09440067560**

## బెట్టింగ్ యాప్స్ కేసు విచారణ.. సోనూసూద్ సహా ఇద్దరు క్రికెటర్లకు ఈడీ సమన్లు

న్యూఢిల్లీ, సెప్టెంబర్16(సాక్ష్యం): మనీలాండరింగ్ కేసులో నటుడు సోనూసూద్ సహా ఇద్దరు మాజీ క్రికెటర్లకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనెల 22న మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప, 23న యువరాజ్ సింగ్, 24న సోనూసూద్ విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో సూచించింది. నిషేధిత ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ లావాదేవీల్లో మనీలాండరింగ్‌కు సంబంధించి ఈడీ ఉతప్పను ప్రశ్నించనుంది. ఈ కేసులో ఇప్పటివరకు ముగ్గురు మాజీ క్రికెటర్లకు సమన్లు అందాయి. మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌లను ఇటీవలే ఈడీ ప్రశ్నించింది. ఇదే కేసులో టీఎంసీ మాజీ ఎంపీ, నటి మిమి చక్రవర్తిని ఈడీ సోమవారం



విచారించి ఆమె వాగ్మూలం నమోదు చేసింది. బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా మంగళవారం ఈడీ ఎదుట హాజరయ్యారు. నటి ఊర్వశీ రౌతేలా కూడా బెట్టింగ్ యాప్‌నకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆమెకు కూడా నోటీసులు వెళ్లాయి. అక్రమ బెట్టింగ్ యాప్‌లు అనేకమందిని లూటీ- చేసినట్లు- దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. పెట్టుబడిదారులు రూ.కోట్లు- దండుకొని పన్నులు ఎగవేసినట్లు- వెల్లడైంది. వెబ్‌సైట్ ప్రకారం గత 18 ఏళ్లుగా ఈ కంపెనీ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. స్పోర్ట్స్ ఈవెంట్లపై పందెం కాస్తే ఎక్కువ మొత్తం గెలుచుకోవచ్చని ఆశ చూపిస్తోంది. 70 భాషల్లో ఈ యాప్ ఉండటం గమనార్హం.

# తేమతో కూడిన గాలులతో క్లౌడ్ బరస్ట్

న్యూఢిల్లీ,సెప్టెంబర్16(సాక్షం): హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో తాజాగా కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. అయితే, ఈ అనూహ్య వర్షాలకు గాలుల విధ్వంసమే కారణమని వాతావరణశాఖ అధికారులు అంచనా వేశారు. పొడి పశ్చిమ గాలులు, తేమతో కూడిన తూర్పు గాలుల పరస్పర చర్య వల్లే భారీ వర్షాలు కురిశాయన్నారు. వీటి ప్రభావం మరో 24గంటలు ఉండవచ్చని అంచనా వేశారు.డెహ్రాడూన్‌లో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు పలువురు గల్లంతు కావడంతోపాటు- దాదాపు 500 మంది చిక్కుకుపోయారు. హిమాచల్‌లోని మండీలో కొండచరియలు విరిగిపడి, వరదల్లో ఓ బస్సు కూడా కొట్టుకుపోయింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. అనేకమంది గల్లంతయ్యారు. పశ్చిమ తేమ గాలులు, తూర్పు తడి గాలుల పరస్పర చర్య వల్లే భారీ వర్షాలు కురిశాయని డెహ్రాడూన్‌లోని ప్రాంతీయ వాతావరణశాఖ అధిపతి సీఎస్ తోమర్ వెల్లడించారు. ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఎటు-వంటి వాతావరణ వ్యవస్థ లేదని ప్రైవేటు- వాతావరణ సంస్థ స్కైమెట్ వైస్ ప్రెసిడెంట్ మహేశ్ పలావత్ పేర్కొన్నారు. వెచ్చని-పొడి గాలుల భీకర చర్య వల్లే ఈ వర్షాలు పడ్డాయన్నారు. రాజస్థాన్ సమీపంలో తుపాను వ్యతిరేక, తేమతో కూడిన తూర్పు గాలుల కారణంగా ఇది సంభవించిందని చెప్పారు. ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షపాతం నమోదైంది. ఉత్తరాఖండ్‌లో 1343 మి.మీ (సాధారణం కంటే 22శాతం ఎక్కు), హిమాచల్‌లో 1010 మి.మీ (46శాతం ఎక్కు) వర్షపాతం రికార్డు అయినట్లు- అధికారులు వెల్లడించారు. హిమాచల్‌లో ఈ సీజన్‌లో 46 క్లౌడ్ బరస్ట్‌లు, 97 ఆకస్మిక వరదలు, 140 కొండచరియలు విరిగిపడిన ఘటనలు సంభవించాయని తెలిపారు.

## మలూరు ఎమ్మెల్యే నంజెగౌడకు చుక్కెదురు

బెంగళూరు,సెప్టెంబర్16(సాక్షం): కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే కేవై నంజెగౌడకు హైకోర్టులో చుక్కెదురైంది. మలూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నిక చెల్లదని కర్ణాటక హైకోర్టు మంగళవారంనాడు సంచలన తీర్పునిచ్చింది. తిరిగి ఓట్లు లెక్కించి నాలుగు వారాల్లోగా ఫలితం ప్రకటించాలని భారత ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నంజెగౌడ గెలుపును బీజేపీ అభ్యర్థి కేఎస్ మంజునాథ్ గౌడ హైకోర్టులో సవాలు చేశారు. కౌంటింగ్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, ఫలితాన్ని రద్దు చేయాలని ఆయన కోర్టును కోరారు.

## రాజ్యాంగంపై బిజెపికి గౌరవం లేదు

హైదరాబాద్, సెప్టెంబర్16(సాక్షం): భారత రాజ్యాంగంపైన, సుప్రీంకోర్టుపైన బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పహల్గాం మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం బీజేపీ కపట దేశభక్తికి నిదర్శనమని మంగళవారం ఉదయం కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు. వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను బీఆర్ఎస్ స్వాగతించిందన్న బీజేపీ విమర్శిస్తోంది. బీజేపీది నకిలీ జాతీయవాదమని, తమది ఆచరణలో, ఆత్మలో నిజమైన జాతీయ వాదమని స్పష్టంచేశారు. కులం, మతం, వర్గం చూడకుండా ప్రతి భారతీయుడిని సమానంగా ఆదరించడమే తమ దృష్టిలో నిజమైన జాతీయవాదం అన్నారు.


## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజినల్ ఆఫీస్, వరంగల్ ఇం.నం. 6-1045/1/బి - హన్మకొండ, కెఎల్ఎన్ రెడ్డి కాలనీ 5060001
జిల్లా: హన్మకొండ, తెలంగాణ రాష్ట్రం పిన్: 506001

RO/WARARO/RECV/2025-26/ Date: 15.09.2025

### [రూల్ 8 (1)] సర్ఫేసి రూల్ కింద స్వాధీన నోటీసు

అయితే, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద, మరియు సెక్షన్ 13 (2) మరియు 13 (12) రూల్ 13(12)తో చదువబడు అధికారాలను వినియోగించుకుంటూ, 19.06.2025 , 1. శ్రీమతి అనురాధ సింగరి భర్త సింగరి చందర్ (మరణించిన శ్రీ సింగరి చందర్ యొక్క చట్టపరమైన వారసుడు చిరునామా: 12-235/1 సరస్వతి నగర్ మావల ఆదిలాబాద్ -504001 తెలంగాణ. 2. శ్రీమతి సింగరి రోహిణి తండ్రి సింగరి చందర్ (మరణించిన శ్రీ సింగరి చందర్ యొక్క చట్టపరమైన వారసుడు చిరునామా: 12-235/1 సరస్వతి నగర్ మావల ఆదిలాబాద్ -504001, తెలంగాణ. 3. శ్రీ సింగరి రాహుల్ తండ్రి సింగరి చందర్ (మరణించిన శ్రీ సింగరి చందర్ యొక్క చట్టపరమైన వారసుడు చిరునామా: 12-235/1 సరస్వతి నగర్ మావల ఆదిలాబాద్ -504001 తెలంగాణ వారిని 19.06.2025 నాటికి అసలు మరియు వడ్డీతో పాటు, 19.06.2025 నుండి నేటి వరకు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించాలని కోరడం జరిగింది.

రుణగ్రహీత 15.09.2025 నాటికి బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం రూ. 1675689.45 (రూపాయలు పదహారు లక్షల డెబ్బై ఐదు వేల ఆరు వందల ఎనభై తొమ్మిది మరియు నలభై ఐదు పైసలు) చెల్లించడంలో విఫలమైనందున, క్రింద సంతకందారు ఈ చట్టంలోని సెక్షన్ 13 (4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, ఈ చట్టంలోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002లోని రూల్ 8తో చదవబడినప్పుడు క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది.

రుణగ్రహీత మరియు హామీదారుడు, ముఖ్యంగా ప్రజలు ఈ ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఈ ఆస్తితో జరిగే ఏదైనా లావాదేవీకి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 1675689.45 (రూపాయలు పదహారు లక్షల డెబ్బై ఐదు వేల ఆరు వందల ఎనభై తొమ్మిది మరియు నలభై ఐదు పైసలు) (ఇది 19.06.2025 నాటికి చెల్లించాల్సిన అసలు మరియు వడ్డీని సూచిస్తుంది), 19.06.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలలోబడి ఉంటాయి.

సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీతల దృష్టిని దృష్టి సారించాల్సిందిగా కోరుతున్నాము.

స్థిరాస్తి వివరణ: స్థిరాస్తి

**సేల్ డీడ్ ప్రకారం:** దస్నాపూర్ గ్రామం కోడ్ నెం (106), G.P. మావల మండలం మావల జిల్లా ఆది. జిల్లా, ఉప జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్ అధికార పరిధిలో ప్లాట్ నంబర్ 14 సైజులో 30'*40'= 1200 చదరపు అడుగులు=133.33 చదరపు గజాలు=111.47 చదరపు మీటర్లు సర్వే నంబర్లు 32/B & C ఈ క్రింది విధంగా సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం 14 లో మిగిలిన భాగం, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం 14 లో మిగిలిన భాగం దక్షిణం: ప్లాట్ నెం 16.

| క్ర.సం. | సర్వే నం/ ఖాతా నం/ ఇంటి నం | విస్తీర్ణం/ల్యాండ్ ఏరియా/ బిల్డింగ్ | లొకేషన్ ఉప జిల్లా/ సరిహద్దులు/జిల్లా/ గ్రామం/మున్సిపాలిటీ, | సరిహద్దు |
|---|---|---|---|---|
| 1 | ప్లాట్ నం. 14 | మొత్తం ఏరియా 111.47 చ.గజాలు | దస్నాపూర్ గ్రామ కోడ్ నెం (106), G.P. మావల మండలం మావల జిల్లా ఆది. జిల్లా, ఉప జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్ | ఉత్తరం: ప్లాట్ నెం 14 లో మిగిలిన భాగం దక్షిణం: ప్లాట్ నెం 16. తూర్పు: ప్లాట్ నెం 14 లో మిగిలిన భాగం, పశ్చిమం: రోడ్డు, |

డాక్యుమెంట్స్ వివరాలు

| క్ర.సం. | తేదీ | వివరాలు |
|---|---|---|
| 1 | 02.01.2018 | ఒరిజినల్ సేల్ డీడ్ నం. 43/2018 |
| 2 | 12.01.2018 | MODT Doc No 319/2018 |

అధీకృత అధికారి

## మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD. CIN : U65923KL2010PLC039179

రిజిస్టర్డ్ కార్యాలయం: IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567 కార్పొరేట్ కార్యాలయం: ఫోన్ నం: 022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

### డిమాండ్ నోటీసు

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, IV/470A (పాతది) W/638A (కొత్తది), వలపాడ్, త్రిస్సూర్, కేరళ-680567లో మా రిజిస్టర్డ్ కార్యాలయం మరియు భారతదేశంలోని వివిధ ప్రదేశాల ("MAHOFIN" సూచించబడతాయి) కంపెనీల చట్టం, 1956 క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు ... రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ... సూచిస్తారు) సెక్షన్ 2లోని సబ్-సెక్షన్ (1) యొక్క క్లాజ్ (m) యొక్క సబ్-క్లాజ్ (iv) ప్రకారం ఫైనాన్షియల్ ... నోటిఫికేషన్ నంబర్ S.O 3466 (E) తేదీ 18 డిసెంబర్, 2015 భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల విభాగం, ... న్యూఢిల్లీ జారీ చేసిన ప్రకారం నిర్మాణం కోసం రుణాలను అడ్వాన్సింగ్ చేసే వ్యాపారాన్ని మరియు / లేదా ... కొనుగోలు నిర్వహిస్తోంది మరియు దిగువ పేర్కొన్న చార్ట్‌లోని కాలమ్ నం. 2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణం పొందారు మరియు MAHOFN సెక్యూర్డ్ క్రెడిటార్ అయినందున ... ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 2తో చదవబడిన ఈ చట్టంలోని ... అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా ఈ క్రింద పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ... పిలుస్తూ, నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తదుపరి వడ్డీతో నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించాలని నోటీసు జారీ చేయడం జరిగింది. కాని వివిధ కారణాల వల్ల వారిలో కొందరికి నోటీసులు అందజేయబడలేదు ... క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కోసం, ఈ పబ్లిక్ నోటీసు ... రుణగ్రహీతలకు తెలియజేయబడుతోంది.

| క్ర.సం | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | NPA తేదీ | డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1. | రామ్ సుమత, రామ్ కిషన్, /MHL01090035683/ కరీంనగర్ | పోతర్లపల్లి గ్రామం, ఇల్లందకుంట మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ-505122 వద్ద డోర్ నెం: 2-65 యొక్క 298.66 చదరపు గజాల విస్తీర్ణం. తూర్పు-రామ్ మల్లయ్య ఇల్లు, పశ్చిమం-12 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం-18 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఉత్తరం-డోనర్ ల్యాండ్ | 14-08-2025 | 16-08-2025 & రూ. 532044/- |
| 2 | షేక్ ఫారూఖ్, షేక్ రఫీఖ్, షేక్ దావూద్, షేక్ నదీం అహ్మద్ /NLAP0111000359/ తిరుమల టాలీస్ ఎక్స్ రోడ్ | చంద్రశేఖర్ కాలనీ, కంఠేశ్వర్, నిజామాబాద్, తెలంగాణ, పిన్ కోడ్: 503001 వద్ద సర్వే నం. 31, వార్డ్ నెం. 11, బ్లాక్ నెం. 1లో ప్లాట్ నెం: 2810లో 100 చదరపు గజాలు లేదా 900 చదరపు అడుగులు మరియు ఆర్.సి.సి. పైకప్పుతో కూడిన నిర్మాణ ప్రాంతం 318.5 చదరపు అడుగుల నిర్మాణాలతో ఉన్న హౌజ్ నెం. 11-1-8/38 తూర్పు-20'-0" వైడ్ రోడ్, పశ్చిమం-ముంతాజ్ గుడిసె, దక్షిణం-నజ్మా బేగం ఇల్లు, ఉత్తరం-30'-0- వైడ్ రోడ్ | 14-08-2025 | 16-08-2025 & రూ. 1195937/- |
| 3 | గోత్రాల రమేష్, గోత్రాల శారద, బండారి శ్రీకాంత్ /NLAP0111014574/ తిరుమల టాలీస్ ఎక్స్ రోడ్ | మెండోరా గ్రామపంచాయత్, భీమ్‌గల్ మండలం, నిజామాబాద్ జిల్లా, తెలంగాణ- పిన్ 503307 వద్ద జి.పి. నెం.2-63/9/ఎ, (భాగం) మొత్తం స్థల వైశాల్యం = (1579.80) చదరపు అడుగులు లేదా (175.53) చదరపు గజాలు లేదా 146.76 చదరపు మీటరు (కూలిపోయిన ఇల్లు) ఉన్న బహిరంగ స్థలం, తూర్పు-విక్రేత మిగిలిన స్థలం, పడమర-సంగేపు చిన్నారెడ్డి ప్లాట్, దక్షిణం-గౌరి చిన్న రాజన్న ఇల్లు, ఉత్తరం-12-0 వెడల్పు రోడ్డు | 15-08-2025 | 16-08-2025 & రూ. 262189/- |
| 4 | అంకమల్ల సుజాత, అంకమల్ల రవి, /MHL01110028399/ తిరుమల టాలీస్ ఎక్స్ రోడ్ | చేపూర్ గ్రామం, ఆర్మూర్ మండలం, గ్రామపంచాయతీ: చేపూర్, మండల పరిషత్: ఆర్మూర్, జిల్లా మరియు జిల్లా పరిషత్: నిజామాబాద్, రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ మరియు రిజిస్ట్రేషన్ ఉప- జిల్లా: ఆర్మూర్, తెలంగాణ, పిన్: 503224. వద్ద జి.ఐ. షీట్ రూఫ్డ్ రెసిడెన్షియల్ హౌస్ బేరింగ్ జి.పి. నం. 4-132/3/1/T, మొత్తం స్థల వైశాల్యం: =901.00 చదరపు అడుగులు.. లేదా 100.16 చదరపు గజాలు లేదా 83.78 చదరపు మీటర్లు, మరియు జి.ఐ. షీట్ రూఫ్డ్ బిల్టప్ ఏరియా: 412.96 చదరపు అడుగులు. తూర్పు - రోడ్డు, పడమర- అంకమలు రాజు కుమార్ ఇల్లు, దక్షిణం - డ్రైనేజీ, ఉత్తరం - అంకమలు శంకర్ ఇల్లు | 15-08-2025 | 16-08-2025 & రూ. 333791/- |
| 5 | ఖతీజ ఖతీజ, అబ్దుల్ ఖాదర్, అబ్దుల్ ఘని, /MHL01090038931/ కరీంనగర్ | కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని కరీంనగర్ పట్టణంలోని షాసాహెబ్ స్ట్రీట్ తెలంగాణ పిన్ కోడ్: 505001. వద్ద 93.01 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న డోర్ నం: 1-1-94, యొక్క యావత్తు తూర్పు: బాబా ఖాన్ యొక్క -హెచ్ నెం: 1-1-93, పశ్చిమం- మొహమ్మద్ మహమూద్ యొక్క హెచ్ నెం: 1-1-95, దక్షిణం-డెడ్ ఎండ్ రోడ్ మరియు ఇతరుల బహిరంగ ప్రదేశం, ఉత్తర-రోడ్డు | 15-08-2025 | 16-08-2025 & రూ. 624873/- |

అందువల్ల, పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురించబడిన ... సంబంధిత రుణగ్రహీత / సహ-రుణగ్రహీతకు సంబంధించి, పైన చూపిన విధంగా బకాయి మొత్తాన్ని ... వారిని కోరడం జరుగుతుంది.సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో పాటు ... చెల్లించడంలో విఫలమైతే, పైన వివరించిన విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చేయడం ... MAHOFIN పైన వివరించిన ఆస్తులపై చర్యలు తీసుకోవలసి ఉంటుంది. కింద సూచించిన విధంగా ... నోటీసు సేవ కోసం కూడా తదుపరి చర్యలు తీసుకోబడుతున్నాయి. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)ల... ప్రైవేట్ ఒప్పందం ద్వారా బదిలీ చేయడానికి నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఏ సమయంలోనైనా M... అయ్యే ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించిన తర్వాత పేర్కొ... చేయబడుతుందని మీరు గమనించాలి.

SARFAESI చట్టం యొక్క S- 13 (13) ప్రకారం, మీరు సెక్యూర్డ్ ప్రాపర్టీలను ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజ్ ... పద్ధతిలో బదిలీ చేయకుండా మరియు/లేదా వ్యవహరించకుండా నిరోధించబడ్డారని గుర్తుంచుకోండి.

తేదీ: 17 సెప్టెంబర్ 2025 | ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## Bank of India
Relationship beyond banking

### సుల్తాన్ బజార్ బ్రాంచ్

చిరునామా: #4-3-161, గ్రౌండ్ ఫ్లోర్,
హనుమాన్ టెక్డీ, సుల్తాన్ బజార్, హైదరాబాద్ 500 001

[రూల్-8(1)]
స్వాధీన నోటీసు (స్థిరాస్తి కోసం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్, 2002 కింద బ్యాంక్ ఆఫ్ ఇండియా, సుల్తాన్ బజార్ బ్రాంచ్, తెలంగాణ జోన్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో కలిపి సెక్షన్ 13(2) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, దిగువ సంతకందారు రుణగ్రహీతలైన శ్రీ చింతకుంట **సత్తయ్య & శ్రీమతి చింతకుంట కరుణ** ఇద్దరి నివాసం ఫ్లాట్ నం. 202, డోర్ నం. 12-4-136/2-20, మదన్ మోహన్ మాన్షన్, ఉప్పర్‌పల్లి గ్రామం, జిహెచ్‌ఎంసి, రాజేంద్రనగర్ సర్కిల్ రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500030 వారికి నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని **రూ.58,81,792.94** + వడ్డీ @ 9.95% వార్షికంగా 30.05.2025 నుండి, అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో సహా, గృహ రుణ ఖాతాలో ఉన్న మొత్తాలపై, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించాల్సిందిగా **30/06/2025** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీతలు పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున చట్టంలోని సెక్షన్ 13(4) రూల్ 8తో చదవుకోబడిన నిబంధనల కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **తేదీ 11 సెప్టెంబర్ 2025న స్వాధీనం** చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఈ నోటీసు ఇందుమూలంగా ఇవ్వబడుతోంది.

ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు హామీదారులు మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు బ్యాంక్ ఆఫ్ ఇండియా **రూ.58,81,792.94** + వడ్డీ @ 9.95% వార్షికంగా **30-05-2025** నుండి, గృహ రుణ ఖాతాలో చెల్లింపులపై అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో సహా.

సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టి సారించాల్సిందిగా కోరడం జరుగుతుంది.

స్థిరాస్తి వివరణ

తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, జిహెచ్‌ఎంసి, రాజేంద్రనగర్ సర్కిల్, ఉప్పర్‌పల్లి గ్రామంలో ఉంది, ఇది శ్రీ చింతకుంట సత్తయ్య పేరు మీద సర్వే నెం. 18/5లో ఓపెన్ స్థలం స్టిల్ట్ ఫ్లోర్‌లో, "మధన్ మోహన్ మాన్షన్" అని పిలువబడే భవనం 65.32 చదరపు గజాల భూమి లేదా 54.60 చదరపు మీటర్లకు సమానమైన (మొత్తం 653.25 చదరపు గజాల విస్తీర్ణంలో) విభజించబడని వాటాతో పాటు, 1750 చదరపు అడుగుల (RCC) బిల్టప్ ఏరియాతో కూడిన రెండవ అంతస్తులోని అన్ని పూర్తయిన నివాస ఫ్లాట్ నెం.202 యొక్క EQM, కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో సహా మరియు సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టుస్కై, పశ్చిమం: మెట్ల మార్గం, కారిడార్ మరియు లిఫ్ట్, ఉత్తరం: ఓపెన్ టుస్కై, దక్షిణం: ఓపెన్ టుస్కై.

తేదీ: 11-09-2025
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

## AXIS BANK LTD

రీటైల్ & సపోర్ట్ టీమ్, రెండవ అంతస్తు, డోర్ నం. 31, పాత నం. 14, సౌత్ మాడ స్ట్రీట్, మైలాపోర్, చెన్నై-600 004

### డిమాండ్ నోటీస్

SlNo:1: AXIS/SARFAESI_OOO/08-25/SBB/7 Date: 08-08-2025

SlNo:2: AXIS/SARFAESI_OOO/08-25/SBB/9 Date: 19-08-2025

SlNo:3: AXIS/SARFAESI/SBB/08-25 Date: 19-08-2025

SlNo:4: AXIS/SARFAESI/SBB/08-25/5 Date: 19-08-2025

SlNo:5: AXIS/SARFAESI/SBB/08-25 Date: 19-08-2025

SlNo:6: AXIS/SARFAESI/OOO/08-25/SBB Date: 29-08-2025

... ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు కారిడార్, లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, పశ్చిమం: ఓపెన్ టు స్కై. ఆస్తి -2: తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం & మునిసిపాలిటీలోని శేరిలింగంపల్లి గ్రామంలో "అవంతికాస్ రోహిణి" యొక్క రెండవ అంతస్తులోని ఫ్లాట్ నంబర్ 23 యొక్క భాగం మరియు పార్సిల్, 1540 చదరపు అడుగుల (సాధారణ ప్రాంతంతో సహా) అంతర్నిర్మిత వైశాల్యం మరియు 100 చదరపు అడుగుల కార్ పార్కింగ్, 59.25 చదరపు గజాల విస్తీర్ణంలో విభజించబడని భూమితో పాటు (మొత్తం 801 చదరపు గజాల విస్తీర్ణంలో), సర్వే నంబర్లు 85 & 86 (భాగం)లో ప్లాట్ నంబర్లు 87,106 మరియు 107లో నిర్మించబడింది, మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్ & మెట్లు. ఆస్తి-3: షెడ్యూల్ -A ఆస్తి: (సేల్ డీడ్‌లో వివరించిన విధంగా): రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, నల్లగండ్ల గ్రామంలోని సర్వే నంబర్లు 1771AA, 1771E, 2101A, 210AA, 211, 213, 2131E & 2131E(P)లోని 7-36 Gts మరియు 7832.52 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న మొత్తం భూమి Ac. 1-24.73 Gts. కు పూర్తిగా Ac. 9-20.73 Gts. కు సమానం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉంది: ఉత్తరం: సర్వే నంబర్ 177 పార్ట్ & విలేజ్ సెటిల్‌మెంట్, దక్షిణం: రోడ్డు మరియు సర్వే నంబర్. 212, తూర్పు: సర్వే నం. 180, 208 & 209, పశ్చిమంలో భూమి: సర్వే నం. 213 పార్ట్‌లోని భూమి, వీకర్ సెక్షన్ ప్లాట్లు & విలేజ్ సెటిల్‌మెంట్, షెడ్యూల్ -B ఆస్తి: (నోటీసులో వివరించిన విధంగా, షెడ్యూల్-A కి లింక్ చేయబడింది): "అపామా సైబర్ కమ్యూన్" అని పిలువబడే ప్రాజెక్ట్‌లో, సెమీ-ఫినిష్డ్ అపార్ట్‌మెంట్ నంబర్ 703 యొక్క మొత్తం భాగం మరియు పార్సిల్, ఫ్లోర్ నంబర్ 6వ అంతస్తులో, బ్లాక్ నంబర్ Dలో 1705 చదరపు అడుగుల బిల్ట్ అప్ ఏరియాతో, సాధారణ ప్రాంతాలు మరియు రెండు కార్ పార్కింగ్ స్లాట్‌లతో సహా, షెడ్యూల్-A ఆస్తి నుండి 65 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమిలో విభజించబడని వాటాతో పాటు, ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉన్నాయి: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్ & ఓపెన్ టు స్కై, పశ్చిమం: ఓపెన్ టు స్కై.

తేదీ: 15-09-2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

## ఇండియన్ బ్యాంక్
इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

### ఎస్‌విఎన్ రోడ్ వరంగల్ బ్రాంచ్, వరంగల్

### బంగారు ఆభరణాల - బహిరంగ వేలం

ఈ క్రింది రుణగ్రహీత బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి ఇండియన్ బ్యాంక్, SVN రోడ్ వరంగల్ బ్రాంచ్ నుండి రుణం తీసుకున్నారు. బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయిలను 20.09.2025 లోపు చెల్లించమని రుణగ్రహీతకు తెలియజేయడం జరుగుతుంది. విఫలమైనట్లయితే తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలను **20.09.2025న సాయంత్రం 4.00 గంటలకు** బ్యాంకు ప్రాంగణంలో బహిరంగ వేలం ద్వారా విక్రయించడం జరుగుతుంది.

బ్యాంకుకు ఏదైనా నష్టం లేదా ఖర్చు రుణగ్రహీత బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఆసక్తిగల వ్యక్తులు బ్యాంకు నిబంధనలు మరియు షరతులకు లోబడి వేలంలో పాల్గొనవచ్చు. బిడ్లను అంగీకరించడానికి/తిరస్కరించడానికి మరియు వేలాన్ని వాయిదా వేయడానికి బ్రాంచ్ మేనేజర్‌కు అన్ని హక్కులు ఉన్నాయి. చట్టపరమైన చర్యల ప్రకారం వేలం తర్వాత మిగిలిన మొత్తాన్ని తిరిగి పొందే హక్కు కూడా బ్యాంకుకు ఉంది. వేలంలో పాల్గొనే ముందు నిబంధనలు మరియు షరతుల కోసం పైన పేర్కొన్న చిరునామాలో సంప్రదించండి.

| రుణగ్రహీత పేరు & లోన్ అకౌంట్ నం. | వాల్యుయేషన్ తేదీ | ఆభరణాల స్థూల బరువు | ఆభరణాల నికర బరువు | మార్కెట్ విలువ గ్రాముకు | మొత్తం విలువ | 28.07.2025 నాటికి ముగింపు బ్యాలెన్స్ |
|---|---|---|---|---|---|---|
| శ్రీ కొమ్ము వినిల్ కుమార్ A/C No7259601406 | 18.07.2025 | 20.400 | 15.300 | 9,700/- | 1,48,410/- | 84,158/- |
| శ్రీ బల్ల వేణు A/c No-7251986652 | 18.07.2025 | 20.600 | 15.450 | 9,700/- | 1,49,865/- | 86,241/- |

తేదీ: 16-09-2025, ప్రదేశం: వరంగల్ సం/- బ్రాంచ్ మేనేజర్, ఇండియన్ బ్యాంక్

## కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

సంగారెడ్డి బ్రాంచ్ ఇం.నం. 58, ఎంజిజి మొదటి అంతస్తు, ఫేజ్ 2, సైట్ 1 పోతిరెడ్డిపల్లె, బైపాస్ రోడ్, సంగారెడ్డి, తెలంగాణ-502295
Telephone 08455-277550 / 7625079234 Email ID : sangareddy@canfinhomes.com CIN No. L85110KA1987PLC008699

### డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) క్రింద (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 (రూల్స్) రూల్ 3తో చదవబడిన సర్ఫేసీ యాక్ట్ ప్రకారం)

కింద సంతకందారు, SARFAESI చట్టం కింద, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు జారీ చేశారు, ఇక్కడ జాబితా చేయబడిన రుణగ్రహీతలు/హామీదారులు (ఇక్కడ తర్వాత చెప్పబడిన రుణగ్రహీతలుగా సూచిస్తారు) నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించాలని కోరడం జరుగుతుంది. పైన పేర్కొన్న నోటీసు పోస్టల్ అధికారులచే డెలివరీ చేయబడకుండా తిరిగి ఇవ్వబడింది / రుణగ్రహీతలకు చేరలేదు. అందువల్ల కంపెనీ చాలా జాగ్రత్తగా డిమాండ్ నోటీసు యొక్క ఈ ప్రచురణను అమలు చేస్తోంది (నియమం 3(1) నిబంధనల ప్రకారం). కాబట్టి, కింద సంతకందారు, ఈ నోటీసులను ఆ చట్టం ప్రకారం, చెప్పిన రుణగ్రహీతల చివరిగా తెలిసిన చిరునామాల ప్రాంగణంలో అతికించారు. **రుణం యొక్క చెల్లింపుకు భద్రతగా, క్రింద వివరించిన విధంగా సంబంధిత వ్యక్తులు కింది ఆస్తులను కంపెనీకి తనఖా పెట్టారు.**

| క్ర. సం. | రుణగ్రహీతలు/గ్యారంటర్ల పేర్లు చిరునామాతో | డిమాండ్ నోటీస్ ప్రకారం క్లెయిమ్ చేసిన అమౌంట్ | సెక్యూర్డ్ అసెట్స్ వివరణ | NPA తేదీ |
|---|---|---|---|---|
| 1 | శ్రీ భోనగిరి మురళీ కృష్ణ తండ్రి రాంచందర్ శ్రీమతి భోనగిరి సంధ్యా రాణి భోనగిరి కృష్ణ | 25,92,154/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల తొంబై రెండు వేల నూట యాభై నాలుగు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, ఎర్రమంజిల్ సమీపంలోని బాలపురాలో ఉన్న 40 చదరపు గజాల విస్తీర్ణంలో లేదా 33.44 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న నివాస భవనం 6-3-278 యొక్క యావత్తు. | 29-08-2025 |
| 2. | శ్రీ వేములపాటి అయ్యప్ప సంతోష్ కుమార్ తండ్రి వెంకట గణేష్ శ్రీ దుర్గా ప్రసాద్ శ్రీ వేములపాటి వెంకట గణేష్ శ్రీ దుర్గా ప్రసాద్ తండ్రి సాంబశివ శర్మ వేములపాటి హామీదారు.వేములపాటి మెహర్ వాణి భర్త వేములపాటి వెంకట గణేష్ శ్రీ దుర్గా ప్రసాద్ గ్యారంటర్ బర్ల సాయి వినయ్ తండ్రి బర్ల శ్రీనివాసరావు | 32,21,672/- (రూపాయలు ముప్పై రెండు లక్షల ఇరవై ఒక వేల ఆరు వందల డెబ్బై రెండు మాత్రమే) | సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇంద్రేశం గ్రామంలో Sy.no 203 & 356/a/1/2 ఫ్లాట్ నెం.304, మూడవ అంతస్తులో 932 చదరపు అడుగుల ప్లింత్ వైశాల్యం కలిగిన ఉమా మహేశ్వరి హోమ్స్ ప్లాట్ బేరింగ్ 406 & 407 విస్తీర్ణంలో 400 చదరపు గజాలు లేదా 334,44 చదరపు మీటర్లు, 25.00 చదరపు గజాల (సాధారణ ప్రాంతం& కార్ పార్కింగ్‌తో సహా) విభజించబడని వాటా యొక్క యావత్తు. | 29-08-2025 |
| 3. | శ్రీ బేగరి శ్రీనివాస్ తండ్రి బేగరి వీరాస్వామి శ్రీమతి బేగరి సబిత భర్త బేగరి శ్రీనివాస్ | 21,60,068/- (రూపాయలు ఇరవై ఒక లక్షల అరవై వేల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) | సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం, గడ్డపోతారం గ్రామ పంచాయతీ, కిష్టాయిపల్లె గ్రామంలో 103 చదరపు గజాలు లేదా 86.11 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నివాస గృహం నెం.1-99/1/2 విస్తీర్ణం యొక్క యావత్తు. | 29-08-2025 |
| 4. | శ్రీ ఆది శంకర్ తండ్రి ఆది సత్యనారాయణ శ్రీమతి ఆది సంగీత భర్త ఆది శంకర్ | 11,45,732/- (రూపాయలు పదకొండు లక్షల నలభై ఐదు వేల ఏడు వందల ముప్పై రెండు | సంగారెడ్డి జిల్లా, మంత్రికుంట గ్రామం మరియు జిన్నారం మండలంలో 120 చదరపు గజాలు లేదా 100.33 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నివాస గృహం నెం.5-29/4 యొక్క యావత్తు. | 29-08-2025 |
| 5. | శ్రీ దొమ్మ ఆనంద్ కుమర్ తండ్రి డి బాబు రావు శ్రీమతి దొమ్మ రూప్తిక భర్త దొమ్మ ఆనంద్ కుమార్ | 23,78,363/- (రూపాయలు ఇరవై మూడు లక్షల డెబ్బై ఎనిమిది వేల మూడు వందల అరవై మూడు మాత్రమే) | సంగారెడ్డి జిల్లా, జి.పి. అమీన్‌పూర్ మండలం, కిష్టారెడ్డిపల్లె గ్రామంలోని దుర్గా నగర్ వద్ద ప్లాట్ 232పై నిర్మించిన నంద కృష్ణ నివాసం యొక్క 900 చదరపు అడుగుల ప్లింత్ వైశాల్యంతో ఉన్న ఆ ఫ్లాట్ నెం. T-1, మూడవ అంతస్తు మొత్తం, 500 చదరపు గజాలు విస్తీర్ణంలో, 25.00 చదరపు గజాలు (సాధారణ ప్రాంతం & కార్ పార్కింగ్‌తో సహా) విభజించబడని వాటా యొక్క యావత్తు. | 29-08-2025 |
| 6. | శ్రీ.దొరస్వామి మగేష్ తండ్రి పొన్నూరిదొరస్వామి శ్రీమతి ఎం సంధ్యారాణి భర్త డి. మగేష్ | 14,40,370/- (పద్నాలుగు లక్షల నలభై వేల మూడు వందలడెబ్బై మాత్రమే) | రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి గ్రామం & మండలం మరియు శేరిల్లింపల్లి సర్కిల్, వద్ద నివాస గృహం -10-52/3, 100 చదరపు గజాలు లేదా 83.06 చదరపు మీటర్ల విస్తీర్ణం యొక్క యావత్తు. | 29-08-2025 |

* పైన పేర్కొన్న తేదీ నుండి చెల్లింపు తేదీ వరకు అంగీకరించిన విధంగా ఒప్పంద రేట్ల ప్రకారం మరింత వడ్డీతో చెల్లించాలి.

ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న మొత్తాన్ని దానిపై ఒప్పంద వడ్డీ రేటుతో చెల్లించాలని ఇందుమూలంగా మిమ్మల్ని కోరుతున్నాము, లేకుంటే దిగువ సంతకందారు పైన పేర్కొన్న సెక్యూరిటీని అమలు చేయడానికి SARFAESI చట్టం కింద చర్య తీసుకోవలసి ఉంటుంది. ఇంకా, సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలపై దృష్టి సారించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదారులను కోరడం జరుగుతుంది.

తేదీ: 17-09-2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.

## కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచ్: 3-11-114, ప్లాట్ నం-2, 1వ అంతస్తు, శ్రీ నిలయం, ఆర్‌టిసి కాలనీ, ఎల్‌బి నగర్, హైదరాబాద్, తెలంగాణ-500074
ఫోన్ నం-040-49501072 మొబైల్: 7625079163 ఇమెయిల్: lbnagar@canfinhomes.com CIN No. L85110KA1987PLC00869

### అనుబంధం- IV-A [నియమం 9 (1) నిబంధన చూడండి] స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్ 9(1)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.**

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, ఎల్ బి నగర్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తుల అమ్మకాలను, సంబంధిత తేదీలలో కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ సంబంధిత రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహ రికవరీ కోసం 07-10-2025న "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితో ఉందో అది" ప్రాతిపదికన ఇ-వేలం నిర్వహించడం ద్వారా విక్రయించబడుతుంది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు హామీదారుల పేరు | డిమాండ్ నోటీసు తేదీ | లయబిలిటీ అమౌంట్ తేదీ నాటికి | రిజర్వ్ ధర | ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ | స్వాధీనతా రకం | ప్రాపర్టీ వివరణ |
|---|---|---|---|---|---|---|---|
| 1 | శ్రీమతి పంజాల జ్యోతి భర్త పంజాల నరేందర్ మరియు శ్రీ పంజాల నరేందర్ తండ్రి సత్తయ్య పంజాల | 02-05-2024 | రూ. 32,75,524/- (రూపాయలు ముప్పై రెండు లక్షల డెబ్బై ఐదు వేల ఐదు వందల ఇరవై నాలుగు మాత్రమే) | రూ. 22,00,000 (రూపాయలు ఇరవై రెండు లక్షలు మాత్రమే) | రూ. 2,20,000/- (రూపాయలు రెండు లక్షల ఇరవై వేలు మాత్రమే) | ఫిజికల్ | మల్కాజ్‌గిరి మునిసిపాలిటీ మరియు మండలం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని దీన్‌దయాళ్ నగర్ వద్ద రాధ ఎన్‌క్లేవ్‌లోని మొదటి అంతస్తులోని రెసిడెన్షియల్ డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ 106, మున్సిపల్ నంబర్ 29-1356/19/106, ప్లాట్ నంబర్ 19 మరియు 21, సర్వే నంబర్లు 318,319,320,330 మరియు 331లలో, సాధారణ ప్రాంతాలు మరియు ద్విచక్ర వాహనాల పార్కింగ్‌తో సహా 785.00 చదరపు అడుగుల ప్లింత్ వైశాల్యంతో, మొత్తం భూమిలో 17.00 చదరపు గజాలు లేదా 14.21 చదరపు మీటర్లు విస్తీర్ణంలో అనుపాత 17.00 చదరపు గజాలు లేదా 444.75 చదరపు మీటర్ల విస్తీర్ణంలో యొక్క యావత్తు. ఫ్లాట్ కోసం కింది సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.105, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్ లిఫ్ట్ & ఫ్లాట్ నం.104. భూమి సరిహద్దులు : ఉత్తరం: ప్లాట్ నం.22,20, దక్షిణం: 25'-0" వెడల్పు గల రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.18, పడమర: పొరుగువారి ఇల్లు **ఎన్కంబరెన్స్‌లు లేవు.** |
| 2 | శ్రీ కుండ్ల మధుగౌడ్ తండ్రి కుండ్ల రాములు మరియు శ్రీమతి కుండ్ల మౌనిక భర్త కుండ్ల మధు గౌడ్ | 02-05-2024 | రూ.31,01,646/- (రూపాయలు ముప్పై ఒక లక్ష వెయ్యి ఆరు వందల నలభై ఆరు మాత్రమే | రూ. 25,00,000/- (రూపాయలు ఇరవై ఐదు లక్షలు మాత్రమే) | రూ.2,50,000/- (రూపాయలు రెండు లక్షల యాభై వేలు మాత్రమే | ఫిజికల్ | హైదరాబాద్‌లోని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్కేసర్ మండలం, అంకుషాపూర్ గ్రామం మరియు జి.పి వద్ద సర్వే నెం. 54, 267.0 చదరపు గజాలు లేదా 223.21 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ప్లాట్ నెం. 2, యొక్క యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 1, దక్షిణం: 25'వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 3, పడమర: పి.డబ్ల్యు.డి. రోడ్డు. **ఎన్కంబరెన్స్‌లు లేవు.** |
| 3 | శ్రీ వెదురుపర్తి సత్య వెంకటేశు, తండ్రి శ్రీ మంగేష్ మరియు శ్రీమతి మారంపల్లి ప్రీతి, భర్త వి.సత్య | 02-05-2024 | రూ.46,07,024/- (రూపాయిలు నలభై ఆరు లక్షల ఏడు వేల ఇరవై నాలుగు మాత్రమే) | రూ. 24,00,000/- (రూ. ఇరవై నాలుగు లక్షలు మాత్రమే) | రూ. 2,40,000/- (రూపాయలు రెండు లక్షల నలభై వేలు మాత్రమే) | ఫిజికల్ | తెలంగాణాలోని రంగారెడ్డి జిల్లా, తుర్కయాంజల్ మునిసిపాలిటీ, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, గ్రామం, కమ్మగూడ వద్ద సర్వే నం.243, 244, 243/A, 244/A మరియు 244 భాగాలలో నివాస రాయల్ సిటీలోని గృహం నం.1-56/21/6, ప్లాట్ నం.179 దక్షిణ భాగం (పశ్చిమ వైపు) & ప్లాట్ నం.178 పశ్చిమ భాగంలో, మొత్తం భూమి 100 చదరపు గజాలు లేదా 83.61 చదరపు మీటర్లు, 550 చదరపు అడుగులప్లింత్ ఏరియా. ఈ క్రింది సరిహద్దుల ప్రకారం సరిహద్దులుగా ఉంది. ఆస్తి: ఉత్తరం: ప్లాట్ నం.179 ఉత్తర భాగం మరియు ప్లాట్ నం.179, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: ప్లాట్ నం.178 తూర్పు భాగం, పశ్చిమం:20'-0" వెడల్పు రోడ్డు ఆక్రమణలు లేవు. **ఎన్కంబరెన్స్‌లు లేవు.** |

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్ (www.canfinhomes.com)లో అందించబడ్డాయి. దయచేసి ఈ క్రింది లింక్‌ను చూడండి https://www.canfinhomes.com/SearchAuction.aspx ఇ-వేలంలో పాల్గొనడానికి లింక్: www.bankeauctionwizard.com

తేదీ: 16-09-2025
ప్రదేశం: ఎల్‌బి నగర్ (హైదరాబాద్)
సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.

# ఘనంగా అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం

ఖానాపురం సెప్టెంబర్ 16 (సాక్ష్యం న్యూస్ ) :
ఖానాపురం మండలం, బుధరావుపేట గ్రామంలోని మోడల్ స్కూల్ లో అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఓజోన్ పొర ప్రాధాన్యత గురించి వివరించారు. సూర్యుని నుండి వచ్చే హానికరమైన అల్ట్రావయలెట్ కిరణాల నుంచి భూమిని రక్షించడంలో ఓజోన్ పొర



ప్రధాన పాత్ర వహిస్తుందని వారు చెప్పారు. అలాగే మనం ఉపయోగించే ప్లాస్టిక్, రసాయనాలు, ఎయిర్ కండీషనర్లు, స్ప్రేలు వంటివి ఓజోన్ పొరను దెబ్బతీస్తాయని, అవి మన ఆరోగ్యానికీ, పర్యావరణానికీ ప్రమాదకరమని విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులు ఆసక్తిగా ప్రశ్నలు అడిగి, సమాధానాలు పొందారు. విద్యార్థిని, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలనే సంకల్పంతో పోస్టర్లు ఆవిష్కరణ,నినాదాలు, చిన్న నాటికలు ప్రదర్శించారు. "ఓజోన్ రక్షణ %–% మన రక్షణలి" అనే నినాదాలతో స్కూల్ ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచడం ప్రధాన ఉద్దేశ్యమని స్కూల్ ఉపాధ్యాయులు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో జరుపుకునే ఈ రోజు, మనం కూడా పర్యావరణాన్ని కాపాడేందుకు కట్టుబడి ఉండాలని విద్యార్థులందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంచార్జ్ ప్రిన్సిపల్ రవికుమార్, మల్లికార్జునరావు, రాజేందర్, పద్మావతి, రాజ్‌కుమార్, వసీం, విష్ణువర్ధన్, జెవియార్ సుజాత లావణ్య రవి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్ రెడ్డికి ఘన నివాళ్లు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

ఖానాపురం సెప్టెంబర్ 16( సాక్ష్యం న్యూస్ ):
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , ఖానాపురం మండల పార్టీ మాజీ అధ్యక్షుడు చూడి బాల్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం







తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రతినిధి తక్కళ్ళపెల్లి రవీందర్ రావు విచ్చేసి చూడి బాల్ రెడ్డి పార్థీవ దేహంపై పూలమాల వేసి నివాళీలు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులన పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాల్ రెడ్డి మృతి విచారకరమన్నారు. పార్టీకి ఎనలేని సేవలు అందించి న బాల్ రెడ్డి అందరిని అప్యాయతతో పలకిరిస్తూ అందరి మనస్సులో మంచి పేరు గుర్తింపు పొందిన వ్యక్తి బాల్ రెడ్డి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గోన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చూడి బాల్ రెడ్డి మృతదేహానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ , మండలపార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబులు కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి, పూలమాల వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ బాధ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ అవార్డు అందుకున్న శివంపేట మండల ఉత్తమ ఉపాధ్యాయులు!!

సాక్ష్యం న్యూస్, శివంపేట:
లయన్స్ క్లబ్ నర్సాపూర్ వారు నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ



అవార్డుల కార్యక్రమంలో శివంపేట మండలంలోని చెంది ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వి,సంతోష్ కుమార్ గుప్తా, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎస్,నారాయణరావు , మరియు శివంపేట కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు ఏ,జ్యోతి ఈ అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల విద్యాధికారి బుచ్చానాయక్ , శివంపేట మండల కేజీవీబీ ప్రిన్సిపల్ మంజుల మరియు లయన్స్ క్లబ్ నర్సాపూర్ అధ్యక్షులు ఎం ,రాఘవేందర్ రావు సెక్రటరీ ఎన్, అశోక్ కుమార్ కన్వీనర్ బుచేశ్ యాదవ్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో(సాక్ష్యం న్యూస్) :
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హైదరాబాద్ లో మంగళవారం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా కాజీపేట రైల్వే స్టేషన్ ఎదుట నూతన మల్టీ మోడల్ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. ఈ బస్టాండ్ నిర్మాణం ద్వారా ప్రయాణీకులకు విశేష ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. భూపాలపల్లిలో రైల్వే స్టేషన్ ఏర్పాటు, భూపాలపల్లిని హసన్‌పర్తి రోడ్ లేదా భూపాలపల్లి జిల్లాకు దగ్గరగా ఉన్న ఉప్పల్, కమలాపూర్ రైల్వే స్టేషన్‌లకు అనుసంధానించే కొత్త రైల్వే లైన్ నిర్మాణంతో ప్రజా ప్రయోజనంతో పాటు ప్రాంతీయ అభివృద్ధి



జరుగుతుందన్నారు. ఇప్పటికే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని మరోసారి రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని సీఎం ని కోరారు. అలాగే నష్కల్ నుండి హసన్‌పర్తి మరియు చింతల్‌పల్లి నుండి నష్కల్ వరకు రెండు కొత్త రైల్వే బైపాస్ లైన్లను ప్రతిపాదించారని, ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లు వరంగల్ మాస్టర్ ప్లాన్ 2041కి విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం గానీ కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ గానీ స్థానిక ప్రతినిధులను సంప్రదించకుండానే తయారు చేయబడ్డాయని ఎంపీ పేర్కొన్నారు. ప్రస్తుత ప్రతిపాదనలను పునఃపరిశీలించడం ద్వారా ఓ ఆర్ ఆర్ ను ఆనుకుని రైల్వే మౌలిక సదుపాయాలను ప్లాన్ చేయాలని, అప్పుడు రైతుల సమస్య తీరుతుందని, ట్రాఫిక్ సమస్య ఉండదని, వరంగల్ నగర ప్రణాళికతో పాటు అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈ అంశంపై కూడా గతంలో కేంద్ర రైల్వే మంత్రిని కలసి వినతి పత్రం సమర్పించినట్లు వెల్లడించారు. రైల్వే అలైన్మెంట్ మార్పు విషయం వెంటనే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీ సీఎం కి విజ్ఞప్తి చేసారు. వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఎంతో గొప్ప చారిత్రాత్మక దేవాలయాలైన శ్రీ భద్రకాళి ఆలయం, వేయి స్తంభాల ఆలయం తో పాటు చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయం యొక్క సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ పథకం సహకరించాలని, కేంద్ర ప్రభుత్వంతో వీలైనంత త్వరగా ఆలయాల అభివృద్ధిపై చర్చించి, అవసరమైన నిధులను త్వరగా మంజూరు చేసే విధంగా చూడాలని కోరారు. వరంగల్ జిల్లా పరిధిలో ఉన్న చారిత్రాత్మకమైన దేవాలయాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని, అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కోటగుల్లు (ఘణపూర్ దేవాలయాన్ని), నాపాక, రెడ్డి గుడి దేవాలయాల పునరుద్ధరణను వేగవంతం చేయాలని సీఎం ని కోరారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి వినతిపత్రం అందజేస్తామని తెలియజేసారు.

## వైభవంగా కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలను నిర్వహిద్దాం

నర్సంపేట ( సాక్ష్యం న్యూస్ ) :
నర్సంపేట పట్టణంలో కంఠమహేశ్వర స్వామి బోనాల ఉత్సవాలు అక్టోబర్ 4




నుంచి 7 వరకు నిర్వహిస్తున్నామని దీనికి ప్రతి ఒక్క గౌడ కుటుంబం నుంచి బోనాలు తరలి రావాలని పట్టణ గౌడ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, మద్దెల శ్రీనివాస్ గౌడ్ కోరారు. మంగళవారం నర్సంపేట మున్సిపల్ కమిషనర్ భాస్కర్ కు బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ దాత సోల్తి సారయ్య గౌడ్ కు, నర్సంపేట డివిజన్ గౌడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు గండి లింగయ్య గౌడ్ కు ఆహ్వాన పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఐదేళ్లకోసారి కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు నర్సంపేట పట్టణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి అక్టోబర్ మొదటి వారంలో కంఠమహేశ్వర స్వామి బోనాల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. దీనిలో భాగంగా పట్టణంలోని ప్రతి గౌడ కుటుంబం నుంచి బోనాలు తరలి రావాలని కోరారు. దీనికోసం ప్రజలందరినీ సమాయత్తం కోసం సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు. గౌడ కులస్తులు సమిష్టిగా నిలిచి కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలను విజయవంతం కోసం కృషి చేయాలని కోరారు. నర్సంపేటలో నిర్వహించే కంఠమహేశ్వర స్వామి ఉత్సవాల కోసం ఆలయ పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని కమిషనర్ భాస్కర్ ను కోరారు. అనంతరం కమిషనర్ భాస్కర్ కంఠమహేశ్వర స్వామి ఆలయానికి వచ్చి సౌకర్యాల ఏర్పాటు పై పరిశీలన చేశారు.అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్ కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపాధ్యక్షులు బొమ్మగాని కుమారస్వామి గౌడ్, గిరగాని చంద్రమౌళి గౌడ్, తాళ్ళపెల్లి చంద్రమౌళి గౌడ్, గిరగాని కిరణ్ గౌడ్, నాతి సదానందం గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, వేముల కృష్ణ గౌడ్ సురేష్ గౌడ్, తాబేటి లక్ష్మణ్ గౌడ్, మంద వీరన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తారా కళాశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం

సదాశివపేట సాక్ష్యం న్యూస్
సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు రసాయన శాస్త్ర విభాగము ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.ఈ భూమి పరిరక్షణకు సూర్యకిరణాల నుండి రక్షించేది ఓజోన్ పొర అని,




అయితే నగరికరణ, పట్టణీకరణ వల్ల పరిశ్రమలు పెరిగి జల కాలుష్యం, వాయు కాలుష్యం వంటి వాటి వల్ల క్రమంగా ఓజోన్ కొరకు రంధ్రాలు పెరుగుతున్నాయని, ఇదే భవిష్యత్తులో జరిగితే సూర్యుడు యొక్క అతినీలలోహిత కిరణాల ప్రభావము భూమిపై పడి క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులకు కారణమవుతుందని, ఈ ఓజోన్ పొరను రక్షించుకోవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని తెలిపినారు. ఓజోన్ పొర, దానికి సంబంధించి న అంశాలపై విద్యార్థులు పిపిటి ద్వారా వివరించడం జరిగింది. రసాయన శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ పి. వినోద్ కుమార్ మాట్లాడుతూ ఓజోన్ పొర పరిరక్షణ మన అందరి బాధ్యత అని, పర్యావరణంలో సమతుల్యాన్ని పాటిస్తూ అన్ని రకాల కాలుష్యాలను అరికట్టాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమములో రసాయన శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ పి. వినోద్ కుమార్ అధ్యాపకురాలు డాక్టర్ వల్లి సౌభాగ్యం, డాక్టర్ వాణి, ఎన్ఎస్ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల రాంపూర్ విడీసీకి వ్యతిరేకంగా కదం తొక్కిన గౌడన్నలు

- ఆర్మూర్ లో ధర్నా.. అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ సెప్టెంబర్ 16:
ఏర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గౌడ కులస్తుల పై విడిసి సభ్యుల దాడిని నిరసిస్తూ మంగళవారం ఆర్మూర్ డివిజన్లోని పలు గ్రామాలకు చెందిన గౌడ



కులస్తులు భారీగా ఆర్మూర్ తరలివచ్చి ధర్నా,నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో సమావేశమైన గౌడ కులస్తులు తాళ్ల రాంపూర్ వి డి సి కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని కెనాల్ బ్రిడ్జి పై కొద్దిసేపు ధర్నా చేసి అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు బేగం యాద గౌడ్ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా తాళ్లరాంపూర్ విడిసి ఆగడాల కు అడ్డు అదుపు లేకుండా పోయిందని గౌడ కులస్తులను అనువణున అవమానపరుస్తూ వస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాస్థాయి అధికారి అయినా పోలీస్ కమిషనర్, రెవెన్యూ డివిజనల్ అధికారి, తహసిల్దార్ తదితర అధికారులు తాళ్లరాపూర్ గ్రామంలో పలుమార్లు సభలో నిర్వహించి వీడీసీని రద్దు పరుస్తున్నట్లు చెప్పినప్పటికీ బయటకి మాత్రం వీడిసిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించి లోపల మాత్రం గౌడ కులస్తులపై కక్ష రగులుతోనే ఉందని అన్నారు. మనసులో ఉన్న కక్షను బహిర్గతం చేస్తూ సోమవారం గౌడ కులస్తులకు చెందిన ఈత చెట్లను నరికి వేయడం జరిగిందని అన్నారు. గ్రామంలోని బీసీ కులానికి చెందిన యాదవ వ్యక్తిని పులిగొలిపి కొన్ని చెట్లు నరికి వేయించి తదుపరి విడిసి మిగతా చెట్లను నరికి బీసీ వ్యక్తినే బలి చేయాలని చూస్తున్నారని అన్నారు. చెట్ల నరికివేత పై ఎక్సైజ్ అధికారులకు, పోలీస్ అధికారులకు సమాచారం తెలిపిన గౌడ కులస్తు లపై గ్రామంలోని అన్ని కులాలను పులిగొలిపి గౌడ కులస్తులపై దాడి చేయడానికి ఆయన అన్నారు. గౌడ కులస్తులు భయభ్రాంతులకు గురై గౌడ సంఘంలో తల దాచుకోవడంతో పెను ప్రమాదం తప్పిందని, సంఘం బయట ఉన్న గౌడ కులస్తుల ద్విచక్ర వాహనాలు, సంఘం ఆవరణలో ఉన్న కుర్చీలను గ్రామస్తులు ధ్వంసం చేయడం అనాగరికమన్నారు. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో గౌడ కులస్తుల మనుగడ ప్రశ్నార్థకంగా మారనుందని, కావున దీనిని ప్రభుత్వం సుమోటోగా ప్రకటించి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్లోని సుమారు 20 గ్రామాల నుండి గౌడ కులస్తులు తరలివచ్చి పాల్గొన్నారు.


## ఐరన్-ప్లైవుడ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గొల్లపెల్లి కమలాకర్ చారి

నర్సంపేట (సాక్ష్యం న్యూస్):
నర్సంపేట పట్టణంలోని ఐరన్, ప్లైవుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చెయ్యగా నూతన అధ్యక్షులు గా గొల్లపల్లి కమలాకర్ చారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా కమలాకర చారి మాట్లాడుతూ ఐరన్, ప్లైవుడ్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన ఎన్నికలలో అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషం గా ఉందన్నారు. ఐరన్, ప్లైవుడ్ సెంటర్ల సమస్యల పై తాను ముందుండి పరిష్కరిస్తారని అన్నారు. నా మీద నమ్మకం తో మంచి అవకాశం ఇచ్చిన సభ్యులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా ప్రధాన కార్యదర్శి గా శేర్ల యుగేందర్, ఉపాధ్యక్షులుగా వట్టే సాంబరెడ్డి, కోశాధికారిగా పెండెం కిరణ్ కార్యవర్గ సభ్యులుగా తక్కలపల్లి గవాస్కర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




# బాధ్యతాయుతంగా పని చేస్తేనే మంచి ఫలితాలు: డీఐఈఓ తిరుమల రావు

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ సెప్టెంబర్ 16:
జిల్లాలోని జూనియర్ కళాశ



ప్రిన్సిపాల్ లు బాధ్యతాయుతంగా పనిచేస్తూ మంచి ఫలితాలను సాధించేందుకు ఇప్పటి నుండే ఆచరణాత్మక,ప్రణాళిక బద్ధంగా విద్యా బోధనపై దృష్టి సారించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ వినయ్ కృష్ణరెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, సాంఘిక సంక్షేమ, గురుకుల, మోడల్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై నా జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమల పూడి రవికుమార్ మాట్లాడుతూ ఇంటర్ విద్య కమిషనర్ ఆదేశాల మేరకు మొదటి సంవత్సరం అడ్మిషన్లు, యుడైస్, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం, గత సంవత్సరం ఫలితాల పై సమీక్ష నిర్వహించారు. అలాగే 2025-26 విద్యా సంవత్సరం కు గానుమంచిఫలితాలుసాధించడానికి ప్రణాళిక బద్దంగా పనిచేయడానికి కార్యోన్ముఖులు కావాలని అన్నారు.



సమాజంలోని పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ విద్యా వ్యవస్థను నమ్మి ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించారని, వారి ఆశలను వమ్ము చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యాబోధన జరగాలని ఆయన అన్నారు. ప్రతి కళాశాలలో వారము వారీగా స్లిప్ టెస్ట్ లు నిర్వహించి, విద్యార్థుల ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా విద్య బోధన జరగాలని ఆయన సూచించారు. ఆ తర్వాత నెలవారి పరీక్షలు, త్రైమాసిక పరీక్షలు, అర్ధ వార్షిక పరీక్షలు, ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించి, విద్యార్థుల యొక్క ప్రతిభ ను వెలికి తీయాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఇంకా విద్యార్థుల ఫేసియల్ రికగ్నిషన్ సిస్టం పూర్తికాని కళాశాలలో ప్రతి ప్రిన్సిపల్ ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని అన్నారు. అలాగే విద్యార్థుల యుడైస్, అపార్, పెన్ నంబర్లను పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏవేని సమస్యలుతలెత్తినట్లయితే వెంటనే జిల్లా ఇంటర్ విద్యా అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని,ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి తమ సిద్ధంగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

### లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను
## అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



బోయిన్పల్లి సెప్టెంబర్ 16 (సాక్ష్యం న్యూస్) మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని అల్వాల్ 134 డివిజన్ లోని పలు కాలనీలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. పవన్ కుమార్ కు 18,000 రూపాయల చెక్కును, ఎస్ రాజశేఖర్ రావు కు 60.000 రూపాయల చెక్కును, చిట్యాల మనీష్ కు 60.000 రూపాయల చెక్కును, అన్నమనేని సరోజ కు 7.500 రూపాయల చెక్కును, పోతుల శ్రీనివాస్ కు 45.000 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కార్పొరేటర్ కు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాతృశ్రీ డిగ్రీ కళాశాల విద్యార్థికి బంగారు పథకం




చౌటుప్పల్ సెప్టెంబర్ 16 (సాక్ష్యం) చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని బొమ్మకంటి పూజ (బీకాం కంప్యూటర్స్) డిగ్రీ స్థాయిలో బంగారు పథకం సాధించారు. నల్గొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఈనెల 15వ తేదీన నిర్వహించిన స్నాతకోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో మంగళవారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బంగారు పథకం సాధించిన బొమ్మకంటి పూజను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన విద్య అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. మహేందర్ రెడ్డి అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

– జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్

– గ్రోమోర్ సెంటర్, ఆగ్రో రైతుసేవకేంద్రం తనిఖీ



చిట్యాల సెప్టెంబర్16(సాక్ష్యం) ఎరువులను ఎమ్మార్పీ ధరకు మించి అమ్మితే డీలర్లై లైసెన్స్ రద్దు చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి,మండల ప్రత్యేక అధికారి శ్రవణ్ కుమార్ అన్నారు. చిట్యాల పట్టణంలోని గ్రోమోర్ సెంటర్ ఆగ్రో రైతు సేవ కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసి షాపులలో నిలువ ఉన్న ఎరువుల స్టాక్ ఈపాస్ మిషన్ లో స్టాక్ రిజిస్టర్ లో నమోదు చెక్ చేశారు.అనంతరం మాట్లాడుతూ ఎరువుల అమ్మకాల వివరాలను వెంటవెంటనే ఈపాస్ మిషన్ స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయాలని లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎరువుల దుకాణం లో లభ్యం అయ్యే ఎరువులను రోజువారిగా బోర్డుపై రాసి కనపడే విధంగా ప్రదర్శించవలెను తెలిపారు. మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు మాట్లాడుతూ ఘన రూపంలో ఉన్న యూరియాకు బదులుగా అన్ని షాపులలో లభ్యమవుతున్న ద్రవ రూపంలో ఉన్న నానో యూరియా ఎకరాకు అరు లీటర్ చొప్పున స్ప్రే చేసుకోవాల్సిందిగా రైతులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. తదనంతరం ఉరుమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న భోజన సదుపాయాలను తనిఖీ చేయడం జరిగింది విద్యార్థులకు అందజేసే భోజనం అన్ని రకాల పోషకాల తో సమతుల్య ఆహారాన్ని అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన జిల్లా యంత్రాంగం సహించేది ఉండదని తెలిపారు.

### నిరుపేద కుటుంబానికి డిఎస్ఎప్ఐ
## జాతీయకన్వీనర్ డాక్టర్ వివేక్ సహాయం

– భవిష్యత్తు లోనూ పాప చదువు విషయంలో సహాయంగా ఉంటానని హామీ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (సాక్ష్యం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రానికి చెందిన దూదికట్ల రఘు(42) నిరుపేద వడ్రంగి ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. అతనికి భార్య, ఒక కూతురు ఉన్నారు. పాప ప్రస్తుతం పెద్దపల్లి గవర్నమెంట్ కాలేజ్ లో టిటిసి చేస్తుంది. కుటుంబ యజమాని ని అకస్మాత్తుగా కోల్పోవడంతో దిక్కుతోచని స్థితిలో పడిన ఆ.. కుటుంబ పరిస్థితి తెలుసుకున్న డిఎస్ఎప్ఐ జాతీయకన్వీనర్ డాక్టర్ వివేక్ మానవత్వంతో స్పందించారు. తక్షణ సహాయంగా అరక్వింటాబియ్యం, రూ.1000/- నగదును అందజేసారు. భవిష్యత్తు లో పాప చదువు విషయంలో అండదండగా ఉంటామని హామీ ఇచ్చారు. డిఎస్ఎప్ఐ జాతీయకన్వీనర్ డాక్టర్ వివేక్ తాను అందుబాటులో లేకపోవడంతో తనవంతు సహాయాన్ని ఆ.. కుటుంబానికి అందజేయవలిసిందిగా కోరగా. టియు డబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జర్నలిస్ట్ వీరన్న, మాజీ వార్డ్ సభ్యుడు దూదికట్ల సారయ్య లు కురవిలో వారి ఇంటికి వెళ్ళి కుటుంబసభ్యులకు అందజేసారు. ఆ.. నిరుపేదకుటుంబం డాక్టర్ వివేక్ కు ధన్యవాదాలు తెలిపారు.

## యూరియా పంపిణీ ప్రక్రియ, కేజీబీవీ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ

– జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (సాక్ష్యం న్యూస్) ఎహబూబాబాద్ జిల్లా. కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మరిపెడ మండలంలోనీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలను పర్యటించారు, మరిపెడ మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యూరియా పంపిణీ కేంద్రాన్ని సందర్శించి సరఫరా చేస్తున్న ప్రక్రియను పారదర్శకంగా ప్రతి ఒక రైతుకు అందే విధంగా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని, సూచించారు. వచ్చిన రైతులకు నీడ మంచి నీటి వసతులు కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చెయ్యాలని సూచించారు, యూరియా అమ్మకాల రిజిస్టర్ ఎప్పటికి అప్పుడు నమోదు చెయ్యాలని యూరియా పంపిణీ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు, మరిపెడ మండలంలో గిరిపురంలో ఉన్న కేజీబీవీ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు, హాస్టల్లోని డైనింగ్ హాల్, స్టోర్ గది, కిచెన్ షెడ్, పరిసరాలను పరిశీలించారు, పిల్లలకు షెడ్యూలు ప్రకారం సూచించిన విధంగా బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, వైద్య పరీక్షలు, ప్రతి సబ్జెక్టు పై అవగాహన డిజిటల్ తరగతులు క్రీడా సాంస్కృతిక విభాగాలలో శిక్షణలో అందించాలని సూచించారు, కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడిఏ విజయ్ చందర్, స్థానిక తహసిల్దార్ కృష్ణవేణి, వీర సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ ఉపసంహరించుకోవాలి

– గిరిజన సంఘాలు ఏకతాటిపైకి రావాలి – త్వరలో జరిగే ర్యాలీకు భారీగా తరలి రావాలి – గిరిజన సంఘాల నాయకులు పిలుపు



కోదాడ, సెప్టెంబర్ 16( సాక్ష్యం) లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని మాజీ ఎంపీ సోయం బాపూరావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ ను తక్షణమే ఉపసంహరించుకోవాలని కోదాడ నియోజకవర్గం గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో రౌండ్ టేబుల్ సమావేశమును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... త్వరలో జరిగే గిరిజన ర్యాలీకు విద్యార్థులు, గిరిజన నాయకులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. లంబాడీలు అభివృద్ధి చెందారని, మాజీ ఎంపీ ఈర్ష పడటం సరైనది కాదన్నారు. నేటికీ లంబాడీలల్లో ఉద్యోగం లేక, విద్యా లేక అభివృద్ధికి ఆమడంత దూరంలో ఉన్నారు. రానున్న రోజుల్లో లంబాడీలపై బీజేపీ నాయకులు దుష్ప్రచారం చేయొద్దని వారికి హితవు పలికారు. 10 శాతం రిజర్వేషన్ అన్ని గిరిజన సంఘాలకు సమానంగా వర్తింపచేయాలని వక్తలు ప్రసంగించారు. రిజర్వేషన్ కల్పించింది మాజీ ఎంపీ స్వయం బాపూరావు, ఎమ్మెల్యే వెంకట్రావు లు కాదని,. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించారని, తొలగించమని చెప్పడానికి మీరు ఎవరని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి భూక్య కోట్యా నాయక్ , బాబు నాయక్, రాజు నాయక్, కృష్ణా నాయక్, రవి నాయక్, నందలాల్ నాయక్, టీజీయుఎస్ నాయకులు, రామా నాయక్, జగ్గు నాయక్, సైదులు నాయక్, రామా నాయక్, వీరన్న నాయక్, సాగర్, రాంప్రసాద్, వీరు,నాగు శ్రీను.. తదితరులు పాల్గొన్నారు.

### లోతుకుంట బస్తీలో
## పర్యటించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



అల్వాల్ సర్కిల్ సెప్టెంబర్ 16 (సాక్ష్యం న్యూస్) మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని అల్వాల్ డివిజన్ లోతుకుంట బస్తీలో టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ డి. ఈ. సుబ్బారెడ్డి, ఏ.డి. రామాచారి ల తో కలిసి అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి బస్తీలో పర్యటించి ఎన్నో రోజులుగా పెండింగ్ లో ఉన్న ఎలక్ట్రికల్ వైర్స్, ఎలక్ట్రికల్ స్తంభాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సాధ్యమైనంత తొందరగా ఎలక్ట్రికల్ వైర్లు, ఎలక్ట్రికల్ పోల్స్ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో నరేష్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు,హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలి

– ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ

– ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా





చండూరు సాక్ష్యం.. మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చండూరు ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో భవనాలు శిథిలావస్థలో చేరి కూలిపోతున్నాయని, వెంటనే సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. విద్యార్థులకు మూత్రశాలలు, మరుగుదొడ్లు సరిపడా లేవని నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. విద్యార్థులకు వెంటనే మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ హాస్టల్స్ లలో అద్దె భవనాలలో ఉంటున్నటువంటి వాటికి సొంత భవనాలు నిర్మించాలని, మూత్రశాలలు,,మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, తలుపులు,కిటికీలు రిపేరు చేయాలని, పెండింగ్లో ఉన్నటువంటి మిస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే తమ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్నారు. ఈ ధర్నాలో సంఘం మండల నాయకులు పల్లె రాజు, చరణ్, మహేష్, కిరణ్, మనీషా, సరిత, కల్పనా తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ భూమిలో
## మొక్కలు నాటిన ఆర్డీవో అశోక్ రెడ్డి



చిట్యాల సెప్టెంబర్16(సాక్ష్యం) చిట్యాల మండలం సుంకనపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో ఆక్రమణకు గురైన సర్వేనెంబర్ 20, 61 లో గల ప్రభుత్వ భూమిని నలగొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి పరిశీలించారు అనంతరము ఉపాధి హామీ కూలీల సహకారంతో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు ఐదు రోజులలో మొక్కలు నాటి పూర్తి చేయవలసిందిగా ఉపాధి హామీ సిబ్బందికి ఆదేశించారు ప్రభుత్వ భూమినీ ఎవరైనా ఆక్రమించుకుంటే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణా నాయక్, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

## దోపిడిని ఎండగట్టిన వీర వనిత చాకలి ఐలమ్మ

– సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 సాక్ష్యం న్యూస్ తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో సాకలి ఐలమ్మ నిర్వహించిన పాత్ర మహా అద్భుతం భూస్వాముల దోపిడీ విధానాలపై గలమెత్తి తిరుగుబాటు జండా ఎగరవేసిన విప్లవ నారీ చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా చాకలి ఐలమ్మ కు మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలో హమాలి వర్కర్స్ యూనియన్ స్టైండర్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆమెకి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ వ్యవసాయం చేసుకొని జీవిస్తున్న ఐలమ్మ కుటుంబం పై భూస్వాముల కన్ను పడింది. ఐలమ్మ పంట కోస్కరమ్మని భూస్వాములు తన గుండాలను ఐలమ్మ పై దాడికి తోలుతారు. ఆంధ్ర మహాసభ నాయకత్వంలో భూస్వాముల ఆగడాలను ఎదిరించి వారిని తరిమి కొట్టిన వీర వనిత ఐలమ్మ అన్నారు. గ్రామ %స్త్రజ% గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజల కోసం తన ఊపిరి ఉన్నంత కాలం పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో సంబంధంలేని బిజెపి ఆర్ఎస్ఎస్ లాంటి దుష్టశక్తులు ఇవ్వాలా మసిభూషి మారెడికాయ చేసే విధంగా వక్రీకరిస్తున్నారని వీరన్న ఎద్దేవ చేశారు. వాళ్ల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టాలని తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కొండ ఉప్పలయ్య సురబోయిన బిక్షం మరిపెడ స్ట్రీట్ వండర్స్ నాయకులు షేక్ జానీ మియా లూనావత్ రమేష్ ఫేక్ సైదులు జ్యోతి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థ నారి-సశక్త్ పరివార్ అభియాన్'

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (సాక్ష్యం న్యూస్ ) మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ రవి ఆధ్వర్యంలో 'స్వస్థ నారి–సశక్త్ పరివార్ అభియాన్'..అనే కార్యక్రమం పై వైద్య సిబ్బందికి అవగాహన కలిపించారు. ప్రధాని మోదీ పుట్టినరోజున 'స్వస్థ నారి–సశక్త్ పరివార్ అభియాన్'.. కేంద్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్య పరిరక్షణను మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలవంతం చేయడం అనే దృఢమైన లక్ష్యంతో 'స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్' ను రూపొందించింది.ఈ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 17న ఇందౌర్‌లో ప్రారంభించనున్నారు.ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అక్టోబరు 2 వరకు దేశ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించనున్నారు.రేపు మన మరిపెడ లో స్థానిక ఏమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్ ప్రారంభం చేస్తారని తెలిపారు.డాక్టర్ రవి మాట్లాడు తూ ప్రతి ఆరోగ్య కేంద్రం పరిధిలోఅవగాహన సదస్సులు కార్యక్రమంలో భాగంగా ఆయుష్మాన్ మందిరాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య శిబిరాలు, అలాగే అవగాహన సదస్సులు నిర్వహించబడి, ప్రజలకు మరింత చేరువగా ఆరోగ్య సేవలు అందజేయబడతాయి.ఆరోగ్య శిబిరాల్లో పొందిన సేవల వివరాలను ఆన్‌లైన్‌లో సమయానుసారంగా నమోదు చేయాలని సూచించారు. వైద్య శిబిరాల్లో ఏర్పాటు చేస్తారు.ప్రసూతి, చిన్న పిల్లలు, కంటి, ఈఎన్టీ, దంత, సైకియాట్రీ, డెర్మటాలజీ రంగాల్లో వైద్య సేవలు అందించబడతాయి.మహిళలకు హిమోగ్లోబిన్ స్థాయి, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, టీబీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. గర్భిణి మహిళలకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, చిన్నారులకు అవసరమైన టీకాలు అందజేస్తారు.రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.పౌష్టికాహారం ప్రాధాన్యతను గురించి ప్రజలకు అవగాహన కల్పించబడుతుంది.గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించి, పరీక్షల ఫలితాల ఆధారంగా కార్డులు జారీచేస్తారు.ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన కార్డులు జారీ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కమల, పి హెచ్ ఎన్ ఓ మంగమ్మ, సూపెర్వైసోర్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు, లక్ష్మి కుమారి, మాధవి, పల్లె దవాఖాన సిబ్బంది సిరి, ఝాన్సీ, సాయిశ్రీ, ఉపేంద్ర, సౌజన్య, తరిణి, ఏ ఎన్.ఎం.ఎస్ తదితరులు పాల్గొన్నారు





### కేంద్ర ప్రభుత్వం ఫ్లెక్సీ ఇండస్ట్రీ
## ముడి సరుకులపై జిఎస్టి పెంచడాన్ని వ్యతిరేకిస్తున్నాం

– జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు సముద్రాల సత్యనారాయణ



చౌటుప్పల్ సెప్టెంబర్ 16 (సాక్ష్యం) కేంద్ర ప్రభుత్వం ఫ్లెక్సీ ఇండస్ట్రీ ముడి సరుకులపై జిఎస్టి పెంచడాన్ని వ్యతిరేకిస్తు రెండు రోజులు బందు ప్రకటిస్తున్నామని జిల్లా ఫ్లెక్సీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సముద్రాల సత్యనారాయణ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఫ్లెక్సీ అసోసియేషన్ ఓనర్స్ ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా, మండల కేంద్రాలలో ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపులు రెండు రోజులు బంద్ పోస్టర్లను మంగళవారం సముద్రాల సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఫ్లెక్సీ ఇండస్ట్రీపై మెటీరియల్, కలర్స్, ముడి సరుకులపై జీఎస్టీ విపరీతంగా పెంచిందని దీనివల్ల మా జీవనం ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా ఖర్చులు, విద్యుత్ చార్జీలు కూడా విపరీతంగా పెరగడం, చేత ఫ్లెక్సీ ఇండస్ట్రీపై మోయలేని భారం పడుతుందని అన్నారు. ఈ రంగంపై ఆధారపడిన అనేక మందిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఆదేశానుసారంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఫ్లెక్సీ ప్రింటింగ్ అసోసియేషన్, చౌటుప్పల మున్సిపల్ ఫ్లెక్స్ ప్రింటర్ ఓనర్స్ ఏకాభిప్రాయంతో ఈ నెల 17, 18తేదీలలో ఫ్లెక్సీ షాపులు బంద్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బత్తిని రఘు, గౌరవ సలహాదారులు గోశిక రాజేందర్, బత్తిని మహేష్, సుర్వి శంకర్, సూరేపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదానీ సిమెంట్‌కు భూ కేటాయింపులు రద్దు చేయాలి

**సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్**

విశాఖపట్టణం,సెప్టెంబర్16(సాక్ష్యం): పెదగంట్యాడలో అదానీ గంగవరం గ్రైండింగ్ సిమెంట్ యూనిట్‌కు భూ కేటాయింపులు, అనుమతులు రద్దు చేయాలని, జనావాసాలకు దూరంగా పరిశ్రమలు ఏర్పాటు- చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేసారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, వి.క్రిష్ణారావులతో కలిసి సిఐటియు జిల్లా కార్యాలయంలో మంగళవారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గునాయుడు మాట్లాడుతూ ... విశాఖ జిల్లా పెదగంట్యాడ మండలం సర్వే నెంబరు 97పి, 98,99పి, 101పి లో సుమారు 20ఎకరాల భూమిని ఆదానీ మెస్సర్స్ అంబూజా సిమెంట్స్ లిమి-టె-డ్‌కు గంగవరం సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు-కు కట్టబెట్టడానికి కూటమి ప్రభుత్వం సిద్ధపడుతోంది. ఇందుకు అక్టోబరు 8న ప్రజాభిప్రాయసేకరణ చేపడుతున్నట్లు- ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రకటన విడుదల చేసింది. సాగరతీరం, స్టీల్‌ఎ÷-లాంట్, జనవాసాలకు మధ్య ఈ పరిశ్రమ ఏర్పాటు- వలన పెదగంట్యాడ, గాజువాక, గంగవరం ,మల్కాపురం పరిసర ప్రాంతాల్లో నివాసముంటు-న్న సుమారు 12 లక్షల మంది ప్రజల ఆరోగ్యాలకు, జీవరాసులకు హాని జరుగుతుంది. ఈ పరిశ్రమ వలన గాలి, నీరు, భూగర్భ జలాలు కలుషితమవుతాయి. శబ్ధ కాలుష్యం పెరుగుతుంది. భారీ వాహన రాకపోకలు పెరిగి ప్రమాదాలు పెరుగుతాయి. ప్రాణనష్టం అధికమవుతుంది. ఈ ప్రాంతం గుండా ప్రతిరోజు కొన్ని వేలమంది ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు ప్రయాణాలు సాగిస్తున్నారు. వీరికి రక్షణ వుండదు. ఈ పరిశ్రమకు కేటాయించదలచిన భూముల్లో వఅక్షాలు, కొన్ని రకాల వణ్యప్రాణులు కనుమరుగ వుతాయి. అదానీ ప్రయోజనాల కోసం 12 లక్షల మంది ప్రజలు, జీవరాసుల ప్రాణాలను ఫణంగా పెట్టడం అన్యాయం. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్లు వెంటనే జోక్యం చేసుకోవాలి. ఈ భూ కేటాయింపులు, అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదానీ గంగవరం సిమెంటు- గ్రైండింగ్ పరిశ్రమ ఏర్పాటు-వలన అదనపు కాలుష్యం తప్ప ఈ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమి లేదు. కేవలం 60 పర్మినెంటు-, 200మందికి కాంట్రాక్టు ఉపాధి మాత్రమే లభిస్తుంది.అది కూడా స్థానికులకు ఇస్తారన్న గ్యారంటీ-లేదు. అదానీ గంగవరం పోర్టు కాలుష్యం వలన ఇప్పటికే గంగవరం, గాజువాక, మల్కాపురం ప్రాంతాల ప్రజలు తీవ్ర రోగాల బారినపడుతున్నారు. ఇళ్లలోపలకు రసాయనాలు, దుమ్ము, పొదరు వచ్చి చేరుతున్నాయి. మహిళలకు గర్భస్రావాలవుతున్నాయి. వయస్సులతో నిమిత్తం లేకుండా అన్ని తరగతుల ప్రజలు రోగాల బారినపడి ఆసుపత్రుల పాలవుతున్నారు. దీనికి తోడు ఆదానీ సిమెంటు- పరిశ్రమ వస్తే ఈప్రాంత ప్రజల జీవితాలు మరింత దుర్భరమవుతాయి. అదానీకి తమ లాభాలు తప్ప ప్రజల ప్రయోజనాలు పట్టవని ఆచరణలో తేలిపోయింది. గంగవరం పోర్టు కాలుష్యంతో అపార్ట్‌మెంట్లు-, కాలనీల ప్రజలు, విద్యా సంస్థలు, వైద్య సంస్థలు నరకం చూస్తున్నారు. కాబట్టి 12 లక్షల మంది ప్రజలకు హానిచేసే అదానీ గంగవరం సిమెంట్ గ్రైండింగ్ యూనిట్‌కు ఎటు-వంటి అనుమతులు ఇవ్వరాదని, భూ కేటాయింపులు, ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. లేనిపక్షంలో ప్రజాందోళన తప్పదని హెచ్చరించారు. గాజువాక నియోజకవర్గం పెదగంట్యాడ, మల్కాపురం, గంగవరం ప్రజలు ఆందోళనకు సన్నద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## ప్రజాస్వామ్యవాదివి అయితే అసెంబ్లీకి రా

ప్రజా సమస్యలపై సభలో చర్చించు
జగన్‌కు మంత్రి ఆనం సవాల్

నెల్లూరు,సెప్టెంబర్16(సాక్ష్యం): జగన్ నిజంగా ప్రజాస్వామ్య వాది అవునా కాదా అన్నది తేల్చుకోవాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ నిజంగా ప్రజాస్వామ్య వాదివి, భారత రాజ్యాంగానికి కట్టుబడ్డ వ్యక్తివి అయితే ఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాలకు రావాలని సవాల్ విసిరారు. మంగళవారం నెల్లూరులో మీడియాతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడారు. జగన్ ఏమి అడిగినా సమాధానం చెప్పడానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, మంత్రులు అందరూ సిద్దంగా ఉన్నారని ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. వైసీపీ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోని సమస్యలను కూడా చెప్పుకునే పరిస్థితిలో వారు లేరని విమర్శించారు. 11 నియోజకవర్గాల్లో రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రజలని గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. జగన్‌కి ఓటు- వేసిన వాళ్లకి కూడా న్యాయం చేయడం లేదని విమర్శించారు. దిగజారుడు రాజకీయ వ్యవస్థకి జగన్ వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. ఆయనకి విచక్షణ, విజ్ఞానం, ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేదని చెప్పుకొచ్చారు. జగన్ రాజకీయాలకు సరిపోరని ఆక్షేపించారు. వైసీపీ ఎమ్మెల్యేలు అందరూ రాజీనామా చేయండి.. ఎన్నికలకి వెళ్దామని ఛాలెంజ్ చేశారు. అమ్మ పెట్టదు... అడుక్కుతిననివ్వదనే పరిస్థితిలో జగన్ ఉన్నారని సె-టైర్లు గుప్పించారు. జగన్‌కి బుర్ర పనిచేయడం లేదని దెప్పిపొడిచారు. జగన్‌కి కూడా బుర్ర ఉందనే అనుకోని ప్రజలు గెలిపించారని.. కానీ ఐదేళ్ల పాలన తర్వాత ఆయనకు బుర్ర, విజ్ఞానం రెండూ లేవని తేలిపోయిందని విమర్శించారు. రాజకీయ అవినీతిలో కూరుకుపోయిన వ్యక్తి జగన్ అని ఆరోపించారు. వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వంపై నోరు పారేసుకుంటే లాభం ఏముందని ప్రశ్నించారు. ఆత్మకూరులో ఓ పెద్ద మనిషి నోరు పారేసుకుంటు-న్నారని మండిపడ్డారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లలో ఆత్మకూరుకు ఏమి చేశారో ఆయన చెప్పాలని ఆనం రామనారాయణ రెడ్డి సవాల్ విసిరారు. ఆత్మకూరు గురించి మాట్లాడటానికి కూడా ఆయనకు సిగ్గుండాలని విమర్శించారు. రాజధాని విషయంలో బుర్ర, మతి చెడిపోయిన జగన్‌తో ఏమి మాట్లాడుతామని ఎద్దేవా చేశారు. ఆయనకు తలకాయలో మెదడు లేదు, ఆలోచన శక్తి అంతకన్నా లేదని విమర్శించారు. జగన్‌కి దోచుకోవడం, దాచుకోవడంలో అలవాటు- పడి మతి పోయిందని సె-టైర్లు గుప్పించారు. గతంలో అమరావతి రాజధాని విషయంలో జగన్ ఏమి చెప్పారో గుర్తు లేదా అని ఆనం రామనారాయణ రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

# రెండు నెలల్లో ఆన్‌లైన్‌లో వంద శాతం ఫైళ్లు

- **ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తెస్తాం**
- **రెవెన్యూ శాఖ పనితీరు పెరగాల్సిందే**
- **రెవెన్యూలో త్వరితగతిన టెక్నాలజీ ఇంటిగ్రేషన్ పూర్తి**
- **జనవరి నుంచి ఉధృతంగా స్వచ్ఛాంధ్రప్రదేశ్**
- **చేతివృత్తులు, కులవృత్తులకు ఇతోధిక ప్రోత్సాహం**
- **15శాతం వృద్ధిరేటును రాబట్టేలా చర్యలు**
- **గతేడాది 12.02శాతం వృద్ధి సాధించాం**
- **రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు**

అమరావతి,సెప్టెంబర్16(సాక్ష్యం): రెండు నెలల్లో వంద శాతం ఫైళ్లు ఆన్‌లైన్‌లో ఉండాల్సిందేనని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మ్యానిపులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తెస్తామన్నారు. :డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై రెండోరోజు కలెక్టర్ల సదస్సులో చంద్రబాబు సమీక్షించారు. ఎన్నిసార్లు చెబుతున్నా రెవెన్యూశాఖ సంతృప్త స్థాయిలో సేవలు అందించట్లేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ- ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తామన్నారు. నెక్స్ట్ జెన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు చంద్రబాబు సూచించారు. ఆర్టీజీ జిల్లా కేంద్రాలు అక్టోబర్ చివరి నాటికి సిద్ధమవుతాయని చెప్పారు. ఇకపోతే రాష్ట్రంలో జనవరి నుంచి వ్యర్థం అనేది ఎక్కడా కనిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో పైలట్



ప్రాజెక్టు చేపట్టినా..అది రాష్ట్రమంతా వర్తింపజేయాలని సూచించారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధప్రదేశ్‌ను ఉ ధృమంగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్ల నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు. కలెక్టర్ల సదస్సులో స్వచ్ఛాంధ్ర, అటవీ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపొందించాలని కోరారు. వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. చేతివృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా పైపులైన్లు పెట్టేలా ఎస్ఓపీ చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయతీలను తీర్చిదిద్దాలని ఆదేశించారు. స్వచ్ఛత అంటే.. శుభ్రత ఒక్కటే కాదు, ప్రజల ఆలోచన కూడా మారాలన్నారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 తేదీ వరకు స్వచ్ఛతాహీ సేవ చేపట్టాలని తెలిపారు. సర్క్యులర్




ఎకానమీ పాలసీలు జరగాలన్నారు. ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు- చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు ఉన్నా.. డ్రెయిన్లు సరిగ్గా లేవని మేజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.. రెవెన్యూలో టెక్నాలజీ ఇంటిగ్రేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ, భూములు, ఆదాయార్జన శాఖలపై కలెక్టర్ల సదస్సులో చర్చించారు. సింహాచల భూముల పంచ గ్రామాల సమస్యను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులు పెద్దమొత్తంలో పరిష్కారం అవుతాయని తెలిపారు పోలీసు, రెవెన్యూ విభాగానికి వచ్చిన ఫిర్యాదులో 70 శాతం మేర ఉ న్నాయని గుర్తుచేశారు. ఆర్ఓఆర్‌కు సంబంధించిన ఫిర్యాదులే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. గత పాలకుల తప్పులతో ఈ స్థాయిలో ఏపీలో రెవెన్యూ, భూ వివాదాల ఫిర్యాదులు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కొన్ని జిల్లాల్లో వృద్ధి చాలా బాగుంది.. కొన్ని జిల్లాల్లో వృద్ధి లేదని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఈ వృద్ధిపై అందరూ దృష్టి పెట్టాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. సీఐజీఆర్ 13.49శాతం వృద్ధి సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. కలెక్టర్ల సదస్సు ముగింపు సందర్భంగా సీఎం మాట్లాడారు. రాష్ట్రానికి ఏటా కావాల్సిన ఆదాయం రూ.76వేల కోట్లు-. గతేడాది 12.02శాతం వృద్ధి సాధించాం. దీర్ఘకాలం ప్రయోజనాల దృష్ట్యా పది సూత్రాలు తీసుకువచ్చాం. ఉపాధి కల్పనకు భవిష్యత్తులో చాలా ప్రాధాన్యం ఉంటు-ంది. రాష్ట్ర వృద్ధిరేటు- 15 శాతం సాధించాలి. శాంతిభద్రతలు బాగుంటేనే పెట్టుబడులు వస్తాయన్నారు. ఒక కుటుంబం.. ఒక వ్యాపారవేత్త నినాదం తీసుకున్నాం. నైపుణ్యం పోర్టల్ ద్వారా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఇస్తున్నాం. ఉపాధి కల్పనతో ఆదాయం సృష్టి జరుగుతుంది. మానవ వనరులను సమర్థంగా ఉపయోగించుకోవాలి. ఈ ఏడాది 35శాతం క్రైమ్ రేటు తగ్గాలి. జిల్లాల్లో పరిస్థితుల మేరకు కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలి. అన్ని కార్యాలయాల్లో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యం ఇవ్వాలి. రాయలసీమకు సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ వచ్చే అవకాశం ఉంది. అన్ని వాహనాలు ఎలక్ట్రిక్‌కు మారాల్సిన అవసరం ఉ ంది. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు- చేసుకుంటే విద్యుత్ భారం తగ్గుతుంది. సర్క్యులర్ ఎకానమీలో పోలీసు వ్యవస్థ భాగస్వామ్యం కావాలని సీఎం వివరించారు. డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్, ఎన్.ఎం.డీ ఫరూక్, సీఎస్, డీజీపీ సదస్సులో పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు రూ.8 వేల కోట్ల ప్రయోజనం

ఏ వస్తువుకు ఎంత పన్ను తగ్గిందన్న అంశాలపై ప్రకటన
జీఎస్టీ పన్నుల తగ్గింపుపై నెల రోజుల పాటు అవగాహన

అమరావతి,సెప్టెంబర్16(సాక్ష్యం): జీఎస్టీ 2.0 సంస్కరణలతో రాష్ట్ర ప్రజలకు రూ.8 వేల కోట్ల మేర ప్రయోజనం ప్రతీ ఏడాది కలుగుతుందని సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పన్నుల తగ్గింపుపై తగ్గింపు ప్రయోజనాలపై నెల రోజుల పాటు- అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. సెప్టెంబరు 22వ తేదీ నుంచి అక్టోబరు 22వ తేదీ వరకూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని



ఈ నెల 19వ తేదీన నోటిఫికేషన్లను జారీ చేసేలా కార్యాచరణ రూపొందించామని తెలిపారు.రెండోరోజు కలెక్టర్ల సదస్సులో ఈ మేరకు వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా జీఎస్టీ తగ్గింపులు, అమలుపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. గ్రామస్థాయి వరకూ ఏ వస్తువుకు ఎంత పన్ను తగ్గిందన్న అంశాలను ప్రజలకు తెలిసేలా ఓ ప్రకటన జారీ చేస్తామని వివరించారు. జీవిత భీమా, ఆరోగ్య భీమాపై ఇప్పుడు జీఎస్టీ లేదని స్పష్టం చేశారు. యూనివర్సల్ హెల్త్ కార్డుపై ఏ మేరకు ప్రయోజనం కలుగుతుందో అంచనా వేయాలని సూచించారు. జీఎస్టీ పన్నుల తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొనేలా కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. జిల్లాల నుంచి జీఎస్టీ, పన్ను ఆదాయాలు ఎలా ఉన్నాయన్న విషయంపై కూడా పర్యవేక్షణ చేయాలని సూచించారు. మైనింగ్ ఆదాయంలో ఏ జిల్లాలు వెనుకంజలో ఉ న్నాయో అంచనా వేస్తామని చెప్పుకొచ్చారు. జిల్లాల వారీగా మైనింగ్ ఆదాయం పెరగాలని మార్గనిర్దేశర చేశారు. ఉచిత ఇసుక విధానంలో ప్రజల్లో సంతృప్తి స్థాయి రావాలని పేర్కొన్నారు. రూ.1000 కోట్ల రెవెన్యూను ప్రభుత్వం కోల్పోయి ప్రజలకు ఉ చిత ఇసుక అందిస్తోందని వెల్లడించారు. ఇలాంటి అంశాల్లో ప్రజలు సంతృప్తి చెందేలా అధికారుల పనితీరు ఉండాలని . సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సేవలకు రేటింగ్స్ ఇస్తామని తెలిపారు. కలెక్టర్ల నుంచి సెక్రటరీలు రిపోర్టులు కోరవద్దని ఆదేశించారు. క్షేత్రస్థాయి సమాచారాన్ని ఆర్టీజీఎస్ నుంచి తీసుకోవాలని సూచించారు. యువ ఐఏఎస్‌ల సేవలను వాడుకుంటామని చెప్పుకొచ్చారు. టె-క్నాలజీ వినియోగంపై మంత్రులు, అధికారులు కలెక్టర్లకు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఆర్టీజీ జిల్లా కేంద్రాలు నవంబర్ నుంచి అందుబాటులోకి వస్తాయని వివరించారు. అలాగే, క్వాంటం భవనాల డిజైన్లపై కలెక్టర్ల అభిప్రాయం కోరారు సీఎం చంద్రబాబు.ఎర్రచందనంపై కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఎర్రచందనంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నామని అన్నారు. దాని విలువ లక్షల కోట్లు- అని భావించామని... అయితే మీరు దాన్ని నార్మలైజ్ చేశారని చెప్పుకొచ్చారు. ఎర్రచందనంపై ఇప్పటి-కై-నా అధికారులు కచ్చితమైన ఎ÷-లానింగ్ చేయాలని ఆదేశించారు. ఎర్రచందనం అమ్మకం ద్వారా ఆదాయం రావాలని సూచించారు. ఎందుకు ఇంత గట్టిగా చెబుతున్నానంటే ఎర్రచందనం యూనిక్ అని.. కేవలం శేషాచలం కొండల్లో మాత్రమే ఉంటుందని.. అదే సమయంలో డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.


## దేశ రాజకీయాల్లో 1983వ సంవత్సరం ఓ సంచలనం

అమరావతి,సెప్టెంబరు16(సాక్ష్యం): దేశ రాజకీయాల్లో 1983వ సంవత్సరం ఒక సంచలనమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశంతో కొత్త చరిత్ర సృష్టించారని అన్నారు. గవర్నర్ రామ్‌లాల్ చర్యను దేశమంతా తిప్పికొట్టిందని అన్నారు. ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ- ఆధ్వర్యంలో రూపొందించిన 'సజీవ చరిత్ర' పుస్తకాన్ని విజయవాడ పోరంకిలోని మురళీ రిసార్ట్సులో ఏర్పాటు- చేసి కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, రాష్ట్ర స్పీకర్ అయ్యన్నపాత్రుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సజీవ చరిత్ర పుస్తకం ద్వారా 1984లో చోటు- చేసుకున్న వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. మూడున్నర దశాబ్దాలపాటు- కాంగ్రెస్ పాలనకు 1983 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు ఒక గుణపాఠమని చెప్పారు. 161 మంది ఎమ్మెల్యేలతో అప్పటికప్పుడు రామకృష్ణ స్టూడియోకి వెళ్లి క్యాంప్ పెట్టామని గుర్తుచేశారు. అప్పట్లో 18 నెలలకి ఒక ప్రభుత్వం మారేది.. మహా పోరాటంలో గెలిచింది ఒక్క ఎన్టీ రామారావు మాత్రమే అని తెలిపారు. ప్రజాస్వామ్యానికి జరిగిన ద్రోహంపై ప్రజలు తిరగబడ్డారన్నారు. ఇంద్రసేనారెడ్డి అప్పట్లో ఎమ్మెల్యేలు తీసుకురావడంలో చాలా కీలకపాత్ర పోషించారని ప్రశంసించారు. దేశంలో నాయకులందరినీ ఒక తాటి మీదకు తీసుకొచ్చేందుకు వెంకయ్యనాయుడు ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. ఆ రోజు గవర్నర్ రామ్ లాల్ ఏకపక్షంగా వ్యవహరించారని చెప్పారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చారన్నారు. దేశంలో తమకు ఎవరూ ఆశ్రయం ఇవ్వకపోతే రామకృష్ణ హెగ్డే ఒక్కరే కర్ణాటకలో ఆశ్రయం ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే చాలామంది తిరిగి ఇంటికి వెళ్లిన పరిస్థితి ఉ ందని గుర్తుచేశారు. ఎన్టీఆర్‌కు భారత రత్న ఇచ్చేవరకు పోరాటం చేస్తామని.. కచ్చితంగా సాధిస్తామని స్పష్టం చేశారు. ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం అని చెప్పిన ఏ-కై-క వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. నదులు అనుసంధానానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని, ఇప్పుడు దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం అమలవుతోందని చెప్పారు. ఎన్టీఆర్ చేసిన ప్రతి ఒక్క సంక్షేమ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు.

# పేదరిక నిర్మూలన లక్ష్యంగా పి-4 కార్యక్రమం

బంగారు కుటుంబాలను దత్తత తీసుని అభివృద్ధి చేయాలి: జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్

విజయనగరం,సెప్టెంబర్16(సాక్ష్యం): పేదరిక నిర్మూలనే పి4 కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ స్పష్టం చేశారు. మార్గదర్శులు బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని, వారిని పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చేవిధంగా కృషి చేయాలని కోరారు. పి4 కార్యక్రమం, బంగారు కుటు-ంబాలు, మార్గదర్శుల పాత్రపై, సచివాలయ సిబ్బంది నుంచి ఎంపిక చేసిన ఎంఓటిలు, టిఓటిలకు కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ పి4 కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. రాష్ట్రంలో సున్నా పేదరికమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రూపొందించారని వివరించారు. మార్గదర్శులు పేద కుటు-ంబాలను వ్యక్తిగతంగా దత్తత తీసుకొని, పేదరికం నుంచి వారు శాశ్వతంగా బయట పడేవిధంగా చైతన్య పరచడం, అవసరమైన విద్య, ఇతరత్రా సహకారాన్ని అందించడం చేయాల్సి ఉంటు-ందన్నారు. పి4 కార్యక్రమంలో సచివాలయ సిబ్బందిది కీలక పాత్ర అని, బంగారు కుటు-



ంబాలకు, మార్గదర్శులకు మధ్య వారు వారధి వంటివారని జెసి పేర్కొన్నారు. పేదరిక నిర్మూలనలో ప్రజల్ని భాగస్వాములను చేస్తూ, దేశంలోనే మొట్టమొదటిసారిగా అమలు జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని చిత్తశు ద్ధితో అమలు చేసి విజయవంతం చేయాలని జెసి పిలుపునిచ్చారు. జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి పి.బాలాజీ మాట్లాడుతూ, సచివాలయ సిబ్బంది నుంచి మండలానికి ఇద్దరు మాష్టర్ ఆఫ్ -టైనీలను, 12 మంది టిఓటిలను ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. పి4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటు-ంబాల అవసరాలను గుర్తించి, వాటిని మార్గదర్శుల ద్వారా తీర్చేందుకు అవసరమైన సూచనలను అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం కోసం రూపొందించిన ప్రత్యేక యాప్‌పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అత్యంత పారదర్శకంగా ఈ కార్యక్రమం అమలు జరుగుతుందని, ఉత్తమ పనితీరు చూపిన వారికి, మార్గదర్శులకు అవార్డులను కూడా అందిస్తామని సిపిఓ వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యప్రణాళికా శాఖ డిప్యూటీ- డైరెక్టర్ రాజశేఖర్, స్వర్ణాంధ్ర పి4 కార్యక్రమం కన్సల్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతిలో చేనేతకళలు ప్రధానమైనవి







**హైదరాబాద్, సెప్టెంబర్ 16(సాక్షం):** భారతీయ సంస్కృతిలో చేనేతకళలు ప్రధానమైనవని, కళాత్మక నైపుణ్యానికి, నాణ్యమైన పట్టు ఉత్పత్తులకు వేదికగా ఇండియన్ సిల్క్ గ్యాలరీ నిలుస్తుందని తెలంగాణా హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ అన్నారు. మంగళవారం శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటుచేసిన సిల్క్ ఎగ్జిబిషన్ ను ఆమె నగర సోషలైట్, ఎంటర్పెనుర్ శైలజ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. చేనేతకళాకారుల ఉత్పత్తులను తిలకించి వారిని అభినందించారు. తెలంగాణా చేనేతకారులకు పొదుపు, భీమాతో పాటు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ను చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. ఇండియన్ సిల్క్ గ్యాలరీలో నాణ్యమైన పట్టు. కాటన్ వస్త్రాలు లభిస్తాయని, దేశంలోని అన్నిప్రాంతాల చేనేతకారులకు ఒకచోట చేర్చి వారి ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందింస్తున్న నిర్వాహకులు శ్రీనివాసరావు, వినయ్ కుమార్ ప్రశంశించారు. మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ సహకారంతో చేనేతకారుల ఉత్పత్తులను ఈ ఎగ్జిబిషన్ లో వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని, దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను సుమారు 80స్టాల్స్లో ఏర్పాటుచేశామని సిల్క్ ఇండియా సీఈఓ వినయ్ కుమార్ తెలిపారు. రానున్న దసరా, దీపావళి శుభకార్యాలకు అనువుగా పోచంపల్లి, మదనపల్లి, గద్వాల, వెంకటగిరి, చెందేరి, ఇక్కత్, నానాయణపేట్, బెనారస్, కొలకతాతో పాటు పలు నగరాలకు చెందిన విభిన్నమైన, అరుదైన చీరలను స్టాల్స్ ఏర్పాటుచేశామని, ఈనెల 23వరకూ ఈ ఎగ్జిబిషన్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎడ్యుకేషన్ కన్సల్టెంట్ ఇంద్ర గుమ్మళ్ళ, ఇండియా సిల్క్ గ్యాలరీ సిబ్బంది పాల్గొన్నారు..

# మెడికవర్ హాస్పిటల్స్ - సికింద్రాబాద్‌లో 300 పడకల ఆధునిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం



**హైదరాబాద్, సెప్టెంబర్ 16(సాక్షం):** యూరప్‌లోని అతిపెద్ద హెల్త్‌కేర్ గ్రూపులలో ఒకటి గా ప్రపంచవ్యాప్తంగా 12 దేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తూ అత్యంత గౌరవనీయమైన హెల్త్‌కేర్ బ్రాండ్ గా గుర్తింపు పొందటంతో పాటుగా హాస్పిటల్స్ తో భారతదేశంలో ప్రముఖ హాస్పిటల్స్ చైన్ గా గుర్తింపు పొందిన మెడికవర్ హాస్పిటల్స్ ఇప్పుడు నగర వాసుల కోసం తమ 24 వ హాస్పిటల్ 300 పడకల వైద్య సేవలను సికింద్రాబాద్ కి విస్తరించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర బొగ్గు గనుల శాఖామాత్యులుశ్రీ జి. కిషన్ రెడ్డి గారు, కేంద్ర హోమ్ వ్యవహారాల శాఖామాత్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారు, తెలంగాణ ఆరోగ్యశాఖ %డ% కుటుంబ సంక్షేమ %డ% సైన్స్ %డ% టెక్నాలజీ శ్రీ దామోదర రాజనరసింహ గారు, శ్రీ పొన్నం ప్రభాకర్ గారు, తెలంగాణ రాష్ట్ర రవాణా %డ% బీసీ సంక్షేమ శాఖ మంత్రి, జీహెచ్ఎంసీ మేయర్ శ్రీమతి గద్వాల విజయలక్ష్మి గారు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ గారు, సికింద్రాబాద్ ఎమ్మెల్యే శ్రీ టి. పద్మారావు గారు, కార్పొరేటర్లు శ్రీమతి కూర్మ హేమలత గారు, శ్రీమతి కొంతం దీపికా గారు, శ్రీమతి చీర సుచిత్ర శ్రీకాంత్ గారు పాల్గొన్నారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ "ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో, మెడికవర్ హాస్పిటల్స్ సికింద్రాబాద్‌లో తమ 24 వ నూతన ఆస్పత్రిని ప్రారంభించడం చాల అభినందనీయం.ప్రజలందరికీ ప్రాథమిక వైద్యం నుంచి అత్యాధునిక చికిత్సల వరకు సమానంగా అందించాలని అన్నారు.అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించిన ఈ యొక్క ముల్టీస్పెషాలిటీ ఆస్పత్రి మరియు అత్యాధునిక వైద్య పరికరాలు, నిష్ణాతులైన వైద్య బృందం కలిగిన ఈ హాస్పిటల్ రోగులకు నాణ్యమైన చికిత్స అందించాలని అన్నారు.

శ్రీ బండి సంజయ్ కుమార్ గారు మాట్లాడుతూ "సాధారణ ప్రజలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన చికిత్స పొందగలిగే అవకాశం కల్పించడం ఎంతో గొప్ప విషయం. మెడికవర్ వైద్యులు సేవా దృక్పథంతో పని చేసి, సమాజంలో విశ్వాసాన్ని పెంచుతారని నాకు నమ్మకం ఉంది అని అన్నారు

శ్రీ పొన్నం ప్రభాకర్ గారు మాట్లాడుతూ "ప్రజలకు చేరువలో ఉండే ఆసుపత్రులు మాత్రమే నిజమైన ప్రజాసేవ చేస్తాయి. మెడికవర్ ఈ కొత్త భవనం ద్వారా నాణ్యమైన వైద్యసేవలు అందించడానికి సిద్ధంగా ఉండటం అభినందనీయం. ఇది రోగులలో విశ్వాసం కలిగించే కేంద్రంగా నిలుస్తుంది అని అన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి అనిల్ కృష్ణ గారు మాట్లాడుతూ భారత దేశంలో అగ్రగామి మల్టీనేషనల్ హాస్పిటల్ చైన్ గా ప్రస్తుతం 24 హాస్పిటల్స్ ని మేము ప్రారంభిస్తున్నందుకు సంతోషిస్తున్నాము. ప్రతి సంవత్సరం లక్షలాదిమందికి ఖచ్చితమైన వైద్య సేవలను అందిస్తున్నాము. రోగి కేంద్రీకృత ఆరోగ్య సంరక్షణ పరంగా అత్యున్నత ప్రమాణాలను అనుసరించే మెడికవర్ హాస్పిటల్స్ అందుబాటు ధరల్లో ఖచ్చితమైన చికిత్సను అందించటంలో దేశవ్యాప్తంగా తన ప్రత్యేకతను నిలుపుకుంది. అత్యాధునిక సాంకేతికత తో అత్యున్నత నైపుణ్యం మిళితం చేసి ఇక్కడ అందించే వైద్య సేవలు ఎంతోమందికి నూతన జీవితాన్ని అందిస్తాయి. అత్యంత నిష్ణాతులైన 40 మందికి పైగా డాక్టర్ల తో పాటుగా ప్రపంచస్థాయి సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయి అని అన్నారు. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,తెలంగాణా తో పాటుగా మహారాష్ట్ర, కర్ణాటక లలో కూడా మెడికవర్ కార్యకలాపాలు నిర్వహిస్తుందని త్వరలోనే మరిన్ని రాష్ట్రాలకు విస్తరించనున్నాం" అని అన్నారు.

# క్రైస్తవులందరూ ఐక్యతతో సమాజంలో తమ అభివృద్ధిని సాధించుకోవాలి

## – తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్







**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 16(సాక్షం):** క్రైస్తవులందరూ ఐక్యతగా ఉండి సమాజంలో తమ అభివృద్ధిని సాధించుకోవాలని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్ సూచించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ వనపర్తి జిల్లాను సందర్శించారు. జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ.డి. ఓ.సి సమావేశ మందిరంలో జిల్లాలోని పాస్టర్లు, క్రిస్టియన్ మత పెద్దలతో నిర్వహించిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో క్రిస్టియన్ మతస్తులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని పరిష్కరించుకునే అంశాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సెక్యులర్ ప్రభుత్వం నడుస్తుందని, అన్ని కులాలను సమానంగా ఆదరిస్తూ, అన్నీ కులాలు, మతాల అభివృద్ధికి కృషి చేస్తున్నందున జిల్లాలోని క్రైస్తవ సోదరులు అందరూ సమిష్టిగా ఐక్యమత్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందిస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్రైస్తవులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రైస్తవులకు వెంకటాపూర్ గ్రామంలో చర్చి నిర్మాణానికి అనుమతి ఇవ్వడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అక్కడ ప్రార్థనా స్థలం నిర్మించుకోవడానికి అనుమతులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. జిల్లాలోని మండలాలు, గ్రామాల్లో క్రైస్తవుల సమాధులకు స్థలం కేటాయించాలని కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పరంగా క్రైస్తవులకు అందాల్సిన అన్ని అభివృద్ధి, సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ క్రైస్తవులకు బి.సి.(సి) కుల ధృవీకరణ పత్రం జారీ విషయంలో సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్రైస్తవులకు వనపర్తి పట్టణంలో ఇప్పటికే సమాధుల కొరకు 2 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని దానికి ప్రహరీ నిర్మించుకునేందుకు రూ.30 లక్షల నిధులు సైతం మంజూరు చేసినట్లు తెలిపారు. అట్టి స్థలంలో గుట్టలు, రాళ్ళు ఉన్నాయని అంటున్నందున దానిని కొంతవరకు చదును చేయించి మౌలిక వసతులు కల్పించేందుకు ఇప్పటికే కేటాయించిన రూ. 30 లక్షల నిధులకు అదనంగా మరిన్ని నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికే అమడబాకుల తండాలో క్రైస్తవ ప్రార్థనా మందిరానికి అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. వెంకటాపూర్ గ్రామంలో చర్చి నిర్మాణానికి ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలోని క్రైస్తవ ప్రార్థనా స్థలాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్రిస్టియన్ మైనార్టీ మహిళలకు ఇప్పటికే జిల్లాలో ఉచితంగా కుట్టు మిషన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ద్వారా మైనార్టీలకు అమలు చేసే అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను జిల్లాలో పారదర్శకంగా అర్హులైన వారికి అందేవిధంగా చూస్తామని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్లు తమ సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. భారత దేశంలో క్రైస్తవులు అణచివేతకు గురి అవుతున్నారని, ఇటు ఎస్సీ సర్టిఫికెట్ దొరకక అటు బి.సి. (సి) సర్టిఫికెట్ దొరకక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో క్రైస్తవ ప్రార్థనా మందిరాలు నిర్మించుకోవడానికి ఇతర మతస్తులు అడ్డుపడుతున్నారని అదే విధంగా ప్రభుత్వ పరంగాను చర్చిల నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం లేదన్నారు. తమ స్వంత ఇళ్లలోనే చర్చిగా చేసుకొని సువార్తలు చెప్పుకుందామనుకుంటే కూడా అభ్యంతరాలు తెలుపుతున్నారని చైర్మన్ దృష్టికి తెచ్చారు. సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా చాలా వివక్షకు గురవుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో మండలంలో చర్చి నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలకు కేటాయించాలని, ప్రతి గ్రామంలో సమాధుల కొరకు స్థలం కేటాయించాలని వాటికి ప్రహరీలు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రతి మండల కేంద్రంలో పట్టణ కేంద్రంలో క్రిస్టియన్ సామాజిక భవనం మంజూరు చేయాలని కోరారు. మైనారిటీ ముస్లింలకు హజ్ యాత్రకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం చేస్తున్నట్లే క్రైస్తవులకు జెరూసలేం యాత్రకు వెళ్ళేందుకు ఆర్థిక సహాయం ప్రభుత్వం ద్వారా అందజేయాలని కోరారు. క్రైస్తవులు తమ ఇళ్ళలో ప్రార్థన చేసుకునే హక్కును కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అఫ్జలుద్దీన్, జిల్లాలోని పాస్టర్లు, క్రిస్టియన్ మత పెద్దలు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన

- భర్త పై వేడి నూనె పోసిన భార్య - చికిత్స పొందుతూ మరణించిన వెంకటేష్




**గద్వాల సెప్టెంబర్ 16(సాక్ష్యం):**కుటుంబ తగాదాలే కారణం మల్దకల్ ఎస్సై దినకర్ తెలిపిన విరాళ ప్రకారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం,మల్లెందొడ్డి గ్రామంలో నిద్రిస్తున్న భర్త వెంకటేష్ పై వేడినూనే పోసిన భార్య పద్మ.గత 8 సంవత్సరాల క్రితం వెంకటేశ్ పద్మలకి వివాహం జరిగింది వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు వివాహం అనంతరం భార్య,భర్తలు తరుచుగా గొడవ పడేవారని అందులో భాగంగా ఈ నెల 11వ తేది ఉదయం 5గంటల సమయంలో నిద్రిస్తున్న భర్త వెంకటేష్ పై భార్య పద్మ వేడి నూనె పోసింది వెంకటేష్ కు తీవ్ర గాయాలు కాగ గద్వాల ఆసుపత్రి తరలించగా పరిస్థితి విషమించడంతో డాక్టర్లు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు.అక్కడ చికిత్స పొందుతు సోమవారం సాయంత్రం వెంకటేష్ మరణించడం జరిగింది.ఈనెల 11వ తేదిన సంఘటన జరిగిన రోజు భార్య పద్మను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం పద్మను రిమాండ్ కు తరలించడం జరిగిందని మల్దకల్ ఎస్ఐ నందికర్ తెలిపారు.

# టీపీసీసీ అధ్యక్షుడుని సన్మానించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర సెప్టెంబర్ 16(సాక్ష్యం):**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీటీ పిసిసి అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ మహేష్ కుమార్ గౌడ్ పదవి బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారము హైదరాబాదులో స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పిసిసి అధ్యక్షులు కి బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మన్నెంకొండ దైవ సన్నిధిలో ఘనంగా అగ్నిగుడం




**దేవరకద్ర సెప్టెంబర్ 16(సాక్ష్యం):** తెలంగాణ రాష్ట్రంలో పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్నెంకొండ దైవ సన్నిధిలో ఉన్న వీరభద్ర స్వామి ఆలయం వద్ద మంగళవారం తెల్లవారుజామున అగ్నిగుండం కార్యక్రమం ఘనంగా జరిగింది. వీరభద్ర స్వామికి అర్చకులు నాగరాజు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పూలమాలతో ఘనంగా అలంకరణ చేశారు. తదుపరి వీరభద్ర స్వామి చిత్రపటాన్ని మంగళ వాయిద్యాలతో ఆలయ ప్రాంగణం వద్దకు తీసుకొని వచ్చి అక్కడ నందికొల సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరము అగ్ని గుండం కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు నిప్పులో నడుచుకుంటూ ఖడ్గాలు చదువుతూ ముందుకు వెళ్లారు. ఓం నమశ్శివాయ హర శంభో శివ శంకర అంటూ భక్తులు అగ్నిగుండ కార్యక్రమంలో పాల్గొన్నారు. అగ్నిగుండం కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల సందడితో ఆలయ ప్రాంగణం మొత్తం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది వారు పాల్గొన్నారు.

# నలుగురు విద్యార్థులపై 30 మంది విద్యార్థులు దాడి



**దేవరకద్ర సెప్టెంబర్ 16(సాక్ష్యం):**నలుగురు విద్యార్థులపై ఏకంగా 30 మంది విద్యార్థులు దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన దేవరకద్ర మండల కేంద్రంలోని చిన్నచింతకుంట మండల కేంద్రానికి సంబంధించిన మహాత్మ జ్యోతి బా పూలే సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఆదివారం అర్ధ రాత్రి జరిగింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. 9వ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు ఉపాధ్యాయులకు తోటి విద్యార్థులు కొంతమంది విద్యార్థులకు చెడు అలవాట్లు ఉన్నాయని సమాచారం అందించార నే అక్కసుతో అదే తరగతికి చెందిన 30 మంది విద్యార్థులు ఆ నలుగురి విద్యార్థులపై ఆదివారం అర్ధరాత్రి దాడి చేశారు. ఆ నలుగురు విద్యార్థులను 30 మంది విద్యార్థులు వేగంగా పాఠశాల తరగతి గదులు మూసి వారిని వీవ క్షణ రహితంగా దాడి చేసి కొట్టడం జరిగింది. ఈ విషయము బయటకు ఎక్కడైనా చెప్తే ఇంకా ఎక్కువ కొట్టడం జరుగుతుందని విద్యార్థులు వారిని బెదిరించారు. తీవ్రంగా గాయపడిన విద్యార్థులు కూడా ఎవరికి చెప్పకుండా దాచిపెట్టారు. చివరకు పాఠశాలలో పనిచేస్తున్న వంట మనిషికి సమాచారం అందడంతో ఈ విషయం గురించి ప్రిన్సిపల్ కు సమాచారం అందించారు. ఈ దాడి గురించి ఆ నలుగురు విద్యార్థులను ప్రిన్సిపాల్ అడగగా పూర్తి వివరాలు వారికి చెప్పడం జరిగింది. ఈ విషయాన్ని పై అధికారులకు సమాచారం అందించడం జరిగిందని నలుగురిపై దాడి చేసిన 30 మందివిద్యార్థులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రిన్సిపాల్ మంగళవారం తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది కూడా అక్కడ జరిగిన సంఘటన వివరాలను తెలుసుకొని ఇక ముందు అలా జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ ను కోరారు.

# చురుకుగా సాగుతున్న కోర్టు భవన నిర్మాణం పనులు



**దేవరకద్ర సెప్టెంబర్ 16(సాక్ష్యం):** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా మంజూరైన కోర్టు భవన నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్నాయి. దసరా పండుగ వరకు ఈ నిర్మాణం పనులు పూర్తయ్యే విధంగా అధికారులు కూడా చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. కాంట్రాక్టర్ కూడా దగ్గర ఉండి నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేసినందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. మొత్తం మీద కోర్టు భవన నిర్మాణ పనులు చకచగా సాగుతున్నాయి.

## ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోండి

- గత పాలకుల తప్పిదంతో ఇల్లు కోల్పోయాను
- మండల, గ్రామ అధికారులు మా పేరు తొలగించారు
- గద్వాల ఎమ్మెల్యే మా మీద దయ చూపాలి
- ధరూర్ మండలవాసి తిప్పన్న ఆవేదన
- కలెక్టరేట్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న బాధితుడు
- ఐదు నెలలు గడిచినా కరువైన స్పందన

**గద్వాల సెప్టెంబర్ 16(సాక్ష్యం):** కలెక్టర్ గారూ, ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారూ.. నాకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించి న్యాయం చేయండి అంటూ జోగులంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం అల్వలపాడు గ్రామానికి చెందిన కెపీ తిప్పన్న వేడుకుంటున్నాడు. తిప్పన్నకు అల్వాల్ పాడు గ్రామంలో పూరి గుడిసెలో కుటుంబ సభ్యులతో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు తిప్పన్న మాట్లాడుతూ, నాకు గత ప్రభుత్వంలో ఇల్లు రాలేదు.ఈ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు లిస్టులో మా పేరు వచ్చింది అయితే ఇల్లు కట్టుకుందాం అనే సంతోషించేలోపే తన ఆశలు ఆవిరయ్యాయని తెలిసి వాఎదన చెందాడు. లిస్టులో ఉన్నటువంటి తన పేరును మండల అధికారి, గ్రామ అధికారి తొలగించడం జరిగిందని తెలుసుకున్న తిప్పన్న.. లిస్టులో నుండి మా పేరు ఎందుకు తొలగించారని ఎంపీడీవోని, గ్రామ సెక్రెటరీని నిలదీయగా గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మీకు ఇల్లు మంజూరు అయిందని.. మంజూరు కావడమే కాకుండా 41800 కూడా బిల్లులు తీసుకున్నట్లు యాప్ లో చూపిస్తుందని తెలిపారు. కాబట్టి మీ పేరు తొలగించడం జరిగిందని వారు తెలపడంతో తీవ్ర నిరాశకు గురయ్యాడు. నాకు ఇల్లు లేదు నాకు ఎలాగైనా మంజూరు చేయండని అధికారులను ప్రాధేయపడగా.. మా చేతిలో ఏమి లేదని, మేము ఏమి చేయలేమని కలెక్టర్ తోనే మాట్లాడుకో అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. అదే విషయమై గద్వాల జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ ను మే 5న కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై తిప్పన్న మాట్లాడుతూ.. నాకు ఈ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు లిస్టులో పేరు రావడం జరిగింది ఆ పేరును అధికారులు తొలగించినారని తొలగించడమే కాకుండా గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మీకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయింది ఇందిరమ్మ ఇల్లు ద్వారా బిల్లు కూడా మీరు తీసుకున్నారని తెలుపుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో గాని ఎప్పుడు కూడా మేము ఇల్లు కావాలని అప్లికేషన్ చేయలేదు. అప్లికేషన్ చేయందే ఏవిధంగా నేను బిల్లు తీసుకున్నట్టు వస్తుందని అన్నారు. గత పాలకులు గ్రామ సర్పంచ్ గాని, గ్రామ సెక్రెటరీ గాని, మండల అధికారులు గాని నేను ఇల్లు కట్టకున్న కూడా కట్టినట్టు పత్రాలు సృష్టించి నాఇంటి మీద బిల్లు తీసుకున్నారని బాధను వెలిబుచ్చారు. గత పాలకులు ఎవరు తప్పిదం చేసినారో మాకైతే తెలియదు గానీ నేను నా ఇంటి మీద బిల్లు తీసుకున్నామని అన్యాయంగా మాకు తెలియకుండానే మా ఇంటి మీద బిల్లు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఒకవేళ నేను మా గ్రామంలో పునాది వేసి బేస్ మెంట్ కట్టి బిల్లు తీసుకున్నట్టయితే నాకు ఇందిరమ్మ ఇల్లు అవసరం లేదు కదా అని ఆవేదన వ్యక్తం చేశారు. అలా బిల్లు తీసుకుని ఉంటే నేను ఎందుకు మీ దగ్గరికి వచ్చేవాని అని తెలిపారు. అయితే కలెక్టర్ వెంటనే స్పందించి అధికారులను పంపించి ఎంక్వయిరీ చేయిస్తానని చెప్పడం జరిగిందని అన్నారు. కానీ ఇంతవరకు ఎలాంటి స్పందన రాలేదని తన బాధను వెలిబుచ్చారు. కలెక్టర్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నాకు ఇందిరమ్మ ఇల్లు విషయంలో న్యాయం చేసి నా కుటుంబానికి అండగా నిలబడాలని వేడుకుంటున్నానని తెలిపారు.

# అసలే ఇల్లు కట్టలేదు..కట్టని ఇల్లుకు బిల్లు మంజూరి

- లబ్దిదారుని పేరుతో 41,800 స్వాహా - లబోదిబోమంటున్న లబ్ధిదారులు




**గద్వాల సెప్టెంబర్ 16(సాక్ష్యం):** కట్టని ఇంటికి లబ్ధిదారుని పేరుమీద గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 41,800 రూపాయలు ఇందిరమ్మ బిల్లు స్వాహా చేసిన తతంగం జోగులాంబ గద్వాల జిల్లాలో చోటుచేసుకుంది. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం అల్వాల పాడుకు చెందిన కేపి తిప్పన తండ్రి కెపి గొర్ల నర్సన్న అనే వ్యక్తి పేరుమీద ఇందిరమ్మ ఇల్లు మంజూరి అయినట్టు రికార్డులుచూపిస్తున్నాయిఅసలు గమ్మత్తు ఏమిటంటే తిప్పన్నకు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు మంజూరై 41,800 రూపాయలు డ్రా చేసినట్లు రికార్డుల్లో చూపిస్తున్నా అసలు తిప్పన్న ఇల్లే కట్టుకోలేదు ఇప్పటికీ రేకుల గుడిసెలోనే కాపురం చేస్తున్నాడు.గత కాంగ్రెస్ హయాంలో పేదలు పక్కా ఇల్లు నిర్మించుకొని బాగుపడాలని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తే అధికారులు బ్రోకర్లు కుమ్మకై ఎన్నో ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారుల ప్రమేయం లేకుండానే కొన్ని లక్షల రూపాయలను స్వాహా చేసినట్టు గతంలో కొందరు అధికారులను సస్పెండ్ చేసినట్టు పలు పత్రికల్లో కథనాలు వెలబడ్డాయి. అధికారుల లాలుచితనం లబ్దిదారులకు శాపం గతంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను ఆర్థిక స్తోమత ఉన్న వాళ్లు కొందరు ఇండ్లు నిర్మించుకుంటే ఆర్థిక స్తోమత లేని వాళ్ళు ఇల్లు నిర్మించుకోలేక ఊరికే ఉన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పట్టాలను తీసుకొని అధికారులు బ్రోకర్లు కుమ్మకై వాళ్ల పేరు మీద లబ్ధిదారుల ప్రమేయం లేకుండానే బిల్లు స్వాహా చేశారు.అప్పుడు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ఇంటి నిర్మించుకోకుండా ఉన్న లబ్ధిదారులు ఇప్పుడు ప్రభుత్వం ఐదు లక్షలు ఇస్తుందని తెలియగానే ఇల్లు నిర్మించుకోవడానికి పూనుకుంటే గతంలోని అధికారుల కుంభకోణం వల్ల బిల్లు మంజూరైనట్టు చూపిస్తున్నందు వల్ల లబ్ధిదారులు అవాక్కయ్యారు.అసలు మేము ఇల్లే కట్టలేదు మాకు బిల్లు ఏవరిచ్చారు అంటూ తమ బాధను వెళ్ల బుచ్చు కొంటూ లబోదిబోమంటున్నారు. అల్వాలపాడు కు చెందిన తిప్పన ఇంటి మంజూరు కోసం దాదాపు గత ఆరు నెలల నుంచి గ్రామపంచాయతీ మొదలుకొని మండల ఎంపీడీవో,కలెక్టర్ ఆఫీస్ కి ఎన్ని సార్లు తిరిగిన అధికారులు మాత్రం నీ పేరున బిల్లు మంజూరైనది మేమేమి చేయలేమంటూ చేతులెత్తేస్తున్నారు.ఒక నెల కింద జిల్లా కలెక్టర్ పరిశీలనకు పంపిస్తామంటూ చెప్పడం వల్ల కొందరు అధికారులు వచ్చి పంచనామా చేసి వెళ్లారు.అయినను పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నది. నా పరిస్థితి ఏమిటని తిప్పన్న అధికారులను ప్రశ్నించడం జరిగింది. ప్రస్తుత పాలకులైన అధికారులైన నాలాంటి సమస్యను ఎందరో పేదవారుఎదుర్కొంటున్నారని కాబట్టి మాకు పరిష్కార మార్గం చూపండని వేడుకుంటున్నాడు. ప్రభుత్వ పథకాలు అంటే అందరికీ ఆశగానే ఉంటుంది అందులో భాగంగానే గతంలో కానీ ఇప్పుడు కానీ ప్రభుత్వ పథకాలు పేదలు బాగుపడాలని ప్రభుత్వం పథకాలను విడుదల చేస్తే, ప్రజలు పథకాల కోసం దరఖాస్తు చేసుకుంటే అధికారులు డబ్బుకి కక్కుర్తి పడి,ఈ విధమైన మోసాలు చేస్తే బీదల పరిస్థితి ఏంటని అల్వాలపాడు తిప్పన పరిస్థితి లాగానే జిల్లాలో ప్రతి మండలంలో ఇటువంటి తప్పిదాలు చేసిన అధికారులపై ప్రభుత్వాలు ఇకనైనా పైరవీదారులపై,గతంలో తప్పిదాలు చేసిన అధికారులపై ఎంక్వయిరీ కమిషన్ ఏర్పాటు చేసి శాఖ పరమైన చర్యలు తీసుకొని మోసపోయిన లబ్ధిదారులకు న్యాయం చేకూర్చాలని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. “వివరణ”పంచాయతీ కార్యదర్శితో చెరవాణిలో సంప్రదించగా గతంలో తిప్పన్నకు ఇల్లు మంజూరై బిల్లు డ్రా చేసినట్లు రికార్డులుచూపిస్తున్నాయని అందువల్ల మేము ఏమి చేయలేమని నాపరిధిలో ఏమి లేదని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న మండపాలు



**దేవరకద్ర సెప్టెంబర్ 16(సాక్ష్యం):** ఈనెల 22 నుంచి ప్రారంభం కానున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దేవరకద్ర మండల కేంద్రంలో మండపాలు సిద్ధం అవుతున్నాయి. ప్రతి సంవత్సరము పోచమ్మ ఆలయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవ సందర్భంగా అమ్మవారి విగ్రహం కూడా తీసుకొని రావడం జరిగింది. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కూడా దేవి శరన్నవరాత్రి ఉత్సవ సందర్భంగా మండపాలను ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అన్ని విధాలా చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు చెప్పారు.

# కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ (టౌన్) : సెప్టెంబర్ 16(సాక్ష్యం):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ రోడ్డులో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నూతన విద్యార్థులను స్వాగతించి, ఉన్నత విద్య లో ముందుకు సాగాలని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం తీసుకుంటున్న పథకాల గురించి వివరించారు. అదేవిదంగా కళాశాల అభివృద్ధికి కొత్త భవన నిర్మాణాలు, ఆధునిక సదుపాయాల ఏర్పాటు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ప్రతిభ కనపర్చి చదివిన కళా శాలకు, తల్లితండ్రులకు, రాష్ట్రానికి, దేశానికి గౌరవం తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మాజీ కౌన్సిలర్స్ ఉపాధ్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎల్ఓసిని అందించిన ఎమ్మెల్యే విజయుడు



**అలంపూర్ డివిజన్ సెప్టెంబర్ 16(సాక్ష్యం):** రాజోలి మండల కేంద్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు ఎమర్జెన్సీ ఆపరేషన్ కొరకు ఎల్ఓసి కాఫీ అందించిన ఎమ్మెల్యే జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండల కేంద్రానికి చెందిన రామకృష్ణ కు, 500000,లక్షలు బోయచంద్రన్నకు 500000 లక్షలు ఎమర్జెన్సీ ఆపరేషన్ కొరకు ఇద్దరికీ ఎల్ ఓసి కాఫీ లను అందజేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు. ఈ కార్యక్రమంలో అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్,కిషోర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ‘యాత్రా దానం’ అనే వినూత్న పథకానికి టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం

- గోడ ప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 16(సాక్ష్యం):** సామాజిక బాధ్యతలో భాగంగా ‘యాత్రా దానం’ అనే వినూత్న పథకానికి టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్లో యాత్ర దానం పథకం కు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించి మాట్లాడారు. సామాజిక బాధ్యతలో భాగంగా ‘యాత్రా దానం’ అనే వినూత్న పథకానికి టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం చుట్టిందన్నారు. వ్యక్తుల పుట్టిన రోజులు, వివాహ మహోత్సవాలు, పండుగలు, ఇతర శుభ కార్యాల సమయంలో పేద విద్యార్థులకు విజ్ఞాన యాత్రలు, భక్తులు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలు, విహార యాత్రలకు తీసుకెళ్ళడానికి సంస్థ ద్వారా బస్సులను బుక్ చేసి తీసుకెళ్ళడమే ఈ ‘యాత్ర దానం’ ముఖ్య ఉద్దేశమన్నారు. ఆర్టీసీ డిఎం వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచ నంబర్ వన్ బ్యాటర్‌గా ఎదగనున్న స్మృతి మంధానా

ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నమెంట్‌కు ముందు భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధానా సంచలనం సృష్టించింది. ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో ప్రపంచ నెంబర్ 1 బ్యాట్స్‌మెన్‌గా నిలిచింది. ఈ ర్యాంక్‌లో ఆమె ఇంగ్లాండ్ స్టార్ ప్లేయర్ నాట్ సీవర్‌ను వెనక్కి నెట్టింది. ఇప్పుడు నాట్ సీవర్ రెండో స్థానానికి పడిపోయింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఈ ర్యాంకింగ్స్‌లో మంధానా తప్ప మరే భారతీయ బ్యాట్స్‌మెన్ టాప్ 10లో లేదు.ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో స్మృతి మంధానా అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో ఆమె 58 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్ కారణంగా ఆమెకు 7 రేటింగ్ పాయింట్లు లభించాయి. దీంతో ఆమె నాట్ సీవర్‌ను అధిగమించి 4 పాయింట్ల ఆధిక్యంతో అగ్రస్థానంలో నిలిచింది.స్మృతి మంధానా ప్రపంచ నెంబర్ 1 బ్యాట్స్‌మెన్‌గా నిలవడం ఇదే మొదటిసారి కాదు. గతంలో 2019లో కూడా ఆమె ఈ ఘనత సాధించింది. ఇప్పుడు మహిళల వన్డే వరల్డ్ కప్‌కు ముందు ఆమె ఈ ర్యాంక్ సాధించడం ఆమె ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుంది. స్మృతి మంధానా ఆత్మవిశ్వాసంతో ఆడితే, అది మొత్తం జట్టుకు గొప్ప ప్రోత్సాహం ఇస్తుంది.ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో స్మృతి మంధానా మాత్రమే టాప్ 10లో ఉన్నప్పటికీ, ఇతర భారతీయ ఆటగాళ్ల ర్యాంకింగ్స్‌లో కూడా మార్పులు వచ్చాయి. స్మృతి మంధానాతో కలిసి ఓపెనింగ్ చేసే ప్రతీకా రావల్ ర్యాంకింగ్‌లో 4 స్థానాలు ఎగబాకింది. హర్లీన్ డియోల్ ర్యాంకింగ్‌లో 5 స్థానాలు ఎగబాకి ప్రతీకా రావల్ కంటే ఒక స్థానం వెనుక, 43వ స్థానంలో ఉంది. ఐసీసీ మహిళల వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ మాత్రమే టాప్ 10లో ఉంది. ఆమె 3 స్థానాలు దిగజారినప్పటికీ, 7వ స్థానంలో కొనసాగుతోంది. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ తన నాలుగో స్థానాన్ని నిలబెట్టుకుంది. ఈ ర్యాంకింగ్స్ మహిళల వరల్డ్ కప్‌కు ముందు భారత జట్టుకు మంచి ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయి. ముఖ్యంగా స్మృతి మంధానా నెంబర్ 1 స్థానంలో ఉండటం జట్టుకు చాలా బలం.

# పాంటింగ్ ఫేక్ కామెంట్స్ వైరల్

ఆసికప్ 2025 టోర్నీలో భారత్-పాక్ మ్యాచ్ ఫలితం కంటే.. షేక్ హ్యాండ్ వివాదం తీవ్ర చర్చనీయాంశమైంది. ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో కనీస పోటీ ఇవ్వలేకపోయిన పాకిస్థాన్.. తమ చెత్తాటను విశ్లేషించుకోవాల్సింది పోయి భారత ఆటగాళ్లు షేక్ హ్యాండ్ ఇవ్వలేదని గగ్గోలు పెడుతోంది. ఇప్పటికే ఈ వ్యవహారంపై ఐసీసీకి ఫిర్యాదు చేసిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ).. భారత జట్టుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది.అంతేకాకుండా టాస్ సమయంలో భారత కెప్టెన్‌ను షేక్ హ్యాండ్ ఇవ్వదని మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ తమ కెప్టెన్‌కు చెప్పాడని, అతన్ని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేసింది. లేకపోతే టోర్నీ నుంచి వైదొలుగుతామని కూడా హెచ్చరించింది. అయితే ఈ వివాదంలోకి ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్‌ను పాకిస్థాన్ నెటిజన్లు లాగారు. షేక్ హ్యాండ్ వివాదంలో భారత్‌ను తప్పుబట్టాడని సోషల్ మీడియా వేదికగా ఫేక్ ప్రచారానికి తెరలేపారు.'పాకిస్థాన్‌పై సాంకేతికంగా భారత్ గెలిచినా.. క్రీడాస్ఫూర్తిని మరిచి షేక్ హ్యాండ్ ఇవ్వకుండా నైతిక ఓటమిని మూటగట్టుకుంది. ఓడినా.. పాక్ ఆటగాళ్లు నిఖార్సయిన యోధులు'అని రికీ పాంటింగ్ స్కై స్పోర్ట్స్‌తో అన్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ ప్రచారాన్ని రికీ పాంటింగ్ ఖండించాడు. ఆసియా కప్ 2025 గురించి తాను ఒక్క మాట కూడా మాట్లాడలేదని సోషల్ మీడియా వేదికగా స్పష్టం చేశాడు. భారత్-పాకిస్థాన్ మ్యాచ్ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా




తన పేరిట ప్రచారం అవుతున్న వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని పేర్కొన్నాడు.'నేను మాట్లాడని విషయాలు అన్నట్లు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం జరుగుతున్నట్లు నా దృష్టికి వచ్చింది. నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. నిజానికి ఆసియా కప్ టోర్నీ గురించి నేను ఎక్కడా మాట్లాడలేదు. అందరూ ఈ విషయాన్ని గమనించాలి.'అని రికీ పాంటింగ్ ట్వీట్ చేశాడు. స్కై స్పోర్ట్స్ కామెంట్రీ ప్యానెల్‌లో తాను లేనని కూడా స్పష్టం చేశాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించిన టీమిండియా.. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సూపర్-4కు అర్హత సాధించింది. మరోవైపు పాకిస్థాన్ భవితవ్యంపై యూఏఈపై ఆధారపడి ఉంది. బుధవారం యూఏఈతో పాక్ చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టే గ్రూప్-ఏ నుంచి రెండో టీమ్‌గా సూపర్-4కు చేరుతుంది. ఒకవేళ పాక్ సూపర్ -4 చేరితే.. ఆదివారం మరోసారి భారత్‌తో తలపడుతుంది.

# టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్

టీమిండియా జెర్సీ కొత్త స్పాన్సర్ పై ఉత్కంఠ వీడింది. భారత క్రికెట్ జట్టు జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ బీసీసీఐ తో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం 2027 వరకు కొనసాగుతుంది. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు సంబంధించిన ప్లాట్‌ఫారమ్‌లపై ఆంక్షల కారణంగా, డ్రీమ్11తో కాంట్రాక్టును బీసీసీఐ మధ్యలోనే రద్దు చేసుకుంది. అనంతరం భారత్ ఎలాంటి స్పాన్సర్ లేకుండానే ఆసియా కప్ ఆడేందుకు వెళ్లడం తెలిసిందే. ఈ క్రమంలో భారత జట్టుకు జెర్సీ స్పాన్సర్‌గా




అపోలో టైర్స్ డీల్ కుదుర్చుకుంది. కొత్త ఒప్పందం ప్రకారం అపోలో టైర్స్ ఒక్కో మ్యాచ్‌కు బీసీసీఐ క్రికెట్ బోర్డుకు □4.5 కోట్లు చెల్లిస్తుంది, ఇది డ్రీమ్11 గతంలో అందించిన □4 కోట్లను మించిపోయింది. గత డీల్ కంటే ఇప్పుడు ఒక్క మ్యాచ్ ద్వారా రూ.50 లక్షలు అధికంగా బీసీసీకి లాభం చేకూరనుంది. భారత్ బిజీగా అంతర్జాతీయ షెడ్యూల్‌ను కలిగి ఉండటంతో, ఈ ఒప్పందం టైర్ల దిగ్గజానికి భారీ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపును ఇస్తుందని భావిస్తున్నారు. ఈ ఒప్పందం భారత క్రికెట్‌లో అత్యంత విలువైన స్పాన్సర్‌షిప్ ఒప్పందాలలో ఒకటిగా పరిగణిస్తారు. సెప్టెంబర్ 16న స్పాన్సర్‌షిప్ బిడ్డింగ్ నిర్వహించారు. ఇక్కడ అపోలో టైర్స్ ఈ ఒప్పందాన్ని పొందడానికి ఇతర పోటీదారులను అధిగమించింది. ఇతర బలమైన పోటీదారులలో కాన్వా, జెకె టైర్ ఉన్నాయి. అయితే బిర్లా ఆప్టస్ పెయింట్స్ ప్రారంభంలో ఆసక్తి చూపించినా, చివరకు అధికారిక బిడ్‌ను దాఖలు చేయలేకపోయింది.డ్రీమ్11 వివాదం తర్వాత, బీసీసీఐ ఈసారి మరింత జాగ్రత్తగా వ్యవహరించింది. బెట్టింగ్, జూదం, క్రిప్టోకరెన్సీ, ఆన్‌లైన్ గేమింగ్, పొగాకులకు సంబంధించిన కంపెనీలు పాల్గొనడాన్ని బీసీసీఐ నిషేధించింది. అదనంగా, ఇప్పటికే స్పోర్ట్‌వేర్, బ్యాంకింగ్, నాన్-ఆల్కహాలిక్ పానీయాలు, బీమా, అభిమానులు, వినియోగదారుల మన్నికైన వస్తువుల వంటి విభాగాలలో భాగస్వామ్యం కలిగి ఉన్న సంస్థలను ఈ ప్రక్రియ నుండి మినహాయించారు.స్పాన్సర్‌షిప్ బిడ్‌ల కోసం బీసీసీఐ 2 స్పష్టమైన విభాగాలలో ఆంక్షలు విధించింది. ఒకటి నిషేధిత బ్రాండ్ కేటగిరీలు, బ్లాక్ చేసిన బ్రాండ్ కేటగిరీలు.నిషేధిత కేటగిరీలలో ఏ పరిస్థితుల్లోనూ పాల్గొనకూడని కొన్ని పరిశ్రమలు ఉన్నాయి. ఇవి ఆల్కహాల్ ఆధారిత ఉత్పత్తులు, బెట్టింగ్, జూదం సర్వీసెస్, క్రిప్టోకరెన్సీ వెంచర్లు, ఆన్‌లైన్ మనీ గేమింగ్ లేదా ఆన్‌లైన్ గేమింగ్ చట్టం 2025 కింద నిషేధిత కార్యకలాపాలు, పొగాకు ఉత్పత్తులు, ప్రజల నైతికతకు అభ్యంతరకరమైన బ్రాండ్‌లు (అంటే వయోజన కంటెంట్) ఉన్నాయి.. బ్లాక్ చేసిన కేటగిరీలలో భారత క్రికెట్ జట్టు ఇప్పటికే భాగస్వామ్యం కలిగి ఉన్న రంగాలు ఉన్నాయి. అంటే ప్రస్తుత స్పాన్సర్ కాకపోతే ఈ పరిశ్రమల నుండి కొత్త బిడ్డర్‌లను అంగీకరించడం లేదు. ఇందులో అథ్లెజర్, స్పోర్ట్‌వేర్ (అడిడాస్), బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, నాన్-ఆల్కహాలిక్ కోల్డ్ బెవరేజెస్ , ఫ్యాన్లు, మిక్సర్‌ల వంటి గృహోపకరణాలు (ఆటమ్‌బర్గ్ టెక్నాలజీస్), బీమా వంటివి ఉన్నాయి.



# గంభీర్‌కు నచ్చినోడే టీమిండియాకు ఆడుతాడు

## మాజీ క్రికెటర్ మనోజ్ తీవారి కీలక వ్యాఖ్య

టీమిండియాపై పూర్తి ఆధిపత్యం హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌దే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అతను హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత జట్టులో చోటు చేసుకుంటున్న మార్పులే ఇందుకు నిదర్శనం. జట్టు ఎంపిక నుంచి మైదానంలో అనుసరించాల్సిన వ్యూహాల వరకు అన్నీ గంభీరే నిర్ణయాలు తీసుకుంటున్నాడు. గంభీర్ ఆధిపత్యం తట్టుకోలేక సీనియర్ ఆటగాళ్లు ఒక్కొక్కరిగా జట్టుకు దూరమవుతున్నారనే వాదన కూడా ఉంది.తాజాగా ఈ వాదనకు బలం చేకూర్చేలా మాజీ క్రికెటర్ మనోజ్ తీవారి కీలక వ్యాఖ్యలు చేశాడు. గంభీర్‌కు నచ్చిన ఆటగాడే కెప్టెన్‌గా ఉంటాడని స్పష్టం చేశాడు. టీ20 జట్టులోకి శుభ్‌మన్ గిల్ రీఎంట్రీ ఇవ్వడం, వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పజెప్పడం గంభీర్ నిర్ణయమేనన్నాడు. శుభ్‌మన్ గిల్ కోసం అద్భుతంగా ఆడుతున్న సంజూ-అభిషేక్ శర్మ జోడీని విడదీసాడని అభిప్రాయపడ్డాడు.'శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ఆటగాడే. ఇప్పటికే తన సత్తా ఏంటో చూపించాడు. ఐపీఎల్‌లో కూడా అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. కెప్టెన్‌గా కూడా తన సామర్థ్యాన్ని చాటుకున్నాడు. ఐపీఎల్‌లో కెప్టెన్‌గా మరింత బాధ్యత తీసుకున్నాడు. కానీ శుభ్‌మన్ గిల్ కంటే ముందు జింబాబ్వే పర్యటనలో అభిషేక్ శర్మ-సంజూ శాంసన్ ఓపెనర్లుగా బరిలోకి దిగారు. బంగ్లాదేశ్‌పై అద్భుతమైన ఆరంభాలు అందించారు. ఓ క్రికెట్ అభిమానిగా ఊహకు కూడా అందని బ్యాటింగ్ అప్రోచ్‌తో చెలరేగారు. వారి కారణంగా టీ20ల్లో గతంలో ఎన్నడూ లేని బ్యాటింగ్ అప్రోచ్‌ను చూశాం. ఈ ఇద్దరూ ఆటగాళ్ల విధ్వంసకర బ్యాటింగ్‌తో అదిరిపోయే ఆరంభాలు అందించారు.

ఇద్దరూ అసాధారణ ప్రదర్శనతో సెంచరీలు బాదారు. అలాంటి జోడీని విడదీసి శుభ్‌మన్ గిల్‌ను తీసుకురావాల్సిన అవసరం ఏం ఉంది? ఇందుకు కారణం ఏంటో అందరికి తెలిసిందే.

ఇది ఓపెన్ సీక్రెట్. తన మాటను వినే కెప్టెన్లను మాత్రమే జట్టులో ఉండాలని గంభీర్ కోరుకుంటాడు.'అని మనోజ్ తివారి చెప్పుకొచ్చాడు. ఏడాది తర్వాత టీ20 జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన శుభ్‌మన్ గిల్.. యూఏఈతో తొలి మ్యాచ్‌లో తన శైలికి భిన్నంగా బ్యాటింగ్ చేశాడు. అభిషేక్ శర్మతో కలిసి దూకుడుగా ఆడి భారత విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో కూడా గిల్ అదే అప్రోచ్‌ను కొనసాగించాడు. కానీ త్వరగానే ఔటయ్యాడు. మరోవైపు సంజూ శాంసన్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన అభిషేక్ శర్మ రెండు ఇన్నింగ్స్‌ల్లో విధ్వంసకర బ్యాటింగ్‌తో దుమ్మురేపాడు. సిక్సర్ల మోత మోగించాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన భారత్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సూపర్ 4 బెర్త్‌ను దక్కించుకుంది. ఒమన్‌తో శుక్రవారం ఆఖరి మ్యాచ్ ఆడనుంది.

# ఆసియా కప్ మ్యాచ్‌లో భారత్ గెలవడం పక్కా

## షోయబ్ అక్తర్ సంచలన వ్యాఖ్యలు

దేశ మంతట కూడా భారత్, పాక్ ల మధ్య మ్యాచ్ కోసం నరాలు తెగె ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. అంతే కాకుండా ఆపరేషన్ సిందూర్ తర్వాత చిరకాల ప్రత్యర్థితో జరుగుతున్న మ్యాచ్ కావడంతో ఈ మ్యాచ్ కు మరింత హైవోల్టెజ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలొ ఇప్పటికే భారత్ లో దీనిపై పెద్ద రాజకీయా దుమారం చెలరేగుతుంది. పహల్గంలో మనదేశపౌరుల్ని మతం అడిగి మరీ చంపిన దాయాదికి పాక్ కు చెందిన వారితో మ్యాచ్ అవసరమా అంటూ కూడా అపోసిషన్ పార్టీలు మండిపడుతున్నాయి.ఆపరేషన్ సిందూర్ బాధితులు సైతం ఈ మ్యాచ్ పై తమ వ్యతిరేకతను చాటు తున్నారు. మరోవైపు




దీనిపై భారత్ ఆడకుంటే.. పాయింట్స్ పాక్ కు వెళ్లిపోతాయని క్రీడల మంత్రి క్లారీటీ సైతం ఇచ్చారు. మరోవైపు పాక్ మాజీ బౌలర్ షోయబ్ అక్తర్ ఆసియాకప్ పై తన స్టైల్ లో కామెంట్లు చేస్తున్నాడు. ఇప్పటికే ఈమ్యాచ్ కోసం టికెట్లు అమ్ముడు పోలేదంటూ కూడా వస్తున్న ప్రచారంను కొట్టిపారేశారు. తాజాగా.. మరోసారి ఈ మ్యాచ్ లో భారత్ గెలవడం పక్కా అంటూ జోస్యం చెప్పారు. ఈ మ్యాచ్‌లో ఒక షోలో జరిగిన చర్చలో అక్తర్ పాల్గొన్నాడు. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టుపై ఒకవైపు ప్రశంసలు కురిపిస్తూనే పాకిస్తాన్‌కు వార్నింగ్ ఇచ్చాడు. భారత జట్టును పాకిస్తాన్‌ను అధిగమిస్తుందనే విషయం చాలా స్పష్టంగా కన్పిస్తుందన్నాడు. పాక్ ను ఘోరంగా ఓడించాలని చూస్తారు.. ఇది చాలా సులభమేనని వ్యాఖ్యానించాడు. టీమిండియా ఫైనల్‌లో పాక్‌తో కాకుండా ఆఫ్గనిస్తాన్‌తో ఆడాలని చూస్తుందని అన్నాడు. విరాట్ కోహ్లిలేకపొవడం ఒక రకంగా పాక్ కు కలిసి వస్తుందని మిస్బా మరో వ్యాఖ్యత మాట్లాడగా.. దీన్ని అక్తర్ ఖండించాడు. భారత్ కనుక మొదట్లో వికెట్లు కొల్పోతే.. పాక్ కు విజయ అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లే అని అక్తర్ అన్నాడు. అంతే కాకుండా.. భారత మిడిలార్డర్ ఎంతో బలంగా ఉందో చెప్పాడు.

# నిన్ను నగ్నంగా చూడాలని ఎవరూ అనుకోరు

### ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ జేసన్ గిల్లెస్పి

ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మ్యాథ్యూ హెడెన్ ఇటీవల ఇచ్చిన స్టేట్‌మెంట్ క్రీడావర్గాల్లో హాట్ టాపిక్ అయ్యింది. 2025 యాషెస్ సిరీస్ సిరీస్‌లో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ సెంచరీ బాదకపోతే మెల్‌బోర్న్ మైదానంలో నగ్నంగా నడుస్తానంటూ హాట్ కామెంట్స్ చేశాడు. హెడెన్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యాయి. అయితే దీనిపై తన మాజీ సహచర ఆటగాడు జేసన్ గిల్లెస్పి స్పందించాడు. తాజాగా ఓ స్పోర్ట్స్ పాడ్‌కాస్ట్ లో పాల్గొన్న గిల్లెస్పి, హెడెన్ బోల్డ్ స్టేట్ మెంట్‌ను ప్రస్తావించాడు. దీనిపై ఆతడు ఫన్నీగా రియాక్ట్ అయ్యాడు. హెడెన్ మైదానంలో నగ్నంగా నడవాలని ఎవరూ కోరుకోవడం లేదని అన్నాడు. అలాగే గతంలో హెడెన్ తనతో చేసిన ఛాలెంజ్‌ను సైతం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నాడు. బంగ్లాదేశ్‌లో బంగ్లా జట్టుపై టెస్టు మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేసినప్పుడు కూడా హెడెన్ ఇలాంటి వ్యాఖ్యలే చేశాడని గుర్తుచేశాడు. “గతంలో బంగ్లాదేశ్‌తో మ్యాచ్ సందర్భంలో డబుల్ సెంచరీ బాదినప్పుడు కూడా హెడెన్ నాతో ఇలాగే ఛాలెంజ్ చేశాడు. నేను 70 - 80 స్కోర్ వద్ద ఉన్నప్పుడు, 'నువ్వు సెంచరీ లేదా డబుల్ సెంచరీ బాదితే నేను నగ్నంగా తిరుగుతా' అని అన్నాడు. దీనికి నేను 'ఒకే, కానీ మనం ఇప్పుడు ముస్లిం దేశంలో ఉన్నామని నువ్వు గుర్తుంచుకో. అలాంటివి ఇక్కడ వర్కౌట్ అవ్వవు' అని అతడికి చెప్పాను. నిజంగా చెప్పాలంటే, హెడెన్ నిన్ను బట్టలు లేకుండా చూడాలని ఎవరూ అనుకోవడం లేదు” అని గిల్లెస్పి ఓ పాడ్‌కాస్ట్ లో తెలిపాడు.కాగా, గిల్లెస్పి ఈ పాడ్‌కాస్ట్‌లో ప్రస్తావించిన మ్యాచ్ 2006లో చిట్టగాంగ్ వేదికగా జరిగింది. ఈ మ్యాచ్‌లో నెం 3 స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన గిల్లెస్పి 425 బంతుల్లో 201 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌ను ఆసీస్ 80 పరుగులు, ఒక ఇన్నింగ్స్ తేడాతో దక్కించుకుంది. క్రికెట్‌లో యాషెస్ సిరీస్ అత్యంత ప్రతిష్ఠాత్మక టెస్టు సిరీస్. ఇందులో ఆస్ట్రేలియా-ఇంగ్లాండ్ జట్లు ఐదు టెస్టు మ్యాచ్‌ల్లో తలపడుతాయి. 2025 ఎడిషన్ సిరీస్ ఈ నవంబర్ 21న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు ఆస్ట్రేలియా వేదిక కానుంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మ్యాథ్యూ హేడెన్ హాట్ స్టేట్ మెంట్ ఇచ్చాడు. ఈ సిరీస్‌లో రూట్ సెంచరీ బాదకపోతే తాను మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో నగ్నంగా నడుస్తానని రీసెంట్‌గా ఓ స్పోర్ట్స్ పాడ్‌కాస్ట్‌లో అన్నాడు. దీనిపై హెడెన్ కుమార్తె కూడా స్పందించింది. తన తండ్రి హాట్ కామెంట్ చేయడంతో, రూట్ సెంచరీ నమోదు చేయాలంటూ ఇంగ్లాండ్ బ్యాటర్‌కు రిక్వెస్ట్ చేసింది.కాగా, ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ ప్రస్తుతం టెస్టు ఫార్మాట్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. కానీ, ఆస్ట్రేలియా గడ్డపై రూట్ గణాంకాలు గొప్పగా ఏమీ లేవు. ఇప్పటివరకు ఆసీస్‌లో 14 టెస్టులు ఆడితే 35.68 సగటుతో 892 పరుగులే చేశాడు. ఇందులో 9 సెంచరీలు ఉన్నాయి. కానీ ఒక్క శతకం లేకపోవడం గమనార్హం. ఈ క్రమంలో ఆసీస్ మాజీ క్రికెటర్ హేడెన్, రూట్‌పై ఒత్తిడి పెంచేలా ఈ ఛాలెంజ్ విసిరాడు.






# మిరాయ్.. మహాబలుడు కాపీయా

## తాజా వివాదం చక్కర్లు

తేజ సజ్జా హీరోగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన 'మిరాయ్' సినిమా తెలుగు ఇండస్ట్రీలో సంచలనం రేపుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ పాన్ ఇండియా చిత్రం మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోతోంది. ఈ మూవీ మంచి కలెక్షన్స్ దక్కించుకుంటుంది. తొలి రోజు రూ. 27.2 కోట్లు వసూళ్లు రాబట్టగా, రెండో రోజు రూ.28.4 కోట్లు–, మూడో రోజు రూ.81.2 కోట్ల వసూళ్లు రాబట్టింది. వారాంతం వరకు 'మిరాయ్' రూ.100 కోట్ల మార్క్ దిశగా దూసుకుపోతోంది. కథ, యాక్షన్ సీక్వెన్స్‌లు, విజువల్ ఎఫెక్ట్స్ గురించి ప్రేక్షకులు విశేషంగా చర్చిస్తున్నారు.అయితే సినిమా విజయం మధ్యలోనే సోషల్ మీడియాలో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. నెటిజన్ రవి వల్లభనేని టీ–÷–వట్ చేస్తూ.. 'మిరాయ్' సినిమా 1969లో విడుదలైన సూపర్ స్టార్ కృష్ణ నటించిన 'మహాబలుడు' సినిమా మక్కికి మక్కీ కాపీలా ఉందని కామెంట్ చేశారు. అంతే కాదు, ఆ సినిమా యూట్యూబ్ లింక్ కూడా షేర్ చేశారు. దీంతో ఈ అంశం వైరల్‌గా మారింది. ఈ క్రమంలో నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయారు. కొందరు 'మిరాయ్ డైరెక్టర్ త్రివిక్రమ్ శిష్యుడిలా ఉన్నాడు అని అంటుండగా, మరి కొందరు మహాబలుడు, మిరాయ్‌లకు ఎలాంటి పోలిక లేదు. కథ, క్యారెక్టర్స్, సెంటిమెంట్ వేరు. ఇది కేవలం బురద జల్లడమే అని కొట్టిపారేస్తున్నారు. వివాదం ఒక వైపు కొనసాగుతుంటే, మరో వైపు సినీ ప్రముఖులు మాత్రం 'మిరాయ్' ని ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా రామ్ గోపాల్ వర్మ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. రూ.400 కోట్ల బడ్జెట్ ఉన్న సినిమాల కంటే కూడా బెటర్‌గా ఉన్నాయని ప్రశంసించారు. మంచు మనోజ్ విలన్‌గా నటించడం తప్పు అనుకున్నానని, కానీ సినిమా చూసిన తర్వాత తనకే తానే చెంపదెబ్బలు కొట్టుకున్నానని సరదాగా టీ–÷–వట్ చేశారు. మొత్తానికి 'మిరాయ్' బాక్సాఫీస్ దగ్గర రికార్డులు సృష్టిస్తూనే, కాపీ వివాదంతో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

# యూట్యూబ్ ఫేం షణ్ముఖ్ జస్వంత్ 'ప్రేమకు నమస్కారం' టైటిల్ గ్లింప్స్ విడుదల



కొత్తదనంతో కూడిన చిత్రాలను మన తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. అందుకే మన దర్శక, నిర్మాతలు ఇప్పుడు న్యూ కాన్సెప్ట్ చిత్రాలను నిర్మించడానికి ఇష్టపడుతున్నారు. ఇక ఇప్పుడు సోషల్‌మీడ ియాలో, యూట్యూబ్‌లో సన్సేషన్ సృష్టించిన వారు వెండితెరకు పరిచయమవుతున్నారు. సక్సెస్ సాధిస్తున్నారు. ఇటీవల లిటిల్‌హార్ట్స్ చిత్రంతో యూట్యూబ్ సన్సేషన్, మీమ్ కంటెంట్ క్రియేటర్ మౌళి తనూజ్ బ్లాక్‌బస్టర్ అందుకున్నాడు. ఇప్పుడు ఈ కోవలోనే యూట్యూబ్‌లో వీడియోలతో తనకంటూ ఓ ప్రత్యేక మార్క్‌ను క్రియేట్ చేసుకున్న యూట్యూబ్ సన్సేషన్ షణ్ముఖ్ జస్వంత్ హీరోగా ఓ చిత్రం రూపొందుతోంది. ఉల్క గుప్తా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రముఖ నటుడు శివాజీ, ప్రముఖ నటి భూమిక కీలకపాత్రల్లో కనిపించబోతున్నారు. ఏబీ సినిమాస్ పతాకంపై అనిల్ కుమార్ రావాడ, భార్గవ్ మన్నె నిర్మిస్తున్న ఈ చిత్రానికి వి. భీమ శంకర్ దర్శకుడు. మంగళవారం హీరో షణ్ముఖ్ జస్వంత్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రానికి 'ప్రేమకు నమస్కారం' అనే టైటిల్‌ని నిర్ణయించారని తెలియజేయడంతో పాటు ఇందుకు సంబంధించిన టైటిల్ గ్లింప్స్ వీడియోను విడుదల చేశారు మేకర్స్.

ఈ గ్లింప్స్ వీడియోను గమనిస్తే.. ఇదొక యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌లా కనిపిస్తుంది. లవ్ ఫెయిల్యూర్స్.. లవ్ బ్రేకప్ అయిన వాళ్లంతా ఒక దగ్గర చేరి మాట్లాడుకుంటున్న సంభాషణలు, వాళ్ల గర్ల్‌ఫ్రెండ్స్ తమకు ఎలా హ్యాండ్ ఇచ్చారు అని చెప్పుకునే ఫన్నీ బాధలు అన్ని ఎంతో ఎంటర్‌టైనింగ్‌గా ఉన్నాయి. ఇక ఫైనల్‌గా షణ్ముఖ్ ఇది పాన్ ఇండియా ప్రేమ ప్రాబ్లమ్ అని చెప్పడం, మీరు అమ్మాయి దక్కలేదని మందుకు, సిగరెట్లకు ఖర్చు పెట్టే డబ్బులతో కైలాసగిరి దగ్గర ల్యాండ్‌తో పాటు కారు కొనుక్కోవచ్చు అని చెప్పే సంభాషణలు నేటి యూత్‌కు, వాళ్ల ప్రేమకు ఎంతో కనెక్ట్ అవుతాయి.టోటల్‌గా ప్రేమకు నమస్కారం అనే టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో ఎంతో ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'ఇదొక యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్. ఈ చిత్రంలో యూత్‌తో పాటు అందరికి కనెక్ట్ అయ్యే అంశాలున్నాయి. ముఖ్యంగా నేటి యువత లవ్, బ్రేకప్‌అప్, ఇలా అన్ని అంశాలను పూర్తి వినోదభరితంగా ఈ చిత్రంలో చూపించబోతున్నాం. నేటి యువత బాగా కనెక్ట్ అయ్యే కథ ఇది' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ " వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో రాబోతున్న చిత్రమిది. కొత్తదనం, హిలేరియస్ ఎంటర్‌టైనర్‌మెంట్ ఈ చిత్రంలోని ప్రత్యేకతలు. తప్పకుండా చిత్రం మీ ఆదరణ పొందుతుంది' అన్నారు.

## తిరువీర్, టీనా శ్రావ్య హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న కామెడీ డ్రామా 'ది గ్రేట్ వెడ్డింగ్ షో' టీజర్ విడుదల చేసిన రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల

వెర్సటైల్ యాక్టర్ తిరువీర్, టీనా శ్రావ్య హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న చిత్రం 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'. 7 పి.ఎం.ప్రొడక్షన్స్, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై సందీప్ అగరం, అస్మితా రెడ్డి బాసిని ఈ సినిమాను నిర్మిస్తున్నారు. రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 7న సినిమా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ మంగళవారం టీజర్‌ను రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల రిలీజ్ చేశారు. 'ప్రపంచానికి తెలియటం కంటే



ముందే తిరువీర్ గురించి నాకు తెలుసు. తను కలల ప్రపంచంలో జీవించటాన్ని చూసి నేను సంతోషపడుతుంటాను. 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' టీజర్ చాలా ఆసక్తికరంగా చల్లటి గాలి మనసుని హత్తుకున్నట్లు ఉంది' అని విజయ్ దేవరకొండ సోషల్ మీడియాలో చిత్ర యూనిట్‌ని అభినందించారు. టీజర్‌ను గమనిస్తే..
'ఇదేన్నా మా ఊళ్లో రమేష్ ఫొటో స్టూడియో' అనే డైలాగ్‌తో టీజర్ ప్రారంభమైంది. 'ఈ మండలం మొత్తంలో బర్త్ డే అయినా, వెడ్డింగ్ అయినా, ప్రీ వెడ్డింగ్ అయినా మన దగ్గరే చేయించుకుంటారన్నా..' అనే డైలాగ్‌తో హీరో క్యారెక్టరైజేషన్‌ను రివీల్ చేశారు.
'అరే ఈ లైట్ అక్కడ పెట్టు' అంటూ హీరోయిన్ ముందు హీరో చేసే హడావుడి.. దానికి ఆమె భయపడే తీరు, 'ఎవండీ మీ ఫొటో తీసుకుని మా గ్యాలరీలో పెట్టుకోవచ్చా' అని హీరోయిన్‌ని హీరో అడగటం.. దానికి హీరోయిన్ 'నా ఫొటో ఎందుకు' అని అడగటం.. దానికి సమాధానంగా హీరో 'అంటే మీరు బావుంటారు కదా' అని సమాధానం చెబుతాడు. దానికి హీరోయిన్ 'ఏశావులే సోపు' అని వ్యంగ్యంగా కౌంటర్ ఇవ్వటం వంటి డైలాగ్స్ చూస్తుంటే హీరో హీరోయిన్ మధ్య లవ్ ట్రాక్ ఎలా ఉండవచ్చుననే విషయం తెలుస్తుంది. ఓ సందర్భంలో హీరో ఓ ప్రీ వెడ్డింగ్ షూట్‌కి ఒప్పుకోవటం.. పెళ్లి కూతురు తల్లి కండీషన్స్‌తో ప్రీ వెడ్డింగ్ షూట్ చేసే హీరోని ఇబ్బంది పెట్టే సన్నివేశాలు
టీజర్ చివరలో హీరో తన అసిస్టెంట్‌తో 'ఈ డ్రెస్ బావుందారా' అని అడిగితే 'హీరోలా ఉన్నావన్నా' అని అసిస్టెంట్ అంటే హీరో ఏమో షాక్ కావటం వంటి ఫన్నీ సీన్స్ సినిమా ఎలా ఉండబోతుందనే విషయాన్ని చెప్పారు మేకర్స్.
తిరువీర్, టీనా శ్రావ్య, మాస్టర్ రోహన్ యాక్టింగ్ ఆకట్టుకుంటోంది. సురేష్ బొబ్బిలి సంగీతం, నేపథ్య సంగీతం, కె.సోమ శేఖర్ సినిమాటో గ్రఫీ సినిమాకు ఎసెట్ అవుతున్నాయి. నరేష్ అడుప ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

నటీనటులు: తిరువీర్, టీనా శ్రావ్య, మాస్టర్ రోహన్ తదితరులు

సాంకేతిక వర్గం:
రచన, దర్శకత్వం: రాహుల్ శ్రీనివాస్
నిర్మాత: సందీప్ అగరం, అస్మితా రెడ్డి బాసిని
కో ప్రొడ్యూసర్: కల్పనా రావ్
మ్యూజిక్: సురేష్ బొబ్బిలి
సినిమాటోగ్రఫీ: కె.సోమ శేఖర్
ఎడిటర్: నరేష్ అడప
ఎగ్జిటివ్ ప్రొడ్యూసర్: ప్రజ్ఞయ్ కొనిగిరి
ప్రొడక్షన్ డిజైనర్: ఫణి తేజ ముసి
కాస్ట్యూమ్స్: ఆరతి విన్నకోట, ప్రియాంక వీరబోయిన
సౌండ్ డిజైనర్: అశ్విన్ రాజశేఖర్
పి.ఆర్.ఒ: నాయుడు సురేంద్ర – ఫణి (బియాండ్ మీడియా)
పబ్లిసిటీ డిజైనర్: ఐడిల్ డాట్స్
మార్కెటింగ్: హౌస్‌ఫుల్ మీడియా

# గ్రామీణ రాజకీయాలలో స్త్రీలు కీలకపాత్ర పోషిస్తే ఎలా ఉంటుందో సరి కొత్తగా చూపిస్తూ 'ప్రభుత్వ సారాయి దుకాణం' చిత్ర టీజర్ లాంచ్

## గ్రామీణ రాజకీయాలలో స్త్రీ ముద్ర చూపిస్తూ 'ప్రభుత్వ సారాయి దుకాణం' చిత్ర టీజర్ లాంచ్

### ఘనంగా ప్రభుత్వ సారాయి దుకాణం టీజర్ లాంచ్

ఎస్ వి ఎస్ ప్రొడక్షన్స్ శ్రీనిధి సినిమాస్ బ్యానర్స్ పై జాతీయ అవార్డు గ్రహీత నరసింహా నంది రచన దర్శకత్వంలో రానున్న చిత్రం ప్రభుత్వ సారాయి దుకాణం. దైవ నరేష్ గౌడ, పరిగి స్రవంతి మల్లిక్ నిర్మాతలుగా మురళీమోహన్ రెడ్డి సినిమాటోగ్రఫీలో నాగిరెడ్డి ఎడిటింగ్ చేస్తూ సిద్దార్థ్ సంగీతాన్ని అందించారు. సదన్ హాసన్, విక్రమ్ జిత్, నరేష్ రాజు, వినయ్ బాబు హీరోలుగా శ్రీలు దాసరి, అదితి మైకేల్, మోహన సిద్ధి హీరోయిన్లుగా ప్రధాన పాత్రలు పోషించారు. 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్, బిజేపి బాలు నాయక్, రంగరాజు, తిలక్, బలగం సహదేవ్, స్వప్న, జ్యోతి తదితరులు కీలకపాత్రల పోషించారు. మల్లిక్, నరేష్ గౌడ్ ఈ చిత్రంలో ఎంతో ప్రాముఖ్యత ఉన్న పాటలు పోషించడం విశేషం. కాగా నేడు మీడియా సమక్షంలో ఈ చిత్ర టీజర్ లాంచ్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా దర్శకుడు నరసింహ నంది మాట్లాడుతూ... "మా ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి వచ్చిన మీడియా మిత్రులకు అందరికీ నమస్కారం. నేను ఒక కథను రెండు భాగాలుగా అనుకుని మొదటిగా ఈ సినిమా మొదలుపెట్టాను. ఈ సినిమాలో ప్రతి పాత్ర మనకు పురాణాల నుండి ఏదో ఒక పాత్రను, వ్యక్తిత్వాన్ని గుర్తు చేస్తూ ఉంటాయి. మనుషుల యొక్క వ్యక్తిత్వాలు అలాగే మనిషి యొక్క ఇతర ఆలోచనలు అన్నిటిని ఈ సినిమాలోని పాత్రలు ప్రతిబింబిస్తుంటాయి. అందుకే జంతువు లక్షణాలు కలిగిన మనుషుల కథ అంటూ ట్యాగ్ పెట్టడం జరిగింది. అలాగే చిత్రంలో నటించిన ప్రతి నటీనటులు కూడా ఎంతో శ్రద్ధతో నటించారు. ఒకరితో ఒకరు పోటీపడి నటించారు. అటువంటి వారితో కలిసి పనిచేసినందుకుగాను ఎంతో సంతోషంగా అనిపిస్తుంది. నాకు అవకాశం ఇచ్చిన నిర్మాతలకు మరొకసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. వారు ఇంకా మంచి మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నిర్మాత దైవ నరేష్ గౌడ మాట్లాడుతూ... "ముందుగా పాత్రికేయ మిత్రులందరికి థాంక్స్. ప్రభుత్వ సారాయి దుకాణం సినిమా ఎంతో అద్భుతంగా ఉండిపోతుంది. ఇటువంటి సినిమా తీయడం అదృష్టంగా భావిస్తున్నాను. మా బ్యానర్లో మరొక 3 సినిమాలు రాబోతున్నాయి. కొంతమంది రాజకీయ నాయకులకు వెన్నులో వణుకు పుట్టించే సినిమాగా నిలిచిపోతుంది. మా సినిమా ప్రేక్షకుల లోకి తీసుకు వెళ్తున్న మీడియా వారికి మరోసారి ధన్యవాదాలు అనుకుంటున్నాను" అన్నారు.



నిర్మాత పరిగి స్రవంతి మల్లిక్ మాట్లాడుతూ... "ఒక దర్శకుడికి సినిమానే అన్ని అన్నట్లుగా ఉంటుంది. అటువంటి జాతీయ అవార్డు గ్రహీత దర్శకుడు నరసింహ నంది గారు ఎంతో శ్రద్ధతో చేసిన సినిమా ప్రభుత్వ సారాయి దుకాణం. ఈ సినిమాలో ప్రతి పాత్ర హీరోనే. ఒక గ్రామంలో జరిగే కొన్ని వాస్తవ సంఘటనలను తీసుకొని శ్రీ శక్తి చూపిస్తూ చేసిన సినిమా. ఎంతో ధైర్యం ఉంటే కానీ ఇటువంటి సినిమా తీయలేరు. అంతటి ధైర్యం ఉన్న వ్యక్తి మా దర్శకుడు. ఈ సినిమా అందరికీ గోస్బంప్స్ తప్పించేలా ఉంటుంది. సినిమా కోసం పని చేసిన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు అందరికీ మరొకసారి ధన్యవాదములు తెలుపుకుంటున్నాను" అన్నారు.

సంగీత దర్శకుడు సిద్ధార్థ్ మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చినందుకుగానూ అందరికీ థాంక్స్. నాకు ఈ చిత్రానికి పనిచేసేందుకు అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్. సినిమాలో ట్విస్టులు, మలుపులు ఉంటాయి. ఎన్నో సీన్స్ చాలా హై ఉంటాయి. సినిమాలోని పాత్రలలో మానవత కోణాల నుండి రాజకీయ కోణాల వరకు వివిధ రకాలుగా పాత్రలను మనం చూడబోతున్నాము. ఇటువంటి సినిమాలు ప్రేక్షకులు అంతా థియేటర్లో ఆదరిస్తారని కోరుకుంటున్నాను" అన్నారు.

నటుడు విక్రమ్ జిత్ మాట్లాడుతూ... "సాధారణంగా మనిషి లోపల రెండు కోణాలు ఉంటాయి. ఒకటి కనిపించేది, మరొకటి కనిపించనిది. ఈ సినిమా ద్వారా స్త్రీ శక్తి ఎంత బలంగా ఉంటుంది అనేది మా డైరెక్టర్ గారు నాకు చెప్పినప్పుడు నేను ఎంతో ఎక్సైట్ గా ఫీల్ అయ్యాను. సినిమాలో నాకంటూ ఒక చక్కటి పాత్ర, కథ ఉంటుంది. అటువంటి పాత్రకు నన్ను ఎంచుకున్నందుకుగాను దర్శక నిర్మాతలకు నా థ్యాంక్స్" అన్నారు.

నటి శ్రీలు మాట్లాడుతూ... "ఇప్పటికి ఎన్నో సినిమాలు చేశాను కానీ ఈ సినిమా నా సినీ కెరియర్లో మంచి గుర్తింపు తీసుకొస్తుంది అని నమ్ముతున్నాను. ఈ సినిమాలో నా పాత్ర కాస్త కొత్తగా ఉండబోతుంది. ఈ సినిమా ద్వారా నాకు మరిన్ని అవకాశాలు వస్తాయి. ఈ సినిమాలో నాకు అవకాశం ఇచ్చినందుకు దర్శక నిర్మాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను" అన్నారు.

నటి మోహన సిద్ధి మాట్లాడుతూ... "నేను ఈ సినిమాలో నా పాత్ర గురించి విన్నప్పుడు ఎంతో భయపడ్డాను. రెండు రోజులపాటు ఆలోచించాను. నాకంటూ ఒక గుర్తింపు వచ్చే పాత్ర అనిపించింది. అందుకే ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఈ పాత్రను నేను చేయడానికి సిద్ధపడ్డాను. ఒక్క పాత్రకు కూడా డైలాగ్ ప్రాక్టీస్ కానీ, వర్క్ షాప్ కానీ లేదు. అన్ని సెట్స్ లోనే చేసుకున్నాము. అటువంటి దర్శకుడు దగ్గర పనిచేయడం అనేది నాకు చాలా సంతోషకరం. ఈ సినిమాకు పార్ట్ 2 కూడా ఉండబోతుంది" అంటూ ముగించారు.

# ఈ సినిమా చూస్తే అమ్మాయిలకు వాళ్ళ ఫాదర్ గుర్తొచ్చి కంట్లో నీళ్లు వస్తాయి.. బ్యూటీ సినిమా గురించి సీనియర్ నటుడు వీకే నరేష్, నటి వాసుకి..

అంకిత్ కొయ్య, నీలఖి హీరో హీరోయిన్లుగా విజయ్ పాల్ రెడ్డి అడిదల, ఉమేష్ కుమార్ భన్సల్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'బ్యూటీ'. జీ స్టూడియోస్, మారుతీ టీం ప్రొడక్ట్స్, వానర సెల్యూలాయిడ్ సంయుక్తంగా 'బ్యూటీ' మూవీని నిర్మించారు. ఈ సినిమాకు 'గీతా సుబ్రమణ్యం', 'హలో వరల్డ్', 'భలే ఉన్నాడే' ఫేమ్ జె.ఎస్.ఎస్. వర్ధన్ మాటలు, దర్శకత్వ బాధ్యతల్ని నిర్వహించారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించారు. ఈ చిత్రం సెప్టెంబర్ 19న విడుదల కాబోతోంది. ఈ క్రమంలో రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్, పాటలు అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. విడుదల తేదీ దగ్గర పడుతున్న క్రమంలో నేడు ఈ సినిమాలో కీలక పత్రాలు పోషించిన సీనియర్ నటుడు వీకే నరేష్, నటి వాసుకి మీడియాతో ముచ్చటించి సినిమా గురించి తెలిపారు.

సీనియర్ నటుడు వీకే నరేష్ బ్యూటీ సినిమా గురించి మాట్లాడుతూ.. ఈ సినిమా సోల్, ఈ సినిమా థీమ్ మాత్రమే ఈ సినిమాకు బ్యూటీ. సుబ్బు రాసిన కథని దర్శకుడు వర్ధన్ అందంగా మలిచాడు. సింఫనీ ఆఫ్ క్రాఫ్ట్ ఈ సినిమా. అన్ని కుదిరాయి దీనికి. ఇటీవల ఎంటర్టైన్మెంట్, ఎమోషన్స్ కలిసి ఉన్న సినిమాలు తగ్గాయి. ఇందులో ఆ రెండూ ఉన్నాయి. ఇప్పుడు ప్రేక్షకులకు సినిమాటిక్ లిబర్టీ తీసుకుంటే నచ్చట్లేదు. ఆర్గానిక్ గా ఉండాలి. అలా ఉంటేనే నచ్చుతుంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఈ సినిమా ఆర్గానిక్ గా లేదు అని మీకు అనిపిస్తే లక్ష రూపాయలు ఇస్తాను అని ఛాలెంజ్ చేశాను నేను. ఇంటర్వెల్ కి ఆశ్చర్యపోతారు అందరూ. సెకండ్ హాఫ్ చెప్పాల్సిన అవసరం లేదు. నేను మారుతీ గారిని ఎందుకు అంత ధైర్యంగా మాట్లాడావు ప్రీ రిలీజ్ ఈవెంట్లో అని అడిగితే సోల్ ఆఫ్ సినిమా అన్నారు. ఇవాళ మంచి సినిమా, చెడ్డ సినిమా అని కాదు వాళ్ళు పెట్టే డబ్బులకు సంతృప్తి చెందుతున్నారా లేదా చూస్తున్నారు ఆడియన్స్. ఫ్యామిలీ మొత్తం కూర్చొని సినిమా చూడొచ్చు. ప్రతి సినిమాలో ఏదో ఒక చిన్న సమస్య ఉండొచ్చు. కానీ దీంట్లో ఏమి లేకుండా అంతగా వర్కౌట్ చేసారు. త్రిమూర్తులు ఈ సినిమాకు వానర సెల్యులాయిడ్స్, జీ స్టూడియోస్ నుంచి నిమ్మకాలయ ప్రసాద్, మారుతీ స్టూడియోస్ ముగ్గురు కలిసి సినిమాని పర్ఫెక్ట్ గా తీశారు. ఈ సినిమాలో ప్రస్తుత జనరేషన్ తమను తాము చూసుకుంటారు. ఈ రోజుల్లో మ్యారేజ్ గురించి ఎవరూ ఆలోచించట్లేదు. అది ఒక కమిట్మెంట్. ఇప్పుడు లివ్ ఇన్ రిలేషన్, కలిసి ఎంజాయ్ చేసి విడిపోవడం అంతే. ఇప్పటి పిల్లలకు మనం ఏమి చెప్పలేము. ఫ్రెండ్ గా ఉండటమే చేయాలి. ఒక రియలిస్టిక్ కంటెంట్ ని అందంగా చూపించారు. వాసుకి మెథడ్ యాక్టింగ్ పీక్స్ చూపించింది. అందరి పర్ఫార్మెన్స్ లు ఆర్గానిక్ గా ఉంటాయి. ఈ సినిమాలో హీరోయిన్ పర్ఫెక్ట్ కాస్ట్. చాలా అందంగా పెర్ఫార్మ్ చేసింది. అంకిత్ అద్భుతంగా పర్ఫార్మ్ చేసాడు. ఈ సినిమాకి అతనే సర్ ప్రైజ్. మేము అతని దగ్గర నేర్చుకోవాలి. హీరో – హీరోయిన్స్ పాత్రలతో సినిమా అనేది ఇప్పుడు జరగట్లేదు. ఇప్పుడు అన్ని లీడ్ రోల్స్ మాత్రమే. ఈ కథ విన్నప్పుడు నేను మెస్మరైజ్ అయ్యాను. నేను కథ విన్నాక మారుతీ గారిని ఈ సినిమా నేను చేయగలనా లేదా అని అడిగితే మీరు వంద శాతం పండిస్తారు అన్నారు. చిన్న అపార్ట్మెంట్ లో చాలా కష్టపడి షూట్ చేసాము. ఓల్డ్ సిటీ లో మట్టిలో తిరిగే సీన్స్ చేశాను. ఈ సినిమాలో కథ ఆడియన్స్ పాయింట్ నుంచి తీసుకెళ్లారు. అది కనెక్ట్ అవుతుంది. సినిమాలో ఏమన్నా తప్పులు ఉంటే నేను మీ ముందుకు వచ్చి నిలబడతాను. సాంగ్స్, బ్యాక్ గ్రౌండ్ చాలా బాగా ఇచ్చారు. చిన్న చిన్న లొకేషన్స్ లో కూడా అమేజింగ్ విజువల్స్ ఇచ్చాడు కెమెరామెన్. ఆర్ట్ డైరెక్టర్ ని కూడా మెచ్చుకోవాలి. ఈ కథని జర్నలిస్ట్ రాసాడు అంటే ఎంత రియాలిటీ ఉంటుందో చూడండి. నాకు కూతురు లేదు అనే లోటు ఎప్పుడూ ఉండేది. ఆ లోటు కాదు కానీ కూతురు ఉంటే ఇంత పెయిన్ పడేవాడినా అని ఈ సినిమాలో అనుభవించాను. ఇవాళ్టి పిల్లలు ఏదో చేస్తున్నారు, సూసైడ్ చేసుకుంటున్నారు. సినిమాలో ఆ అమ్మాయిని చూసి నేను ఆ పెయిన్ అనుభవించాను. చాలా సినిమాల్లో అమ్మ – కొడుకుల రిలేషన్ చూపించారు కానీ తండ్రి కూతుళ్ళ రిలేషన్ చాలా తక్కువ సినిమాల్లో చూపించారు. ఈ సినిమా చూసి అమ్మాయిలకు వాళ్ళ ఫాదర్ గుర్తొచ్చి కంట్లో నీళ్లు రాకపోతే నన్ను అడగండి. ఇంట్లో అన్ని అమ్మ అయితే ఇంటికి కాంపౌండ్ వాల్ లాంటివాడు నాన్న. ఆ ఎమోషనే బ్యూటీ అని తెలిపారు.



నటి వాసుకి మాట్లాడుతూ.. ఈ సినిమాలో ఎమోషన్ ఎంత కావాలో అంత ఉంటుంది. ఎంత రియాక్ట్ అవ్వాలో అంతే రియాక్ట్ అవ్వాలి ఎమోషన్ కి. నాకు కూతురు ఉంది. ఇప్పుడు ఉన్న జనరేషన్ లో ప్రతి అమ్మాయి చేసేది మా అమ్మాయి చేస్తుంది. ఈ కథ విన్నప్పుడు చెప్పిన పాయింట్ ఒక తల్లిగా నాకు కనెక్ట్ అయింది. ఒక తల్లికి, అమ్మాయికి ఉండాల్సిన అవగాహన, భాధ్యత ఉన్నాయి ఈ కథలో. మదర్స్, పేరెంట్స్ గా మనం స్ట్రిక్ట్ గా ఉంటాం. కానీ పిల్లల పాయింట్ లో ఏముందో చూడాలి అని నా కూతురికి ఈ సినిమాని చూపించాను. జెన్యూన్ రివ్యూ ఇచ్చింది. ఇప్పటి పిల్లలకు ఏ సినిమా నచ్చుతుందో తెలీదు కానీ తను బాగా కనెక్ట్ అయింది ఈ సినిమా చూసి. నాకు తెలిసింది ఉంది, తెలియంది ఉంది సినిమాలో. నేను ఇంకా జాగ్రత్తగా ఉండాలి అని చెప్పింది. తను డైరెక్టర్ కి కాల్ చేసి.. నేను సింగిల్ గా ఉంటాను భయం ఉంటుంది కానీ ఇప్పుడు మంచి అవగాహన వచ్చింది అని థ్యాంక్స్ చెప్పింది. ఇప్పటి జనరేషన్ ని తిట్టి పెంచలేము. మంచిగా చెప్పాలి. ఈ జనరేషన్ కి తగ్గట్టే సినిమా ఉంటుంది. సినిమాకు నరేష్ సర్ మెయిన్ పిల్లర్. సెకండ్ హాఫ్ లో వచ్చే ఫాదర్ ఎమోషన్ కి నేను బాగా కనెక్ట్ అయ్యాను. నరేష్ గారిని ఆ పాత్రలో చూసి మా నాన్న గుర్తొచ్చారు. అంకిత్ చాలా సెన్సిబుల్ యాక్టర్. అందరి హీరోలా కాదు తను. అతను ఏం చేస్తున్నాడో అతనికి తెలుసు. సక్సెస్ అవుతాడు. ఈ సినిమా కథ ఇప్పటి జనరేషన్ అమ్మాయిల అందరి చుట్టూ తిరుగుతుంది. ఈ సినిమా చూస్తే అమ్మాయిలు – వాళ్ళ తండ్రుల మధ్య ఉన్న సమస్యలు తీరిపోతాయి అని తెలిపారు.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756